RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 7(2) Monthly July 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



తాడి నాగమ్మ



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 7 (2) - July 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

తాడి నాగమ్మ

తొలి దళిత తెలుగు కథా రచయిత్రి తాడి నాగమ్మ. నాటి సమాజంలో స్త్రీలు చదువుకోవడాన్ని పెద్ద తప్పుగా భావించేవారు. ఆనాటి క్లిష్ట పరిస్థితులను సవాలు చేస్తూ విద్యను పట్టుదలతో అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన నిమ్న జాతీయురాలు. ఆధునిక భావాలతో కథలు, వ్యాసాలు రాశారు. దళిత, స్త్రీ వాద సాహిత్యానికి తొలిమెట్టు వేసిన ఘనత నాగమ్మకే దక్కుతుంది.

తాడి నాగమ్మ 1908 సంవత్సరంలో జులై 6న తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు మండలం, మొరివారిపాలెంలో బల్లా పుల్లయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. అయితే అది చాలా పరిమితంగానే ఉండేది. తల్లిదండ్రులను ఒప్పించి నాగమ్మ బడిలో చేరింది. బడిలో చేరింది మొదలు పంతుళ్ల నుండి అవమానాలు ఎదుర్కొంటూనే ఉంది. ఎన్ని రకాలుగా అవమానాల పాలు చేసిన ఏమాత్రం నిరుత్సాహ పడకుండా దొడ్డవరం గ్రామానికి చెందిన తాడి వెంకన్నను వివాహం చేసుకున్నారు. పెళ్ళి అయిన తరువాత కూడా విద్యను అభ్యసించారు. భర్త పూర్తి సహకారంతో ఉపాధ్యాయ విద్యను చేపట్టారు. చాలీచాలని జీతంతో భర్త వెంకన్న కుటుంబాన్ని నెట్టుకురాలేకపోయారు. బతుకు తెరువుకై రంగూన్ వెళ్లాడు. ఆమె ఒంటరిగా ఒకవైపు ఉపాధ్యాయ విద్యను అభ్యసిస్తూ మరోవైపు పిల్లల్ని చూసుకునే వాళ్ళు. ఉపాధ్యాయ విద్య శిక్షణలో ఉంటూ కూడా సవర్ణుల అవమానాలను ఎదుర్కొనేవాళ్ళు.

1930 సంవత్సరంలో రంగూన్ వెళ్ళిన భర్త మరణించాడు. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులపాలు చేశాయి. పిల్లల్ని మచిలీపట్నంలోని వేమూరి రాంజీరావు దళితుల హాస్టల్‌లో చేర్పించారు. నాటినుండి ఒంటరిపోరాటం చేస్తూ ఉపాధ్యాయ విద్యను పూర్తిచేసి మోరివారిపాలెంలోని లేబర్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా జీవనయానం ప్రారంభించారు. బడిలో పిల్లలకు మాత్రమే కాకుండా ఊరివారందరికి పాఠాలు నేర్పించారు. నాగమ్మ సేవలకు గాను అప్పటి ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించింది.

నాటి స్వాతంత్ర్యపోరాట ఉద్యమంలో భాగంగా గాంధీజీ కోస్తా జిల్లాల్లో పర్యటించి ఉపన్యాసలిచ్చారు. గాంధీ గారి ఉపన్యాసాలకు నాగమ్మ గాంధీవాదిగా మారిపోయింది. సమకాలీన సామాజిక, రాజకయీ ఉద్యమాల నేపథ్యంలో రచనా రంగంలోకి అడుగుపెట్టి నాగమ్మ రాసిన రచనల్లో 'ఇంకెక్కడి జయము', ఒక ముద్దు, సందిగ్ధం, ప్రేమ సమస్య సమాధులపై సౌధమును నిర్మించవద్దు (నాటిక), మూడు వ్యాసాలు, స్త్రీ కన్నీరు, మానవ సంబంధము, ప్రపంచ ఘోష - మానవ విప్లవము మొదలగు వీరి ప్రసిద్ధ రచనలు.

నాగమ్మ చిన్ననాటి నుండి కూడా స్వేచ్ఛా, స్వతంత్ర భావాలు కలిగిన స్త్రీగా పెరిగారు. ఎక్కడా కూడా చదువుకు ఆటంకం కలిగించకుండా కేవలం విద్యపైనే దృష్టి పెట్టింది. భర్త చనిపోయిన ఆ బాధ నెక్కడా కనిపించనీయకుండా పిల్లల్ని హాస్టల్‌లో ఉంచి చదివించింది. కష్టాలు అనుభవిస్తూ ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. ఉపాధ్యాయినిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఊరిని, ఊరి జనాన్ని మార్చివేసి ప్రగతి రథం వైపు నడిపించారు. భారత స్వతంత్ర పోరాటంలో తనవంతు పాత్రను పోషించారు నిమ్నయాజుతల ఉద్ధరణకు పూనుకుని ఉద్యమించారు. నాటి సమాజంలోని కులాధిపత్యాన్ని, పురుషాధిపత్యాన్ని ధిక్కరించిన మహాజ్ఞాని. నేటి కాలంలో కూడా సాధ్యంకాని అభ్యుదయాన్ని అప్పటికాలంలోనే సాధించిన వీరనారిమణి, స్త్రీ జాతికి మణిహారమైన తాడి నాగమ్మ బడుగు బలహీన వర్గాల వారికి సేవచేస్తూ 1990 సెప్టెంబర్ 13న పరమపదించారు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Contents (విషయ సూచిక)

1.	సంగీత సాహిత్య విద్వచ్చిరోమణి బెంగుళూరు నాగరత్నమ్మ	- డా॥. జి.పార్వతి	6
2.	సంఘ సంస్కర్తగా తిరుమల రామచంద్ర	- డా॥. సత్యగాయత్రి జనమంచి	8
3.	రాయలసీమ రైతు కథలు (1991 - 2020)	- డా॥. పి. సి. వెంకటేశ్వర్లు	10
4.	దాశరధి కృష్ణమాచార్యులు	- హనుమన్నగారి వేమారెడ్డి	17
5.	దక్షిణ భారతీయ భాషలలో తొలి సాంఘిక నవల - శ్రీరంగరాజు చరిత్ర	- ఎం. శంకర్	20
6.	అనువాద విద్య : పరిభాష పరిచయం	- డా॥. ప్రత్తిపాటి మాథ్యు	24
7.	భాషాశాస్త్రంలోని మౌలిక సిద్ధాంతాలు - వాక్యవిజ్ఞానం...	- డా॥. యం. ప్రసాద్ నాయక్	33
8.	జానపద విజ్ఞానధ్యయన ఆవశ్యకత-జాతీయ విద్యా విధానం 2020	- డా॥. సకినాల పౌలు	40
9.	తొలి దళిత తెలుగు కథా రచయిత్రి తాడి నాగమ్మ	- డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి	46
10.	పరిశోధన మౌలిక విలువలు	- మండలోజు నర్సింహస్వామి	50
11.	ఆంధ్ర దార్శనీకులు	- డా॥. వానపల్లి వెంకటరావు	53
12.	అస్పృశ్యకోయిల నవల - రచనా శిల్ప సౌందర్యం	- గడ్డం లింగరాజు	59
13.	గుండెడప్పు కనకయ్య కథలు - స్త్రీ పాత్ర చిత్రణ	- కోష్ట గోవిందరావు	63
14.	తెలుగులో బ్లాగులు - వాటి ప్రాముఖ్యత	- సుధామల్ల ప్రవంతి	67
15.	శ్రీవేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రచురిత 'హితోపదేశ' గ్రంథ విశిష్టత	- వడ్లమూడి యోగీశ్వరరావు	72
16.	Translating Metaphors from Literature to Film	- Aswin Kumar DBVN & - Naresh Annem	77
17.	The Adoption of Yakshagana to Modern Times	- Mr. Pawanraj & - Dr. Chandana Kumar Vemana	83
18.	Customs and Practices Ensvisaged in Vamana Purana	- Dr. Asa Devi G	96
19.	Meaning of Yoga in 'Arjunavicâdayogah' of Bhagavadgîtâ	- Dr. Mai Ram	101
20.	A Study of Bathukamma (Costumes and Making ....)	- Dr. Nagajanu Surepally	104
21.	Rasani 'MUDRA' Novel - The life of a woman as "BASIVINI"	- Dr. G. Sailamma	114
22.	Mentoring Pre-service Teachers in Pursuit of Learning ..	- Dr. Ravindra Kumar & - Pratima Gurung	118

23. Combined and Individual Effects of Intelligence, ...	- Dr. Anis Jahan & - Dr. Firoz Ahmad	131
24. Sociao Linguistics Perspective of Lambada Language	- Dr. Korra Balu Naik	141
25. Anthropocentrism and Econarratology in Flight Behaviour	- Haritha Fernandez, - Harinandana R.& - Shibani Chakraverty Aich	147
26. Reddy Associations AStudy of Caste Associations	- V. Selvaraju	150
27. History of Uppliappan Temple in Kumbakonam Region	- P. Ranjani & - Dr. A. Karkuzhali	155
28. A Recollection in Tranquility	- Sai Sushma Sake	164
29. Blogoshhere - A Social Outlet for Therapeutic Mind	- Steffy Antony, - Anamika P Dev & - Dr. Shibani Chakraverty Aich	166
30. Basaveshwara : A Social Reformist Thought	- Dr. Jadi Musalaiah	169
31. Caste Gender and Media	- Sujatha Devarapalli	182
32. Authoritative Approach and Faithfulness in ...	- Swetha. S & - Dr. Naresh Annem	189
33. Egocentric coordinates of Koya language	- Suryanarayana Kalthi	196

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సంగీత సాహిత్య విద్వచ్చిరోమణి బెంగుళూరు నాగరత్నమ్మ

– డా॥. జి.పార్వతి, సహ ఆచార్యులు, తెలుగుశాఖ, యోగివేమన విశ్వవిద్యాలయం, కడప.

తెలుగు సాహిత్యానికి రెండు వేల సంవత్సరాల క్రితమే మౌఖిక సాహిత్యం ఉన్నా వెయ్యి సంవత్సరాల నుండి లిఖిత సాహిత్యం లభిస్తుంది. ఇంతటి సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలుగుసాహిత్యాన్ని సుసంపన్నం చేసిన తెలుగు కవులందరు ఆరాధనీయులే. తెలుగు భాషా సాహిత్యానికి తెలుగుగడ్డ మీదే కాకుండా ఇతర భాషా ప్రాంతాల్లో కూడా సేవలందించి ఆంధ్రభాషకు అవధులు లేవని తెలుగు సాహిత్య గొప్పతనాన్ని గుభాళింప చేసిన మహామహులేందరో ఉన్నారు. శరత్కాలపు పండు వెన్నెల వంటి అఖండకీర్తిని తెలుగుసాహిత్యానికి అందించిన ఆ మహాకవి యశోవితతులను స్మరించడం మన కర్తవ్యం. అలాంటివారిలో కన్నడ దేశంలో పుట్టిన విద్వన్మణి నాగరత్నమ్మ ఒకరు.ఈమె గురించి తెలిసినంతవరకు పరిచయం చేయడమే వ్యాస ఉద్దేశ్యం.

నాగరత్నమ్మ కర్ణాటక రాష్ట్రంలోని సంగీత సాహిత్యాలకు నెలవై విలసిల్లిన మైసూరు పట్టణంలో ఒక దేవదాసికి జన్మించింది. ఈ దేవదాసి ఒక గొప్ప సంస్కృతపండితుని ఆశ్రమంలో ఉండడం వల్ల దేవదాసి కూతురైన నాగరత్నమ్మకు సంస్కృత భాషపై పట్టు చిన్నతనంలోనే లభించింది. ఈ నాగరత్నమ్మ వేలు చూపితే హస్తాన్నే మింగే రకమని ఆమె ప్రతిభాపాటవాలకు ఈర్ష్యపడిన ఆ పండితుడు ఆమెను ఆమె తల్లిని ఇంటి నుండి వెళ్లగొట్టాడు. వాళ్ళిద్దరూ మైసూరు నుండి బెంగుళూరు కొచ్చి స్థిరపడ్డారు. బెంగుళూరు వచ్చిన నాగరత్నమ్మ పట్టుదలతో సంస్కృతంతోపాటు సంగీతాన్ని కూడా అభ్యసించి ఆ రెండింటిలోను ప్రావీణ్యమును సంపాదించింది. అప్పట్నుంచి ఈమె బెంగుళూరు నాగరత్నమ్మగా పిలవబడింది.

మద్రాసు సనాతన ధర్మ సభవారి ఆహ్వానం మేరకు 1929లో మద్రాసు వెళ్ళి అక్కడ జరిగిన సభలో సంస్కృతంలో ప్రసంగించి సభలోని వారినే గాకుండా పండితులను సైతం ఆశ్చర్యచకితులును చేసింది. తర్వాత కారణాంతరాల చేత ఈమె తన నివాసాన్ని మద్రాసుకు మార్చుకోవాల్సి వచ్చింది. మద్రాసులో నివాసముంటున్న నాగరత్నమ్మ ఆకాంలో తమిళాంధ్ర ప్రాంతాలు కలిసి ఉండడం వల్ల తెలుగు సాహిత్యంపైన మక్కువ పెంచుకుంది. కన్నడ తెలుగు భాషల సామ్యం వల్ల తెలుగును సునాయాసంగా నేర్చుకొని అనేక కావ్యాలను చదివింది.

దక్షిణాంధ్ర సాహిత్యంలో ప్రసిద్ధ కవయిత్రి అయిన ముద్దుపళణి రచించిన 'రాధికా సాంత్వనము' ఈమెను బాగా ఆకర్షించింది. ఆ కావ్యంలో అసభ్యశృంగార వర్ణనలున్నాయని కొందరు సాహిత్య చరిత్రకారులు, పరిశోధకులు భావించి ఒక మహిళ ఇలాంటి అసభ్య శృంగార వర్ణనలు చేయుట సిగ్గుచేటని విమర్శించి దానిపై నిషేధాన్ని విధించిన సందర్భంలో, ఆ విమర్శకులు అభిప్రాయాలను పటాపంచలు చేసి తిప్పికొట్టాలని బెంగుళూరు నాగరత్నమ్మ భావించింది. 'రాధికా సాంత్వనము' ప్రతిని ప్రచురించడమే గాకుండా, ప్రామాణిక పరిశోధనతో కూడిన పీఠికను గూడా అందించింది. ఆ పీఠికలో అతివేల శృంగార వర్ణనలు చేసిన ప్రబంధకవులను సోదాహరణంగా నిరూపించి ముద్దుపళని రాతల్లో విడ్డూరమేమిటని ప్రశ్నించి విమర్శలోకాన్ని నివ్వెరపరిచింది. సాహిత్య సృజనలో స్త్రీపురుష భేదాలెందుకని ప్రశ్నించింది.

సంగీతశాస్త్రంపై బెంగుళూరు నాగరత్నమ్మకు మంచి ప్రవేశం ఉంది. ఈమె చిన్నతనం నుండి సంగీతంపై మక్కువ పెంచుకోవడమే గాకుండా ప్రావీణ్యం గలిగిన సంగీత చూడామణి. సంగీత విద్యలో సార్వభౌముడైన త్యాగరాజస్వామి అంటే ఈమెకు మహాప్రీతి. అంతే

గాకుండా, అనన్యమైన భక్తి. త్యాగరాజ సమాధి ఉన్న తిరువయ్యూరు వెళ్ళి అక్కడ తన స్వంత ధనంతో త్యాగరాజు కొక ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయంలో త్యాగరాజ విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠింపజేసిందంటే ఆమెకు సంగీతమంటే ఎంత ప్రాణమో! త్యాగరాజంటే ఎంత అభిమానమో మనం అర్థం చేసుకోవచ్చు. ఆ త్యాగరాజాలయంలో ప్రతి సంవత్సరమూ కూడా సంగీతోత్సవాలను జరిపించడానికి తగిన ఏర్పాట్లు కూడా చేసింది. అక్కడ గాననభను నిర్వహించడానికి ప్రయత్నించిన నాగరత్నమ్మకు కొందరు ఈర్ష్యాపరుల వల్ల అడ్డంకి ఎదురైంది. స్త్రీలు సమాధి వద్ద గానం చేకూడదని అక్కడి అసూయాగ్రస్థులు అడ్డుపడ్డారు. వారికి భయపడిన ప్రక్క వాద్యముల వారు కూడా నాగరత్నమ్మకు సహకరించలేక పోయారు. పట్టువదలని నాగరత్నమ్మ అంతటితో ఆగకుండా కొందరు స్త్రీలను పోగేసుకొని త్యాగరాజు సమాధి వెనుక వైపున కూర్చొని, త్యాగరాజ కీర్తనలు ఆలపించి తన నిరసనను వ్యక్తం చేసింది.

చివరి రోజుల్లో ఈ నాగరత్నమ్మ తన నివాసాన్ని తిరువయ్యూరుకి మార్చుకొని, తన ఆస్థినంతటిని త్యాగరాజాలయానికి అర్పించింది. దానితో ప్రతియేటా త్యాగరాజు ఆరాధన సంగీతోత్సవాల్ని జరిపించాలని శాసనం చేసింది. స్త్రీలు ఈ ఉత్సవాల్లో పాల్గొనేటట్లు కట్టుదిట్టం చేసింది. సంగీతాన్ని ఆలపించుటకు స్త్రీ పురుష భేదాలు లేవని నిరూపించింది.

"సంగీత మపి సాహిత్యం సరస్వతి స్తనద్వయం
ఏక మాపాత మధుర మస్య దాలోచనామృతం"

అన్న రామరాజభూషణుని వాక్యాలను నిజం చేసి, సంగీత సాహిత్యాల్లో ఎన్ని అవరోధాలొచ్చినా సవ్యసాచిగా ఎదుర్కొని నిలబడిన ఈ సంగీత సాహిత్య విద్యన్మణి బెంగుళూరు నాగరత్నమ్మ 1952లో మరణించినట్లు తెలుస్తోంది. మరణించిన తర్వాత త్యాగరాజాలయానికి ముందు ఈమె సమాధి ఒక చిన్న ఆలయం కూడా స్థానికులు నిర్మించారు. సంగీతోత్సవాలు జరిగే సమయంలో ఈ సమాధికి కూడా పూజాదికములు నిర్వహిస్తున్నారు. ఈమెను రచయిత్రిగా గుర్తించడానికి ఆమె రాసిన "రాధికా స్వాంతనమునకు పీఠిక" ఒక్కటే చాలు కనుక ఈమెను కూడా తెలుగు కవయిత్రిగా గుర్తించాల్సిన అవసరం ఉంది. అంతే గాకుండా ఆమెపై పరిశోధన పూర్తిస్థాయిలో చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సంఘ సంస్కర్తగా తిరుమల రామచంద్ర

– డా॥. సత్యగాయత్రి జనమంచి, తెలుగు లెక్చరర్, ఎమ్.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాల, హైదరాబాదు.

తిరుమల రామచంద్ర గారు మన లిపి పుట్టు పూర్వోత్తరాలు, నుడి నానుడి, తెలుగు పత్రికల సాహిత్య సేవ, అవధాన కల్పలత, కన్నడ వ్యాస సంకలనం మొదలైన గ్రంథాలు, 30 పైగా ఆంగ్ల పుస్తకాలకు అనువాదాలు రాశారు. వీరు సాహిత్యాలకు ఎనలేని సేవ చెయ్యడమే కాదు గొప్ప సంఘసంస్కరణ భావాలు కలిగిన వ్యక్తి కూడా. కారణం వీరు తమ స్వీయ చరిత్రలో బసవిని నాగమ్మ గురించి పేర్కొనడం, ''నానుకొండ హుడిగి'' అనే కన్నడ కథను ''నేను చంపిన యువతి'' కథగా అనువదించడం. ఈ కథను కన్నడంలో అజంపూర్ సీతారామ్ (ఆనంద) రాశారు. ఎమ్.ఎన్. సేతు దర్శకత్వంలో కన్నడంలో 2010 సంవత్సరం ఇజ్జోడు సినిమాగా కూడా వచ్చింది.

ఈ కథలో ఇతివృత్తం స్థూలంగా చెన్నమ్మ నాగవల్లి గ్రామానికి పెద్ద దిక్కు అయిన కరియప్పగారి కుమార్తె. చిన్నతనంలో జబ్బుచేసి ప్రాణం మీదకి వస్తే దక్కితే దేవుడి పేర విడిచిపెడతామని తల్లిదండ్రులు మొక్కుకున్నారు. మొక్కు తీర్చడానికి చెన్నమ్మ బసవినిగా మారి జీవనం సాగిస్తూ ఉంటుంది.

మైసూరు, వేలూరు, సోమనాథపురం తదితర ప్రాంతాలు దర్శించి ప్రయాణ బడలికవల్ల కరియప్ప గారింటికి బస చెయ్యడానికి వచ్చిన రచయితను చెన్నమ్మ దేవుడిగా భావించి ఆయనకి అతిథి సత్కారాలు చేసి తనని తాను సమర్పించు కోవడానికి సిద్ధపడి ఆయన దగ్గరికి వెళ్లింది. చెన్నమ్మ కులస్త్రీలా ప్రవర్తించకుండా జార కాంతలా మెలిగేసరికి రచయిత ఆశ్చర్యపడతారు. చెన్నమ్మ తనని బసవినిగా పరిచయం చేసుకొని మీ సేవ చేసు కుందామని వచ్చానని రచయితతో చెబుతుంది. చెన్నమ్మ మాటలకి రచయిత నిర్ఘాంతపోయి ఆడదానికి మానమే ప్రాణం. మానం పోగొట్టుకున్న ఆడది కుక్క కంటే హీనం. మానాన్ని వదిలిన ఆడదానికి నరకంలో కూడా స్థానం లేదు. దేవుడికి మొక్కుబడి చెల్లించడం కోసం ఎందుకు యిలాంటి హేయమైన పని చేస్తున్నావు. నీ తల్లిదండ్రులు చేతులార తమ ఒక్కగానొక్క కూతురి జీవితాన్ని నాశనం చేస్తున్నారు. తమ మొక్కుబడి వల్ల కూతురు బతికిందని అనుకుంటున్నారే కానీ నిజానికి నువ్వు ఆనాడే మరణిం చావు. నువ్వు చేస్తున్న ఈ పని వల్ల రోజు రోజూ క్షణ క్షణమూ మరణిస్తున్నావని తెలియజెప్పి ఇక నుంచి చెన్నమ్మ ఏ పురుషుడిని ఆశ్రయించకూడదని రచయిత చెన్నమ్మ దగ్గర మాట తీసుకుంటాడు. మాట నిలుపు కోవడం కోసం చెన్నమ్మ యిన్నాళ్లు చేసిన పనికి పశ్చాత్తాపంతో బావిలోకి దూకి ఆత్మహత్య చేసు కుంటుంది.

తిరుమల రామచంద్ర గారు ఈ కథను అనువదించ డానికి మూల కారణం వారి జీవిత నేపథ్యం. రామచంద్ర గారు తమ స్వీయ చరిత్రలో - చిన్నతనంలో బసివి నాగమ్మ వారి ఎదురింటిలోనే ఉండేదని పేర్కొన్నారు. నాగమ్మ గురించి రామచంద్రగారు వారి అమ్మగారిని ప్రశ్నించగా వారి అమ్మగారు నాగమ్మ బసివి, కానీ ఉత్తముురాలు అని చెప్పడం వల్ల ఆమెపై రామచంద్రగారికి సదభిప్రాయం ఏర్పడింది. రామచంద్ర గారి చిన్నప్పుడు ఒకసారి నాగమ్మతో నాగపంచమికి పుట్టలో పాలు పొయ్యడానికి వెళ్లినపుడు రామచంద్రగారు ఆమె గురించి తెలుసుకొనే ప్రయత్నం చేశారు. కానీ నాగమ్మ మౌనంగా ఉండి తన గురించి ఏమీ చెప్పదు.

పెరిగి పెద్దవారయ్యాక రామచంద్రగారు బసివి వ్యవస్థ గురించి తెలుసుకుంటారు. కొంత కాలానికి నాగమ్మ

ఆశ్రయించిన గ్రామ మునసబు మరణించడం వల్ల నాగమ్మ ఒంటరిది అయిందని తెలుసుకొని ఆమెను పలకరించడానికి వెళ్ళారు. నాగమ్మ కుల స్త్రీలా నుదుట కుంకుమ తీసేసి మరొక వివాహం చేసుకోకుండా పవిత్రంగా ఆదర్శంగా మనుగడ సాగించి వెళ్లిపోయింది.

మన ఆచారాలు అన్నీ మంచి ఉద్దేశంతో ప్రారంభమై చెడ్డ పరిణామంతో ముగుస్తాయి. బసివి వ్యవస్థ మనదేశంలో వేల సంవత్సరాల నుంచి ఉంది. ఈ సంసార బంధంలో చిక్కుపడక భగవంతుని సేవ కొరకు జీవితాన్ని అంకితం చేయడం దీని ఉద్దేశ్యం. దీనికి ఉదాహరణ గోదాదేవి తనకు వివాహం భగవంతునితోనేనని రంగనాథునికి జీవితం అర్పించి ఆయనలో ఐక్యమయింది. మహత్తర ఉద్దేశ్యంతో ఆరంభమైన దేవదాసీ వ్యవస్థ సంఘంలోని కొందరు స్వార్థపరులవల్ల భ్రష్టుపట్టింది. దేవర దున్నపోతులాగే గ్రామానికి ఉమ్మడి ఆస్తి అయింది. క్రమంగా మోతుబరుల మనిషి అయింది. వ్యభిచారంతో జీవించే వ్యక్తి అయిందని వ్యవస్థను రామచంద్రగారు తమ జీవిత చరిత్రలో తీవ్రంగా ఖండించారు.

కథలో చెన్నమ్మ తన మొక్కుబడి చెల్లిస్తున్నాను అనుకుంటుందే కానీ తను సంఘంలో వెలయాలుగా పరిగణింపబడుతోందని తెలుసుకోలేదు. రచయిత విడమర్చి తెలియజేస్తే తాను చేస్తున్నది పాపమని గ్రహించి దేహాన్ని త్యాగం చేసింది. నాగమ్మ కూడా తను ఎవర్ని అయితే ఆశ్రయించిందో వారినే చివరి వరకు నమ్ముకొని ఉంది. మునసబు మరణిస్తే మారు వివాహం చేసుకోకుండా పాతివ్రత్య ధర్మాన్ని అవలంభించింది.

చాలామంది ఆడపిల్లలు తమకు తెలియకుండానే ఈ వ్యవస్థలో చిక్కుకుంటున్నారు. దీనికి కారణం మూఢనమ్మకాలు, పేదరికం, నిరక్షరాస్యత, కులం కట్టుబాట్లు మొదలైనవి. ప్రభుత్వం దేవదాసీ వ్యవస్థను నిర్మూలించడానికి అనేక చట్టాలు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1998వ సంవత్సరంలో దేవదాసి వ్యవస్థను అరికట్టడానికి చట్టాలు చేసింది. కానీ ఇప్పటికే జోగిని వ్యవస్థ కొనసాగుతోంది. తెలంగాణాలో బోనాల జాతరలో ప్రథమ బోనాన్ని జోగినులు అమ్మవారికి సమర్పిస్తారు. ఆ సందర్భంలో జోగినులు రంగం అనే ఘట్టంలో భవిష్యవాణి చెబుతారని ప్రజల నమ్మకం.

ఎన్ని చట్టాలు చేసినా అవి కార్యరూపం దాల్చనప్పుడు, ప్రజలలో మార్పు లేనప్పుడు జోగిని వ్యవస్థ సమసిపోదు. రామచంద్రగారి ఆశయం సిద్ధించదు. స్త్రీని భోగ వస్తువుగా చూడకుండా ఆమె కూడ దేశాభివృద్ధిలో భాగమేనని భావించిన రోజు సమాజంలో మార్పు వస్తుంది. ప్రభుత్వం కూడా ఈ వ్యవస్థను రూపుమాపడానికి క్షేత్రస్థాయిలో కృషి చెయ్యాలి. ఇప్పటికీ ఈ వ్యవస్థలో ఉన్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలి. తిరుమల రామచంద్రగారు 'నేను చంపిన యువతి' కథను అనువదించడం ద్వారా తమ స్వీయ చరిత్రలో బసివి నాగమ్మను గురించి పేర్కొని బసివిని వ్యవస్థను తీవ్రంగా ఖండించడం ద్వారా బసివిని వ్యవస్థ నశించాలని కోరుకున్నారు.

ఆధార గ్రంథాలు :

1. రామచంద్ర, తిరుమల, హంపీ నుంచి హరప్పా దాకా ''అజో-విభో'' కందాళం ప్రచురణ, హైద్రాబాద్ - 4.
2. శార్వాణి (అను) కథా భారతి కన్నడ కథానికలు, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రాయలసీమ రైతు కథలు (1991 – 2020)

– డా॥. పి. సి. వెంకటేశ్వర్లు, సహాయ ఆచార్యులు, ప్రాచ్య పరిశోధన సంస్థ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

భూస్వామ్యవ్యవస్థ మనుషుల్ని గుంపులు గుంపులుగా విభజించి పాలించింది. పెట్టుబడిదారి వ్యవస్థ వ్యక్తుల్ని విభజించి పాలించింది. ప్రపంచీకరణ వ్యవస్థలోని మనిషిని వస్తువుగా మార్చి పాలిస్తుంది. ఈ విషయాల్ని అర్థం చేసుకుంటే 1990 తర్వాత వచ్చిన కథల్లోని తత్వం బోధపడుతుంది. కొత్తచట్టం రూపంకోసం పాలకుల మెదళ్ళను తొలుస్తుందనే విషయాన్ని ముందుగా పసిగట్టేవాడే నిజమైన రచయిత. అలాంటి ముందు చూపుతోనే మన తెలుగు రచయితలు 1991 లో రూపు దాల్చిన సరళీకరణ, ప్రవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల చెడుప్రభావాల్ని గ్రహించారు. ప్రజల్ని హెచ్చరించడం, చైతన్యపరచడం మొదలుపెట్టారు. అందులో భాగంగా తెలుగు సాహిత్యంలో ప్రపంచీకరణ వ్యతిరేక గొంతుకను రచయితలు వివిధ ప్రక్రియల్లో వినిపించారు. ఆ వ్యతిరేకతా సందేశాల్ని స్పష్టంగా తెలుగుకథల్లో ప్రదర్శించారు రచయితలు. అయితే రాయలసీమలో కథారచనను గురించి వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారు "ఎంతోమంది కథారచయితలు సమకాలీన జీవితాన్ని గురించి విభిన్న దృక్పథాలతో కోస్తాలో రాస్తున్న కాలంలో రాయలసీమలో సమకాలీన జీవితాన్ని గురించి సాహిత్య స్పృహే కనిపించదు." (రాయలసీమలో ఆధునిక సాహిత్యం - సామాజిక సాంస్కృతిక విశ్లేషణ) అనడం వెనుక ఆవేదనను అర్థం చేసుకోవాలి. తొలిదశలో ఆధునికతను నింపుకున్న కథలు రాయలసీమలో రాకపోవచ్చుగాని, 1990 తర్వాత సమకాలీనతను గుర్తించి, ఆధునిక దృక్పథంతో వచ్చిన కథలు మాత్రం కోకొల్లలు. అందుకు ఉదాహరణగా రాయలసీమ రైతుకథల్లోని వస్తువైవిధ్యాన్ని మనం చూపించవచ్చు.

నూతన ఆర్థిక విధానాలను అర్థంచేసుకోకుంటే 90వ దశకం తర్వాత వచ్చిన రాయలసీమ రైతుకథల తత్వం బోధపడదు. ఎందుకంటే 1991 - 2020 మధ్యకాలంలో రాయలసీమ నుండి వచ్చిన రైతుకథల్ని కుప్పగా పోసినపుడు నాకు ఒక విషయం అర్థమైంది. కరువు, ఫ్యాక్షన్, నీటివసతి, రైతుపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వంటి అంశాలకంటే భిన్నంగా 1990 తర్వాత వచ్చిన కథలు కనిపిస్తాయి. గడిచిన మూడు దశాబ్దాల్లో రాయలసీమ రైతుకథల్లో మూడు కోణాలు కన్పిస్తున్నాయి. అవి: 1. వృత్తికారులు సన్నకారు వ్యవసాయదారులుగా ఎదగాలని ప్రయత్నించడం - వ్యవస్థలో కొన్ని వర్గాలు వారిని వెనక్కినెట్టడం. 2. వ్యవసాయదారుని భూమిపై రియల్ ఎస్టేట్, సెజ్‌లు, గునులు వంటి వాటి పెత్తనం. 3. సన్నకారు వ్యవసాయదారుడు కూలీగా మారడం, పెద్ద వ్యవసాయదారుడు వ్యాపారస్థులు, దళారుల గుప్పెట్లోకి వెళ్ళడం. అయితే ఈ కోణాలతోపాటు ప్రభుత్వవిధానాలు రైతులను సర్కస్‌లో జంతువుల్లా ఆడించడం జరిగింది. పంటమార్పిడులు, ఇజ్రాయిల్ సేద్యాలు, వాణిజ్య పంటలు, డ్రిప్ ఇరిగేషన్లు, రెయిన్ గన్లు వంటివాటితో నాయకులు ఊదరగొట్టి రాయలసీమ రైతుజీవితాల్ని కుక్కలు చింపిన విస్తరి చేసినతీరు కథల్లో కన్పిస్తుంది. భారత్ వెలిగిపోతుందంటూ రైతుజీవితాన్ని ఎలా కాల్చి బూడిద చేశారో కథల్లో చూపారు రచయితలు. నకలీ విత్తనాలు, రైతుల్ని మాత్రం చంపే పురుగుమందులు, పంటధర నిర్ధారించే దళారీలు వంటివి ఈ మూడు దశల్లో ఎలా విస్తరించాయో రాయలసీమ రైతుకథల ఆధారంగా తెలుస్తున్న సత్యాలు. ఈ విషయాలన్నిటినీ వివరించడం ఈ వ్యాసోద్దేశం. రాయలసీమ నాలుగు జిల్లాల కథా రచయితలు, మూడు దశాబ్దాల కాలంలో ఈ ప్రాంత రైతుల జీవితాన్ని గ్రంథస్థం చేసిన తీరును వివరించాడానికి ఒక పిహెచ్.డి సిద్ధాంతగ్రంథం అవసరం.

అయితే వ్యాసం నిడివిని దృష్టిలో ఉంచుకొని కొన్ని పరిమితులతో ఒక్కొక్క రచయిత రాసిన ఒక్కొక్క రైతు కథను మాత్రమే తీసుకోవడం జరిగింది.

1991 సంవత్సరం నుండి 2020 దాకా వచ్చిన రాయలసీమ రైతుకథల్ని మూడుదశాబ్దాలుగా విభజించడం జరిగింది.

మొదటి దశకం రైతుకథలు - రచయిత దృష్టి (1991 - 2020) :

ఈ దశాబ్ధిలో వచ్చిన రాయలసీమ రైతుకథలు తెలుగు సాహిత్యంలోనే పెద్ద చర్చను లేవదీశాయి. 1. మన్నుదిన్న మనిషి (చిలుకూరి దేవపుత్ర), 2. అడుసు (సింగమనేని నారాయణ), 3. కల్లమయిపాయె (శాంతి నారాయణ), 4. రంకె (బండి నారాయణస్వామి), 5. అన్నేకారిజల (రాసాని) కథలు ముఖ్యమైనవి. ఈ కథల్లో రచయితలు రాయలసీమ రైతు రోజురోజుకు కష్టాల ఊబిలో కూరుకు పోవడానికి కారణాల్ని ప్రతిపాదించారు. ప్రకృతి చేసే ద్రోహం, దళారీవ్యవస్థ చేస్తున్న మోసాలు, ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి వంటి కారణాలే రాయలసీమరైతు పతనానికి కారణాలుగా తెలిపారు. ఒక్కొక్క కథలో వస్తువును పరిశీలిస్తేగాని రాయలసీమ రైతు రూపం, స్థితి, జీవనం సంపూర్ణంగా మనకు అర్థంకావు.

'మన్నుదిన్నమనిషి' బళ్ళారి కేంద్రంగా సాగే చెన్నప్ప రైతు కథ. చెన్నప్ప పదిఎకరాల్లో కరువువల్ల పంటలు పండవు. దానివల్ల కొడుకు(రామచంద్రుడు), కోడలు (ఓబులమ్మ) పట్టణానికి బేలుదారి కూలీలుగా వెళ్ళారని బాధపడుతుంటాడు. పంట పండని భూమిని అమ్మేసి పట్టణంలో ఇల్లుకట్టుకుంటే వందరూపాయల బాడుగ మిగులుతుందనే భావనలో కొడుకు, కోడలు వుంటారు. భూమిపైన మమకారం వదులుకోలేని రైతు. జీవితంపై ఆశ పెంచుకొనే రైతుకొడుకు మధ్య పెనుగులాటతో కథ సాగుతుంది. చివరకు భూమిని పంచమన్న కొడుకు మాటలకి తట్టుకోలేక, భూమిని వదులుకోలేక, నేలపై మమకారం చంపుకోలేక, అ భూమిపైనే పసిబిడ్డలా పడి చెన్నప్ప మరణించడంతో కథ ముగుస్తుంది. నష్టపోయినా, కరువొచ్చినా, ప్రాణంమీదికి వచ్చినా రైతు బూమిని నమ్ముకొనే జీవిస్తాడుగానీ, అమ్ముకొని పట్టణానికి వలస వెళ్ళడానికి ఇష్టపడడని తెల్పుతుందీ కథ. అయితే ప్రపంచీకరణ తొలిదశ రైతుకుటుంబాల్లో ఎలా ప్రవేశించిందో నర్మగర్భంగా చెప్పుందీ కథ. అయితే ఆ దశలో రైతు భూమిని కాపాడుకొని, ప్రాణాల్ని లెక్కచేయడంలేదని నిరూపించాడాని చిలుకూరి దేవపుత్ర ఈ కథ రాసినట్లు అన్పిస్తుంది. ప్రపంచీకరణ ప్రభావంతో అన్నం తిన్నమనిషి ప్రవర్తించాల్సిన దానికంటే భిన్నంగా వ్యక్తి ప్రవర్తిస్తుండని చెప్పడం రచయిత ఉద్దేశం కావచ్చు.

ప్రపంచీకరణ చెడు ఫలితాలకు నిలువెత్తు దర్పణంగా నిలిచినదే సింగమనేని వారి 'అడుసు' కథ. నారాయణప్ప ఏడేళ్ళు కష్టపడి చీనీచెట్లు పెంచడంకోసం, కూతురు పెళ్ళికోసం అప్పుచేయడం కథ ప్రారంభంలో కన్పిస్తుంది. అప్పు ఇచ్చే తిరిపాలయ్య రైతును గురించి వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఆత్మాభిమానంతో ''అడ్డమొచ్చే ప్రతివాడూ రైతును మీకేమప్పా అనేవాడే'' అని కోపాన్ని ప్రదర్శిస్తాడు. వ్యవసాయం అంటే గారడి చేయడం కాదని, రేయింబవళ్ళు కాయకష్టం చేయాలని, పంటకోసం నిరంతరం చంటిబిడ్డాల్లా నీళ్ళు పట్టించి పాలాన్ని సాగు చేయాలనే వాస్తవాన్ని రచయిత వివరిస్తాడు. అంత కష్టపడి చీనికాయలు పండిస్తే కోత కూలీలు, లారీ బాడుగా, డ్రైవర్ క్లీనర్ తిండి, నాగపూర్ మార్కెట్ రైతును ఎలా దివాలా తీసున్నాయో తెలిపాడు కథకుడు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన రాబడికీ పొంతన లేకపోవడంతో నారాయణప్పకు ఆ చీనీచెట్లు దెయ్యాల్లా కనిపించాయి. అందుకే కొడుకుతో కలిసి చెట్లను నరికేశాడు. ప్రపంచీకరణ మార్కెట్ రైతుజీవితాల్ని ఎలా నాశనం చేస్తుందో తెలిపిన మొదటికథ ఇది. 'వస్తువును తయారుచేసే వ్యాపారి వాటి ధరను తానే నిర్ణయిస్తాడు గానీ, రైతు కష్టపడి పండించే పంటకు మాత్రం ధరను వేరేవాళ్ళు నిర్ణయిస్తారు' అనే

వాస్తవాన్ని కథకుడు కళ్ళముందుచాడు. రాయలసీమ రైతును కరువుతోపాటు కొత్తగా ప్రపంచీకరణ రాబందు ఆవహించిందనేది రచయిత కథ ద్వారా చూపించాడు.

రాయకీయ వ్యవస్థలో స్వార్థపరులు రాయలసీమ రైతుకు నీళ్ళు రాకుండా చేస్తున్న దుర్మార్గాన్ని నిలదీస్తూ బండి నారాయణస్వామి రాసిందే 'రంకె' కథ. ఇది వివినమూర్తి 'కృష్ణస్వప్నం' లాగా సోషియో ఫాంటసీ ధోరణిలో సాగినా, రైతు సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని చెప్పడం లక్ష్యం. వరదప్ప వ్యవసాయాన్ని నమ్ముకొని అప్పులపాలై ఆత్మహత్య చేసుకుంటాడు. మరణించిన వరదప్పను స్వర్గలోకానికి వెళ్ళకుండా అడ్డుకుంటారు దేవదూతలు. భార్యాబిడ్డలకు అన్యాయంచేసి ఆత్మహత్య చేసుకోవడం స్వర్గానికి అడ్డంకి అయ్యిందని గ్రహిస్తాడు. పిల్లవాడి చదువు ఆగిపోవడం, ఒక ఎద్దును అప్పులు తీర్చడంకోసం అమ్మేసి, భార్య కాడికి ఎద్దుగా మారడం, కూతురు విత్తనాలు వేయడం వంటివి ఆ రైతు పైనుండి చూస్తాడు. కుటుంబంపడే కష్టాలను చూసి తట్టుకోలేక వరదప్ప స్వర్గలోక నాయకుని సాయంతో ఆ ఇంట్లో కొడెదూడగా పుడతాడు. రాయలసీమ ప్రజలు మబ్బుకు, వ్యాపారస్థులకు ఓట్లేయలేదని, నాయకులకు ఓట్లేశారని, ఎన్నేళ్ళయినా హంద్రీ - నీవా నీళ్ళు రాలేదని ఆవేదనతో అంటాడు రచయిత. రాయలసీమ నాయకులను నమ్ముకోవడం కంటే పశువులను పనిముట్లుగా వాడుకోవడం ఉత్తమమనే సందేశాన్ని ఇచ్చాడు కథకుడు.

రైతు పండించిన పంట అన్నిరకాల పంపకాలకు పోను, వడ్డీకి పోను ఏమీ మిగలడంలేదనే వస్తువుతో శాంతి నారాయణ రాసిందే 'కల్లమయిపాయె' కథ. అనంతపురం గ్రామీణ మాండలికంతో సాగిన ఈ కథలో మల్లప్ప రైతుగా కష్టాలతో ఊర్లో కుళ్ళిపోవడం కంటే, నలభై ఏళ్ళ బ్రతుకును గ్రామంలోనే వదిలేసి కుటుంబంతో సహా ఎద్దులబండిలో పట్టణానికి బయలదేరుతాడు. అలా వెళ్ళడానికి రైతుకు జరిగే దోపిడీని కారణంగా చెప్తాడు. ఒకవైపు కరువు, మరోవైపు ఐదుమంది సంతానం. పిల్లలకు కడుపునిండా తిండి పెట్టలేని పరిస్థితి. అనుకోకుండా వాన రావడంతో వేరుశనగ, వరి వేస్తాడు. తీరా పంట కల్లంలో వుండగానే దేవుని ఈనాం, ఆయిగాళ్ళు ఈనాం వృత్తికారులమేర పోను మిగిలింది ఎరువులమ్మే శేషయ్యకి, చిల్లరకొట్టు రామయ్యకు సరిపోతుంది. ఇలాంటి రైతుజీవితం రాయలసీమలో చాలగ్రామాల్లో దర్శనమిస్తుందని చెప్పడం రచయిత ఉద్దేశం.

వి.ఆర్.రాసాని రాసిన అన్నేకారిజల, తాలుగింజలు, వీరజాటీ వంటి కథలు రాయలసీమ రైతుజీవితం ఈ దశాబ్దంలో ఎలా మారిందో వివరిస్తాయి. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు దాటినా, రాయలసీమ రైతుల్ని ఆత్మహత్యల బారినుండి కాపాడలేని ప్రభుత్వాల్ని ప్రశ్నించడం 'అన్నేకారిజల' కథలో వస్తువు. మునెప్ప తోటదగ్గర మూడుబోర్లు వేసి నీళ్ళు రాక అప్పుల్లో కూరుకుపోతాడు. కొద్దిపాటి నీళ్ళతో ఐదు ఎకరాల్లో టమోటా సాగుచేస్తాడు. పంట చేతికొచ్చేసరికి టమోటా రేటు పడిపోవడంతో దిబ్బలో పోస్తాడు. బాధతో చెట్లను పెరికేసి పురుగుల మందు తాగి చచ్చేందుకు ప్రయత్నం చేస్తాడు. కాని బ్రతుకుతాడు. స్వతంత్రంగా చావడానికి కూడా అదృష్టం లేదని వాపోతాడు.

ఈ విధంగా 1991 - 2020 మధ్య వచ్చిన రాయలసీమ రైతుకథల్లో రైతు భూమిపై మమకారాన్ని వదులుకోలేక ప్రాణాలు వదలడం, దళారుల చేతిలో మోసపోవడం, పశువుల్ని నమ్ముకొని జీవనం సాగించడం, పట్టణాలకు వలసవెళ్ళడం, నష్టాల్ని తట్టుకోలేక ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నించడం వంటి సన్నివేశాలు కన్పిస్తాయి.

రెండో దశకం రైతుకథలు (2001 -2010) :

ఈ దశాబ్దంలో వచ్చిన రైతుకథల్లో సన్నకారు రైతు జీవితాన్ని చాలామంది రచయితలు రికార్డు చేశారు. సున్నితమైన అంశాలు రైతు జీవితాల్ని ఎలా కలవర

పెడుతున్నాయో కథనం చేశారు. 1.కొత్తదుప్పటి (సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి), 2.గొంగళి పురుగు (సంకోజీ దేవేంద్రాచారి), 3.రేగడిమిట్ట (తుమ్మల రామకృష్ణ), 4.గరుడ స్తంభం (జి.వెంకటకృష్ణ), 5.జీవనపోరాటం (సడ్లపల్లి చిదంబరరెడ్డి), 6.దేవరెద్దు (గోపిని కరుణాకర్) కథలు రాయలసీమ రైతుజీవితంలోని సంఘటనల్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ ప్రారంభమైన దశాబ్ధకాలం తర్వాత రైతు జీవితాల్లో ఎలా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయో రాయలసీమ కథకులు గుర్తించారు. అందుకే జీవితం, మార్కెట్లు, కౌలువిధానం వంటి విషయాల్లో వచ్చిన గణనీయమైన మార్పుల్ని కథల్లో వివరించే ప్రయత్నం చేశారు.

రాయలసీమలో ఒక సన్నకారురైతు ఒక దుప్పటికోసం ఎంత అవస్థలు పడుతున్నాడో వివరించే కథే సన్నపురెడ్డి 'కొత్తదుప్పటి'. రామయ్యతాత పాడుకునే వీరబ్రహ్మం తత్వాలు రాయలసీమను దృశ్యమానం చేస్తాయి. పండిన గింజల్ని, గడ్డిని దొంగలనుండి, దొంగగొడ్ల నుండి కాపాడు కొనేందుకు సన్నకారురైతులు కల్లాల దగ్గర కాపలాకాసే ఘట్టాల్ని కథ వివరిస్తుంది. ఆ కాపలాలో భాగంగా చలిరోజుల్లో పాలంలో కప్పుకునేందుకు సరైన దుప్పటిలేక మామా అల్లుళ్ళ మధ్య సాగిన మనస్తత్వసంబంధమైన దోబూచులాటను వర్ణించాడు రచయిత. చినిగిన పేలికల దుప్పటి చలిని ఆపలేకపోవడంతో, మిలటరీలో వుండే మనమడు పంపుతానన్న కొత్తదుప్పటి కోసం ఎదురుచూసే రామయ్యతాత. కొత్తదుప్పటి వచ్చినా దాన్ని వాడుకుంటూ ముసలాయనకు ఇచ్చేందుకు మనసురాక దాన్ని దాచిపెట్టి తానే కప్పుకొనే అల్లుడు. చలిని తట్టుకొనేందుకు పుల్లలతో మంట వేసుకోవచ్చుగాని, పుల్లలు అయిపోతాయని దూరాలోచన చేసే పాతతరం రాయలసీమ సన్నకారురైతు జీవితం వ్యక్తం చేశాడు రచయిత. 'అగ్గిపుల్ల వెలుగులో తొలగిన ముసుగులు' అంటూ కథను ముగిస్తాడు కథకుడు.

'అడుసు' కథలో 1992 నాటికి నాగపూర్‌లో రైతుపైన ప్రారంభమైన దళారుల దోపిడీ దశాబ్దం తర్వాత రాయలసీమలోని గ్రామాల్లోకి వచ్చేసిందని తెలిపేకథే 'గొంగళిపురుగు'. వేరుశనగ రైతును ఊర్లో వ్యాపారులు బొచ్చుపురుగుల్లా ఎలా తినేస్తున్నారో వివరించాడు దేవేంద్రాచారి. నారాయణ ప్రతి సంవత్సరం వ్యాపారుల చేతిలో, దళారుల చేతిలో మోసపోయే రాయలసీమ రైతుకు ప్రతీక. వేరుశనగ విత్తనాలను ఎక్కువధరకు, తక్కువ తూకానికి, మూడురూపాయల వడ్డీకి నాయుడు దగ్గర తీసుకుంటాడు నారాయణ. మళ్ళీ తన పంటను అతనికే అమ్మాలి. అలా అమ్మేటప్పుడు తక్కువ ధరకు, ఎక్కువ తూకానికి అమ్మాలి. తన పంటకు గొంగళి పురుగు పట్టిందన్నా, తెగులు వచ్చిందన్నా కొనేవ్యక్తి రేటు పెంచడు. మళ్ళీ అదే వ్యాపాస్థుని దగ్గర నెల తర్వాత విత్తనాలు కొనాలంటే, తాను అమ్మిన వాటినే ఎక్కువ ధరతో అప్పుగా కొనాలి. పంటకు పట్టిన పురుగు కంటే రాయలసీమరైతుకు వ్యాపారుల రూపంలో పట్టిన పురుగే ఎక్కువ దెబ్బ తీస్తుందని, అది కొత్తగా వచ్చిన ప్రపంచీకరణ పుణ్యమేనని చెప్పడం రచయిత ఉద్దేశం.

'రైతు అంటే తినడానికి గింజలు పండించుకునేందుకు తపన పడేవాడు' అనే దృక్పథంతో తుమ్మల రామకృష్ణ రాసిందే 'రేగడి మిట్ట' కథ. నికార్సయిన రైతు అయిన నారప్పకు తనపొలంలో వాణిజ్యపంటలు వేయడం, వాటిని అమ్మడం, తిండిగింజల కోసం సంచిపట్టుకొని నిల్చోవడం తలకొట్టేసినంత పని. అందుకే పొలంలో వరివేసి తిండికి ఇబ్బంది లేకుండా బ్రతకాలనుకుంటాడు. అయితే రాయలసీమలో రేగడిసేద్యం వచ్చి, మడి సేద్యాన్ని మింగేసిందనే విషయాన్ని గ్రహించలేని అమాయకుడు నారప్ప. మెట్టపంటలు వేసే కౌలుదారుల ముందు మడులు వేసే సన్నకారురైతులు తలవంచాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్తాడు కథకుడు. కూలీలను తమవైపు తిప్పుకోవడంలో, రేట్లు పెంచడంలో, వాణిజ్య పంటలు వేసే కౌలురైతుల దెబ్బకు సామాన్యరైతు కుదేలైన తీరు

ఈ కథలో కన్పిస్తుంది. ప్రైవేటు, ప్రభుత్వరంగాలకు పోటీ పెట్టినట్లుగా, సంవత్సరం కష్టపడి వడ్లు పండించే రైతు, మూడు నెలల్లోనే టమోటా పండించే వ్యక్తి ముందు పోటీలో నిలువలేకపోతున్నాడు. అందుకే ఈ కథలో ఊర్లోకి కొత్తగా వచ్చి రేగడిని పండించే కౌలుదారుతో సన్నరైతు నారప్ప పోటీ పడలేక వరి వేయడం మానేస్తాడు. ఇది రాయలసీమ మడిసేద్యం ఎదుర్కొనే సంక్షోభం.

రాయలసీమ ప్రాంతంలోని వృత్తికారులకు వ్యవసాయం చేయాలనే ఆశ కలగడం, తద్వారా తమకు గౌరవం కలుగుతుందని భావించడం, తర్వాత రైతుగా విఫలమై వృత్తికారుడిగా మిగిలిపోవడం జరుగుతుందని చెప్పే కథ 'గరుడస్తంభం'. శాంతప్ప గరుడ స్తంభం ఎత్తుకొని భిక్షాటన వృత్తిచేసి నాలుగు ఎకరాల పొలం సంపాదిస్తాడు. కొడుకు నారాయణ తండ్రి వృత్తిని అసహ్యించుకొని, సేద్యంలోకి దిగుతాడు. తండ్రి ''జాగ్రత్త నాయనా కరువు సేద్యం గండం'' అని చెప్తాడు. నారాయణకు గ్రామపెద్దల రూపంలో ఉన్న రాబందుల గురించి సరిగ్గా తెలియదు. బోర్లు వేస్తానని చెప్పిన గ్రామపెద్ద మాటవిని సంతకం పెడ్తాడు. ఆ పెద్దమనిషి లోను తీసుకొని వాడుకున్న డబ్బును కట్టకుండా పారిపోతాడు. చివరకు ఆ డబ్బు తనను కట్టమని బ్యాంకు వాళ్ళు నిలదీసినప్పుడు నివ్వెరపోతాడు. తన పంట, ఆస్థి అప్పుల్లోకి జమ కావడంతో చివరకు తండ్రి నుండి వచ్చిన వృత్తి సంప్రదాయాన్ని కొనసాగించడానికి గరుడస్తంభం ఎత్తి యాచన మొదలుపెడతాడు.

రాయలసీమ రైతును పశువులు కాపాడుతున్నాయనే వాస్తవాన్ని చెప్తూ నడ్లపల్లి చిదంబరరెడ్డి రాసిందే 'జీవనపోరాటం' కథ. దుక్కిదున్నేది, కరువులో పాలిచ్చి రైతును బ్రతికించేది, అవసరమైతే కబేళాలకు వెళ్ళేది పశువులే. అయితే రైతును ఆపద నుండి కాపాడేది కూడా పశువులేనని చెప్పే సంఘటనతో సాగిందీ కథ. బ్రతుకు కోసం రాయలసీమలో అనేక ప్రాంతాలు తిరిగి చివరకు హిందూపురం దగ్గర ఒక పల్లెకు చేరుతుంది ఓ కుటుంబం. అక్కడ కొన్నేళ్ళపాటు కరువు కాటకాల్లేకుండా బ్రతుకుతుంది. అక్కడ అనుకోని విధంగా వర్షాలు ఎక్కువగా పడడంవల్ల పైన చెరువులు తెగి ఊరంతా నీళ్ళు వచ్చేస్తాయి. బైటపడే పరిస్థితి లేదు. ఆ రైతుకి ఇల్లుకూడా మునిగిపోయే పరిస్థితి వస్తుంది. చివరకు ఎటువెళ్ళాలో దిక్కుతోచక ఇంట్లో సామానంతా బండ్లో వేసి, ఎద్దులను బండికి కట్టి, ప్రాణాలు మూగజీవాలపై వేసి బయలుదేరుతాడు. ''మూగజీవాలే కావచ్చు. రెండేళ్ళుగా అన్నిదారుల్లో బండిని లాగిన అనుభవమున్న ఎద్దులపై భారం వేద్దాం. ప్రాణాలపై మనకెంత తీపివుందో వాటికి అంతే వుంటుంది.'' అని రైతు అనడం వెనుక రాయలసీమరైతు జీవనంపై పశువుల పాత్ర ఎలా వుంటుందో అర్థమవుతుంది.

గోపిని కరుణాకర్ 'దేవరెద్దు' కథాశీర్షిక వ్యాంగ్యాత్మకంగా పెట్టింది. రాయలసీమరైతు జీవితానికి సంబంధించిన చర్చను లేవదీసిన కథ ఇది. ప్రపంచీకరణ, ఆర్థికకోణం వంటి ఆలోచనలు రైతుకుంటుంబాల్లోకి ప్రవేశించిన తీరును వివరించిన కథ ఇది. వెంకటరమణ పీలేరు ప్రాంతపు యువరైతు. చిన్నప్పుడే తండ్రి అప్పులు తీర్చలేక మరణిస్తే, మేనమామ కిష్టడి ఇంట్లో పెరిగి పెద్దయ్యాడు. సేద్యం పనుల్లో ఆరితేరి మామచేత 'నీకు నాకూతురినిస్తా' అనిపించుకున్నాడు. అయితే మాట ఇచ్చిన కిష్టడు మాట తప్పుతాడు. కొండపైన పనిచేసే ఉద్యోగికి తన కూతురిని ఇవ్వడానికి నిర్ణయిస్తాడు. కారణం ఏమిటని నిలదీసినవారికి సేద్యం జూదమై పోయిందని, రాయలసీమరైతు సేద్యమనే జూదంలో చిక్కుకున్నాడని, అలాంటి రైతుకిచ్చి తనబిడ్డ గొంతుకోయలేనని స్పష్టంగా చెప్తాడు. రైతుజీవితాన్ని మరోరైతు నమ్మలేని పరిస్థితి రాయలసీమలో కన్పిస్తుందని చెప్పడం ఈ కథలో కన్పిస్తుంది. కష్టంచేసే ఎద్దును పూజించకుండా, కష్టం తెలియని సోమరి జీవితానికి అలవాటుపడ్డ దేవునిఎద్దును పూజించే వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు సర్వసాధారణమై పోయాయంటూ విమర్శనుచేయడం ఈ కథలో కన్పిస్తుంది.

మూడవ దశకం రైతుకథలు (2010 - 2020):

ఈ దశాబ్దిలో వచ్చిన కథల్లో రాయలసీమ రైతు ఎదుర్కొంటున్న కరువేతర అంశాలపై దృష్టి పెట్టారు రచయితలు. బోర్లు ఎండిపోవడం, పట్టణాలకు రైతు వలసలు, దుబాయ్ వంటి విదేశాలకు కూలీలుగా వలస వెళ్ళడం, నకిలీవిత్తనాలు, మార్కెట్ శక్తుల మోసాలు, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి విషయాలపై గత రెండు దశాబ్దాలు కథలు రాసిన రచయితలు ఆలోచించారు. అయితే ఈ దశాబ్ది కథల్లో రాయలసీమరైతు ఎదుర్కొనే విద్యుత్ సమస్యలు, జంతువులు పంటపై దాడులు, పట్టదారు పాసుపుస్తకాల కోసం పడుతున్న కష్టాలు, ప్రాజెక్టు నిర్మాల్లో జరిగే రాజకీయ ఎత్తుగడలు వంటి వాటిపై దృష్టిపెట్టారు రచయితలు. 1.పాసుబుక్కు (హుస్సేన్ సత్యాగ్ని), 2.మట్టిపెళ్ళ వాసన (విజయ్), 3.అడవి పంది (ఆర్.సి.కృష్ణస్వామిరాజు), 4.పచ్చనాకు సాక్షిగా (నామిని), 5.బోడెద్దు (పులికంటి) మొదలైన కథల్లో సమకాలీన రాయలసీమ రైతుజీవితం కన్పిస్తుంది.

ప్రభుత్వవ్యవస్థలో లంచగొండితనం రైతుజీవితాలలో చెలగాటం ఆడుతుందని తెలిపేకథే 'పాసుబుక్కు'. జీవితకాలం భూమిని నమ్ముకొనే ఏకైకవ్యక్తిరైతు. అలాంటి భూమి తనది అని రైతు నిరూపించుకోవడానికి ప్రభుత్వం రకరకాల మార్గదర్శకాలు ఇస్తూవుంది. మన రెవిన్యూ వయ్యవస్థలోని లోపాలు పేద, బడుగు రైతుల పాలిట శాపాలైనాయి. ప్రభుత్వం బాధ్యతగా ఇవ్వాల్సిన పట్టాదారు పాసుపుస్తకం కోసం సాంబయ్య రైతు పడిన అవస్థల్ని తెల్పిన కథ ఇది. రెవిన్యూ అధికారులు పాలం ధరను బట్టి పాసుపుస్తకానికి లంచం తీసుకునే పరిస్థితి ప్రతి ప్రాంతంలోను వుంది. అలా అధికారులు అడిగినంత ఇవ్వలేక, నెలల తరబడి తిరిగిన సాంబయ్య చివరకు సెల్ టవర్ ఎక్కి బలవన్మరణానికి సిద్ధమవుతాడు. చివరకు అధికారులు వచ్చి అతణ్ణి సముదాయించి, పాసుబుక్కు ఇప్పిస్తామని హామి ఇస్తారు. టవర్ దిగిన తర్వాత అతనిపై కేసు నమోదు చేసి జైలుకు పంపుతారు. భూమి విలువ కాస్త పెరగడంతో రాయలసీమ సన్నకారు రైతుజీవితాలపై రియల్ ఎస్టేట్ పంజా, భూఆక్రమాలు వంటివి వారి జీవితాలపై చూపే ప్రభావాన్ని ఇలాంటి కథలు వివరిస్తాయి.

వేమన కటారుపల్లె కేంద్రంగా సాగిన కథ 'మట్టివాసన'. ''భూమిలోనబుట్టు భూసారమెల్ల తనువులోనబుట్టు తత్వమెల్ల'' అని చెప్పిన వేమన వాక్యాలకు అనుగుణంగా రాయలసీమ రైతు జీవనం సాగుతుంది. భూమిలోని సారాన్ని నమ్ముకున్న రాయలసీమరైతు ఫలితాన్ని పొందడంలో విఫలమై, తన మనసులో వైరాగ్యం పుట్టిన పల్లెల్ని వదిలి వేరే ప్రాంతాలకు వెళ్ళిపోతున్నాడు. ఏళ్ళు గడిచినా హంద్రీనీవా నీళ్ళు, సైన్స్‌సిటీ ఉద్యోగాలు అన్నీ బ్రమలుగానే మిగిలిన సందర్భం. నీళ్ళకోసం రైతు, ఉద్యోగం కోసం యువత కళ్ళు కాయలు కాసేలాగా ఎదురు చూస్తున్నాడంటాడు రచయిత. కొండారెడ్డి అనే రైతు వేరుశనగ వేసి, ఖర్చులకు కూడా పంట రాక పోవడంతో కుమిలిపోతాడు. పొలాన్నిఅమ్మి పట్టణం పోవాలనుకుంటాడు. కాని అంతలో భార్య అనారోగ్య పాలు కావడంతో అప్పులుచేసి, ఆపరేషన్ చేయిస్తాడు. కార్పొరేట్ వైద్యం రైతుకు అప్పును మిగిల్చి, భార్య ప్రాణాలు మింగేస్తుంది. ఆ దిగులుతో రైతు చని పోవడంతో ఆ కుటుంబం అన్నీ కోల్పోతుంది. ఇలాంటి రైతు కుటుంబాలు రాయలసీమ ప్రతి పల్లెలోను కన్పిస్తున్నాయని చెప్పడం రచయిత ఉద్దేశం.

రాయలసీమలో కడప, చిత్తూరు ప్రాంతాల్లో కొండ లెక్కువ. ఈ ప్రాంతపు రైతుల్ని కరువు, నాయకులే కాదు, అప్పుడప్పుడు జంతువులు కూడా దెబ్బతీస్తుంటాయని చెప్పడానికే కృష్ణస్వామిరాజు 'అడవిపంది' కథ రాశాడు. అడవిపందులు, జింకలు, ఏనుగులు, ఎలుకలు, పాములు వంటివి రాయలసీమ ప్రాంతపు పంట పొలాల్ని నాశనం చేస్తుంటాయి. ప్రభుత్వాలకు, మేధావులకు వన్యప్రాణి చట్టం గురించి తెలుసు గాని, ఇక్కడి రైతుపడే ఇక్కట్లు గురించి తెలియదు. ఈ ప్రాంతపు రైతులు

పంటను జంతువులు, పక్షులు, కీటకాల బారినుండి కాపాడుకునేందుకు కరెంట్ తీగలు, నాటుబాంబులు, విషాలు పెట్టి కొన్నిసార్లు తామే బలవుతుంతారు. అయితే అలాంటివి పెట్టి రైతులు తమప్రాణాలు, జంతువుల ప్రాణాలు తీయకుండా కొత్తమార్గాన్ని చూపించే కథ. అడవిపందుల్ని రాకుండా చేయడానికి ఆ గ్రామస్థులు గట్లపై వెంట్రుకలు, పందిపెంటా, గోదుమ పిండిముద్దలు వంటివి చేసి కూడా సఫలమౌతారు.

అదేవిధంగా నామిని రాసిన అనేక కథల నిండా చిత్తూరు జిల్లా సన్నకారు రైతు కన్పిస్తాడు. పులికంటి కృష్ణారెడ్డి రాసిన 'బంగారు సంకెళ్ళు' కథలో రైతు ఒక్కరోజు తీరుబాటు లేకుండా పనిచేయవలసిన అవసరాన్ని చెప్తుంది. చాలారోజుల తర్వాత కన్పించిన స్నేహితునితో (ఒక పది నిముషాలు) మాట్లాడేలోపు రైతుకు ఎంత ప్రమాదం కలిగిందో ఈ కథ వివరిస్తుంది. అలాగే మధురాంతకం నరేంద్ర 'అత్యాచారం' కథ మామిడితోట రైతుల జీవితాన్ని వివరిస్తుంది.

ఈ విధంగా 1990 తర్వాత వచ్చిన రాయలసీమ రైతు కథలు వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న నూతన సవాళ్ళను వివరించాయి. ప్రతి వ్యవసాయదారుని వెనుక ప్రపంచీకరణ ప్రాధాన్యత వహించి రైతును తోలు బొమ్మలా ఆడిస్తుందని కథకులు చెప్పారు. ప్రకృతిని, కరువును నిందించినా ప్రయోజనం లేదని నిలదీయాల్సిన వారిని నేరుగా ప్రశ్నించి, వారి హక్కుకోసం రైతుపక్షాన పోరాటం చేయాల్సిన అవసరం వుందని ఈ కథకులు సూచించారు. రాయలసీమ ప్రాంతం నుండి ఆధునికకథ ఆలస్యంగా ప్రారంభమైనా, తర్వాత వేగాన్ని పుంజుకొని సమకాలీన సమస్యలపై ముందుగా స్పందిస్తుందని ఈ మూడు దశాబ్దాల్లో వచ్చిన కథల్ని చూసిన తర్వాత అర్థమవుతుంది.

ఆధార రచనలు :

1. వెంకట సుబ్బయ్య వల్లంపాటి : రాయలసీమలో ఆధునిక సాహిత్యం - సామాజిక సాంస్కృతిక విశ్లేషణ
2. చిలుకూరి దేవపుత్ర (కథ) : మన్నుదిన్నమనిషి
3. సింగమనేని నారాయణ (కథ) : అడుసు
4. శాంతి నారాయణ (కథ) : కల్లమయిపాయె
5. బండి నారాయణస్వామి (కథ) : రంకె
6. వి.ఆర్.రాసాని (కథ) : అన్నేకారిజల
7. సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి (కథ) : కొత్తదుప్పటి
8. సంకోజీ దేవేంద్రాచారి (కథ) : గొంగళిపురుగు
9. తుమ్మల రామకృష్ణ (కథ) : రేగడిమిట్ట
10. జి. వెంకటకృష్ణ (కథ) : గరుడస్తంభం
11. సడ్లపల్లి చిదంబరరెడ్డి (కథ) : జీవనపోరాటం
12. గోపిని కరుణాకర్ (కథ) :దేవరెద్దు
13. హుస్సేన్ సత్యాగ్ని (కథ) : పాసుబుక్కు
14. విజయ్ (కథ) : మట్టిపెళ్ళ వాసన
15. ఆర్.సి.కృష్ణస్వామిరాజు (కథ) : అడవిపంది
16. నామిని (కథల సంపుటి) : పచ్చనాకుసాక్షిగా

★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దాశరధి కృష్ణమాచార్యులు

- తీనుమన్నగారి వేమారెడ్డి , పి.జి.టి తెలుగు, పెబ్బేరు, వనపర్తి జిల్లా, తెలంగాణ.

తెలంగాణ ఉద్యమ సాహిత్య శకటాన్ని నడిపిన వారిలో ప్రముఖులు దాశరధి కృష్ణమాచార్యులు. తన సాహిత్యంతో తెలంగాణ ప్రజలను మేల్కొల్పిన మహనీయులు. 'నిజాం నిరంకుశ ప్రభుత్వంలో ప్రజల బాధలను చూసి, అనుభవించి ఆ ప్రభుత్వం పెట్టే అష్టకష్టాల శరధిని తాను దాటడమే కాక,తన ప్రజలను దాటించడానికి కలం నౌకనెక్కి, తన మాటలనె తెరచాప నెత్తి ఒక ప్రభంజనంలా విరుచుకుపడ్డ దాశరధి గూర్చి ఒక్క ముక్కలో చెప్పాలంటే నిజాం గుండెల్లో నిద్రపోయిన వీరాధివీరుడు. అంతేకాదు నిజామనే బూజును దులపడానికి కాలాన్నే శరంగా చేసుకుని శరధిని తన వీపున పెట్టుకొని మాటలనే బాణాలను సంధిస్తూ, మరోపక్క మాటనే తూటాగా చేసి ఫిరంగిని ఎక్కుపెట్టిన ధీశాలి మహోన్నత పురుషాగ్రేసరుడు దాశరధి' అని డా.కందికొండ అన్నారు.

దాశరధి కృష్ణమాచార్యులు ఖమ్మం జిల్లా మానుకోట తాలూకాలోని చినగూడూరు గ్రామంలో పండిత వంశంలో జన్మించారు. మెట్రిక్యులేషన్ దాకా ఖమ్మంలోని చదివారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల సాహిత్యం ప్రధాన విషయంగా పట్టభద్రులయ్యారు.ఆగ్రా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు.తెలంగాణ రచయితల సంఘానికి, తెలుగు భాషా వ్యాప్తికి అంకితమై పనిచేశారు. 1977లో ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా నియమించబడ్డారు. అభ్యుదయ కవిత్వోద్యమం నాయకుడైన దాశరథి 1987 నవంబర్ 5 వ తేదీన పరమపదించారు.

దాశరధి కృష్ణమాచార్యులు సాహిత్యాన్ని పరిశీలించినట్లయితే మనకు ఒక సాహిత్య సముద్రమే కనిపిస్తుంది.అగ్నిధార,రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్నవం, ఆలోచనాలోచనలు, తిమిరంతో సమరం, కవితాపుష్పకం, అమృతాభిషేకం, ధ్వజమెత్తిన ప్రజా, నేత్రపర్వం, పునర్నవం వంటి కవితా సంపుటాలు ఆయన కలం నుండి జాలువారాయి.నవమి నాటికలు, యాత్రాస్మృతి అనే స్వీయచరిత్రను,గాలిబ్ గీతాలు, ప్రణయ సౌదం అనేటటువంటి అనువాద కావ్యాలను, ఇంకా అనేక సినీగేయాలను రచించారు.1967లో కవితా పుష్పకంకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1974లో తిమిరంతో సమరంకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్, ఆయన అనువాదం చేసిన గాలిబ్ గీతాలకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తమ అనువాద అవార్డులు లభించాయి.

'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని సగర్వంగా చెప్పిన కవి దాశరధి. తిమిరంతో సమరంలో దాశరథి చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం ఈ లోకంలో యుద్ధం చేసేవాళ్ళు ఉన్నారని,అలాంటి వాళ్ళు ఉన్నంత కాలం ఈ భూలోకంలో శాంతిని ఆశించొద్దు అని పేర్కొన్నారు. తాను ఆకాంక్షిస్తున్న అభ్యుదయం ఈ మానవ సమాజంలో తప్పకుండా వస్తుందని ప్రగాఢంగా విశ్వసించిన ఆశావాది దాశరధి.నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న బాధలను చూసి చలించిపోయారు. పీడిత ప్రజల గొంతుగా మారి,' రైతుదే తెలంగాణ రైతుదే ముసలి నక్కకు రాచరికంబు దక్కునే' అని గర్జించారు. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి, నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్షకు గురయ్యారు.

ఓ నిజాము పిశాచమా కానరాడు!
నిన్ను బోలిన రాజు మాకెన్నడేను
తీగలను తెంపి అగ్నిలో దింపినావు
నా తెలంగాణ కోటి రతనాల వీణ

అని బొగ్గుతో జైలు గోడల మీద నిజాం ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియజేశారు.

తెలుగు సాహిత్యంలో దాశరథి కృష్ణమాచార్యులు రాసిన సినిమా పాటలను చూసినట్లయితే మనకు ఒక విజ్ఞాన గని కనిపిస్తుంది.ఆయన పాటలను 'దాశరథి సినిమా పాటలు' అనే పుస్తకంగా ప్రభాకర్ ముద్రించారు. ఈ పుస్తకంలో మొత్తం 124 పాటలు ప్రచురించబడ్డాయి. ఇందులో ఉన్నటువంటి అన్ని పాటలు సాహిత్యపు సువాసనలు వెదజల్లుతున్నాయి.దాశరధి రాసిన తొలి సినీ గీతం ఇద్దరు మిత్రులు సినిమాలోనిది.

ఖుషి ఖుషిగా నవ్వుతూ
చలాకి మాటలు రువ్వుతూ
నిషా కనులదానా.....

అంటూ దాశరధి ప్రణయ గీతాన్ని రాశారు.ఈ పాట ఇప్పటికీ ఆబాలగోపాలాన్ని అలరిస్తూనే ఉంది.

1961 వ సంవత్సరంలో వచ్చినటువంటి వాగ్దానం సినిమాలో కూడా ఓ పాట రాశారు...

నా కంటి పాపలో నిలిచిపోరా
నీ వెంట లోకాల గెలవని రా...

అంటూ తన ప్రతిభాపాటవాలను,మేధాసంపత్తిని లోకానికి చాటారు.

ఏ దీవిలో విరిసిన పారిజాతమో
ఏ కవిలో మెరిసిన ప్రేమ గీతమో
నా మదిలో నీవై నిండిపోయేనే

అనే పాటను కన్నె వయసు అనే సినిమా కోసం రాశారు.ఈ పాటను వింటున్నంత సేపు ప్రేక్షకులు మైమరచిపోయి ఆస్వాదిస్తున్నారంటే,ఆ పాట గొప్పతనం ఏందో మనకు అర్థమవుతుంది.

మూగమనసులు సినిమాలోనూ అద్భుతమైనటువంటి పాటను మనకు అందించారు...

గోదారి గట్టుంది గట్టుమీద సెట్టుంది
సెట్టుకొమ్మన పిట్టుంది పిట్టమనసులో ఏముంది
ఒగరు ఒగరుగగా పొగరు ఉంది
పొగరు కి తగ్గ బిగ్ ఉంది
తీయ్య తీయ్యగా సాగసుంది

అని ప్రియురాలి మనసు లో ఉన్నటువంటి భావాన్ని పిట్టతో పోలుస్తూ అద్భుతంగా రాశారు.

నన్ను వదలి నీవు పోలేవులే
అది నిజములే
నీవు లేక తావు లేదు లే...
అది నిజములే..

అని మంచి మనసులు సినిమా కోసం రాయబడిన పాట ఇది.ఒకరిని విడిచి ఒకరు ఉండలేనటువంటి పరిస్థితిని, ప్రణయ సందర్భాన్ని ఈ పాటలో చాలా చక్కగా చిత్రించారు కవి దాశరధి.

నిషా లేని నాడు హుషార్ ఏమి లేదు
ఖుషి లేని వాడు మజా లేని లేదు.

అంటూ నవరాత్రి సినిమాలో జీవిత సత్యాన్ని బోధించారు. రక్తసంబంధం సినిమాలోనూ మమతల కోవెలను తలపిస్తూ ఓ పాట రాశారు.

ఇది రక్త సంబంధం
హృదయాలను కలిపేది కలకాలం నిలిచేది
నిజమైన జన్మ బంధం ఇదే రక్త సంబంధం

అంటూ సమాజంలో పాతుకుపోయినటువంటి రక్త సంబంధాల గురించి, ప్రేక్షకుల గుండెల్లో గుడి కట్టుకునేలా రాశారు.

అమరశిల్పి జక్కన్న సినిమాలో అందాల బొమ్మతో ఆటాడవా,మంచి మనిషి సినిమాలో ఓ హై గులాబీ బాలా అందాల ప్రేమమాల, దాగుడు మూతలు సినిమాలో గోరింక గూటికే చేరావు చిలక,ఆత్మ గౌరవం సినిమాలో ఒక పూలబాణం తగిలింది మదిలో తొలిప్రేమ దీపం వెలిగింది లే, పూలరంగడు సినిమాలో నీవు రావు నిదుర రాదు, రాము సినిమాలో రారా కృష్ణయ్య రారా కృష్ణయ్య, మాతృదేవోభవ సినిమాలో మనసే కోవెలగా మమతల

మల్లెలుగా, ఇద్దరమ్మాయిలు సినిమాలో పువ్వులో గువ్వలో వాగులో తీగలో, మనసు మాంగళ్యం సినిమాలో ఆవేశం రావాలి ఆవేదన కావాలి, దత్త పుత్రుడు సినిమాలో అందానికి అందానివై ఏనాటికి నా దానవై, గూడుపుఠాని సినిమాలో తనివి తీరలేదే నా మనసు నిండలేదే, తోటరాముడు సినిమాలో ఓ బంగరు రంగుల చిలుక పలకవే,పునర్జన్మ సినిమాలో దీపాలు వెలిగె పరదాలు తొలిగె,అమాయకురాలు సినిమాలో పాడెద నే నీ నామమే గోపాల మొదలైన సూపర్ హిట్ గేయాలు అయన కలం నుండి జాలువారి, తెలుగునాట అందరి నోళ్లలో నానుతున్నాయి.

ఇలా దాశరధి అందించిన అనేక పాటలు సినీ రంగంలో అజరామరమైన నిలిచాయి.ఆయన రాసిన ప్రతి పాటలోనూ తనదైన ముద్రను,తెలంగాణ భాష తత్వాన్ని చూపించారు.అలాంటి సినీ గేయ రచయితకు మనందరం మనస్ఫూర్తిగా నివాళులర్పిద్దాం.

ఉపకరించిన పుస్తకాలు :

1. తెలుగు సాహిత్య చరిత్ర-డా.ద్వానాశాస్రి
2. తెలంగాణ సిపి గేయ వైభవం-డా.కందికొండ
3. దాశరధి సినిమా పాటలు-సంపా.ప్రభాకర్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దక్షిణ భారతీయ భాషలలో తొలి సాంఘిక నవల - శ్రీరంగరాజు చరిత్ర

- ఎం. శంకర్, పి.జి.టి తెలుగు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం, ఎల్లారెడ్డి, కామారెడ్డి జిల్లా.

భారతీయ సాహిత్యంలో నవల ప్రక్రియకిప్రత్యేకమైన స్థానం ఉంది. ప్రాచీన పద్య సాహిత్యం ఆధునికత సంతరించుకున్న సందర్భంలోవెలువడిన తొలి ప్రక్రియ నవల.పాశ్చాత్య సాహిత్య ప్రభావంతోభారతీయ సాహిత్యంలో నవల ఆవిర్భవించింది. నవల నిర్మాణం పాశ్చాత్యం కానీనవలలో ఉండే కథ, కథా వస్తువు భారతీయులకు కొత్త కాదు. ప్రక్రియపరంగా నవల భారతీయ సాహిత్యంలో ఎలా ప్రవేశించింది?ఏసామాజిక పరిస్థితుల మధ్య భారతీయ సాహిత్యంలో నవల ఆవిర్భవించింది? భారతీయ భాషలలో తొలి నవల ఏది?వంటి అంశాలు భారతీయ నవల భూమికను పట్టిస్తాయి. భారతీయ భాషల మధ్య విస్తృత స్థాయి తులనాత్మక పరిశోధన జరిగిన సందర్భంలో మాత్రమే ఈ ప్రశ్నలకి సమాధానం లభించడానికి అస్కారం ఉంటుంది. భారతీయ భాషల సాహిత్య రచనల మధ్య తులనాత్మకపరిశోధన విస్తృతస్థాయి పరిశోధనాంశం.దక్షిణ భారతీయ భాషలకు పరిమితమైతొలి సాంఘిక నవలతెలుగు ప్రాంతం నుంచి వచ్చినదని నిరూపించడం ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశం.

మలయాళ-తొలి సాంఘిక నవల :

మలయాళ సాహిత్యంలో నవల 19వ శతాబ్దంలో ఆవిర్భవించింది. మలయాళ తొలి సాంఘిక నవల ఇందులేఖ. ఇందులేఖ నవల 1889లో వెలువడింది. ఓ.చందుమీన్గారు ఇందులేఖ నవలని రచించారు. 19 వ శతాబ్దంనాటి మలయాళ ప్రాంత సామాజిక పరిస్థితుల భూమికగా ఇందులేఖ నవల వెలువడింది. మలయాళ ప్రాంతంలో 19వ శతాబ్దం నాటి నంబూద్రి, నాయర్కు లాల మధ్య ఉన్న గొడవ ఇందులేఖ నవలలోని ప్రధాన ఇతివృత్తం. ఇందులేఖ నవల ఆవిర్భావానికి విస్తృతస్థాయి సాహిత్య నేపధ్యం ఉంది.

1880 తరువత ఐదు దశాబ్దాల కాలాన్ని మలయాళ సాహిత్యంలో పునరుజ్జీవన కాలంగా అభివర్ణిస్తారు.ఈ కాలంలో మలయాళ సాహిత్యంలో ప్రముఖగద్య రచనలు వెలువడ్డాయి. ''బ్రాహ్మపురాణం, దూతవాక్యం, అంబరీషోపాఖ్యానం, దేవీ మహాత్మ్యం, భాగవత గద్యం వంటి పురాణ కథలు, క్రియదీపిక, యంత్రాంగం శూర్పణగం వంటిరచనలు.'' (వెంకటేశ్వర శాస్త్రి, జొన్నలగడ్డ. 1968: 55).1880లోవచ్చిన గద్య రచనలకి కొన్ని ఉదాహరణలు.

పాశ్చాత్య సాహిత్య ప్రభావం వలన 19వ శతాబ్దంలో నవల, కథానిక, జీవిత చరిత్ర, వ్యాసం, ఎలిజీ, వంటి ప్రక్రియలు మలయాళ సాహిత్యానికి పరిచయం అయ్యాయి. నూతన సాహిత్య విప్లవాలు కూడా ఈ కాలంలో విలసిల్లాయి. ఆంగ్ల సాహిత్యం మలయాళ రచయితలకుచేరువైంది.వృత్తి రీత్యా న్యాయవాది ఆయన చందు మీనన్ గారిని ఆంగ్ల సాహిత్యంవిశేషంగా ఆకర్షించింది. చందుమీనన్ గారికి ఇంగ్లీషు నవలలపై అభిమానం ఏర్పడింది. అతని భార్యకి ఆ నవలలలోని కథలంటే ఇష్టం. ఆమెకి ఇంగ్లీషు రాదు. తన భాషలో ఆ కథలని చెప్పించుకోవడానికి పట్టుపట్టేది. చందుమీనన్ గారు మలయాళంలో దాదాపుగా అర్థం పోసిగే విధంగా చెప్పడానికి ప్రయత్నించేవారు. ఈ ప్రక్రియ మలయాళంలో ఇందులేఖ నవల ఆవిర్భావానికి కారణం అయ్యింది. ఇందులేఖ నవల మలయాళ సాహిత్యంలో నూతన శకాన్ని ప్రారంభించింది. చందుమీనన్ గారు ఆంగ్ల నవల నిర్మాణాన్ని అనుసరించి స్థానిక వస్తువును ఎన్ను

కున్నప్పుడు స్థానికులు నవలకి దగ్గరవుతారని అభి ప్రాయపడ్డారు. తన చుట్టూ ఉన్న సమాజంలోని సాంఘిక, సాంస్కృతిక పరిస్థితుల్ని గమనించారు. బాధాకరమైన అధోగతి నంబూద్రి, నాయర్ కులాలలో కనిపించింది. నాయర్ మహిళను నంబుద్రివారు ఆట వస్తువుగా చూసేవారు. అంతేకాక సంప్రదాయ నాయర్ కుటుంబా లలో తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెలను అలాగే చూసేవారు. నంబూద్రిలు, నాయర్ మహిళను వివాహ మాడిన తరువాత భర్తలుగా బాధ్యతలు నిర్వహించే వారు కాదు. పితృస్వామ్య విధానం వారి బాధ్యతా రాహిత్యానికి అండగా నిలిచింది. చందుమీనన్ ఈ వ్యత్యాసాన్ని ఎత్తి చూపాలనుకున్నారు. నాయర్ కులానికి కూడా సమాన స్థాయి కావాలని ఆకాంక్షించారు. స్త్రీకి పురుషులతో సమానమైన విద్య, ఉద్యోగ అవకాశాలు ఉండాలని ఆకాంక్షించారు. ఆంగ్ల విద్య వల్ల నూతన తరం శక్తి వంతంగా తయారవుతుందని గట్టిగా నమ్మారు.సాంఘిక వాస్తవ పరిస్థితిని కథావస్తువుగా గ్రహించి మలయాళ తొలి సాంఘిక నవల ఇందులేఖని(1899)రచించారు.

తమిళ - తొలి సాంఘిక నవల :

తమిళంలో నవల పంతొమ్మిదవ శతాబ్దంలో ఆవిర్భ వించింది. పంతొమ్మిదవ శతాబ్దానికి పూర్వం తమిళంలో గద్య రచనలు ఉన్నా 'నవల' లక్షణాలతో కూడిన రచనలు మాత్రం పంతొమ్మిదవ శతాబ్దంలో వచ్చాయి. "పంతొమ్మిదో శతాబ్దంలో తమిళంలో వచన రచనలని ప్రోత్సహించే ఉద్దేశంతో దినవర్తమాని (1856), జనవినోదిని (1870), వివేక చింతామణి, స్వదేశీ మిత్ర (1882), మధురైలో 'శెందమిళ్' వంటి పత్రికలు ఆవిర్భ వించాయి. ఈ కాలంలోనే తీరుచ్చిటం బలదేశకర్, కంబ రామాయణంను, రామాయణ ఉత్తరకాండను వచనంలో రచించారు. వీరస్వామి చిట్టియర్ వినోద రసమంజరి అనే వచన రచనని రచించడంతో పాటుగా కంబర్, కాళిదాసర్, పుగళేంది, ఒట్టక్కూత్తర్ మొదలైన కవీశ్వరుల రచనలను వచనంలో అనువదించారు". (వరదరాజన్, ము.1982: 269). ఈ అంశాలు తమిళసాహిత్యంలో నవల ఆవిర్భావానికి సాహిత్య భూమికని ఏర్పరచాయి.'పాదర్ బెస్చి' 1822లో 'పరమార్థ గురు కథై' అనే గద్య రచన రచించారు. తండవరణ్య ముదలియార్‌గారు 'పంచతంత్ర కథై' (1826), 'యుసుఫ్ కట్టుకథైకల్' (1813), 'మదన్ కామరాజ కథై' (1855), వంటి గద్య రచనలు రచించారు. ఈ రచనలు ప్రతాప ముదలియార్ చరిత్ర కన్నా పూర్వం గద్యరూపంలో తమిళంలో వెలువడ్డాయి. ఈ రచనలు తమిళంలో 'నవల' ఆవిర్భావానికి నాంది వాక్యంగా పనిచేశాయి. ఆ తరువాత తమిళ తొలి సాంఘిక నవల ప్రతాప ముదలియార్ చరిత్ర(1879) వెలువడింది. వేదనాయగం పిళ్ళై రచించిన 'ప్రతాపముదలియార్ చరిత్ర' నవల ద్వారా తమిళ నవలా ప్రస్థానం మొదలైంది. ఇది తమిళ తొలి సాంఘిక నవల.

కన్నడ - తొలిసాంఘిక నవల :

కన్నడ భాషలో నవలని కాదంబరి అనడం పరిపాటి. కాదంబరి కన్నడ సాహిత్యానికి ఆంగ్ల సాహిత్యం వల్ల పరిచయం అయ్యింది.వచన రూపంలో నవల కన్నడలో 19వ శతాబ్దంలో ఆవిర్భవించింది. నవల ఆవిర్భావానికి పూర్వం గద్య రచనలు కన్నడలో వెలువడ్డాయి.హల్మడి శాసనంలోని గద్యం ప్రాచీన కన్నడ గద్యానికి ఒక ఉదాహరణ. "వడ్డారాధన (920) కన్నడలో ప్రచురితమైన తొలి గద్యకృతి. శివకోటాచార్య రచించిన ఈ గద్య కృతిలో పంతొమ్మిది కథలు కలవు. ఆ తరువాత చావుండరాయ (970) రచించిన 'తిషష్టి లక్షణ' కన్నడలో లభించిన రెండవ గద్య గ్రంథం. ఇందులో గద్యం వడ్డారాధన కన్నా ప్రౌఢంగా ఉండి అరవై మూడు మంది జైన కవుల చరిత్ర వివరించబడింది. తరువాత పంప, జన్న, షడాక్షరి, రుద్రభట్ట, దుర్గసింహ రచనలలో గద్యం కనిపిస్తుంది." (శివరాయ, తు.సు. 2014: 203-205). ఈ గద్య రచనల భూమికగా నవల అని చెప్పుకోదగ్గ మూడు రచనలు కన్నడ సాహిత్యంలో వచ్చాయి అవి యాదవ కవి రచించిన కళావతి పరిణయ (1815), ముమ్మడి కృష్ణరాజ

ఒడయారచించిన సొగంధికా ప్రణయ(1821), కెంపు నారాయణ రచించిన ముద్రా మంజూష (1823). ఈ మూడు రచనలను ఆధునిక నవలకి దగ్గరగా వెలువడిన వచన రచనలుగా కన్నడ విమర్శకులు గుర్తిస్తున్నారు. ఈ రచనల భూమికగా 19వ శతాబ్దం నాటి సామాజిక అంశాల నేపథ్యంగా 1899లో గల్వాడి వెంకట్రావు గారు కన్నడలో 'ఇందిరాబాయి'నవలను రచించారు. ఈ నవలకి ముందు అనువాదాలు, పౌరాణిక ఇతివృత్తాలు కల నవలలు వచ్చాయి. ఇందిరాబాయి తొలి కన్నడ సామాజిక కాదంబరి అని కన్నడ విమర్శకులు గుర్తిస్తున్నారు.

తెలుగు తొలి - సాంఘిక నవల :

తెలుగులో నవల సాహిత్యం 19వ శతాబ్దంలో వెలువడింది. 'కంబుకంధరచరిత్ర' (1866), 'కామరూపకథ' (1866) నవలల తరువాత 1867లో కొక్కొండ వెంకటరత్నం పంతులు రచించిన 'మహాశ్వేత' నవల వెలువడింది. మహాశ్వేత నవల తరువాత 1872లో శ్రీ నరహరి గోపాలకృష్ణమ సెట్టి గారు రచించిన 'శ్రీరంగరాజు చరిత్ర', 1878లో కందుకూరి వీరేశలింగం పంతులు గారు రచించిన'రాజశేఖరచరిత్ర' నవలలు వెలువడ్డాయి.ఈ నవలల్లో తొలి తెలుగు నవల ఏది అన్న విషయంలో వాదవివాదాలు జరిగాయి.కంబుకంధరచరిత్ర, కామరూప కథ, మహాశ్వేత నవలలు నేటికీ అలభ్య రచనలు. శ్రీరంగరాజు చరిత్ర, రాజశేఖర చరిత్ర నవలల్లో తొలి తెలుగు సాంఘిక నవల ఏది అన్న విషయం వివాదం ఉంది. శ్రీరంగరాజుచరిత్ర(1872) నవల వెలువడిన తరువాత ఆరు సంవత్సరాలకు కందుకూరి వీరేశలింగం పంతులు గారి రాజశేఖరచరిత్ర(1878) నవల వెలువడింది. ఈ రెండు నవలల్లో సాంఘిక అంశాల ప్రస్తావన ఉంది. కాల ప్రాతిపదికగా చూసినపుడు శ్రీరంగరాజు చరిత్ర తొలి సాంఘిక నవల అవుతుంది. కాని ఇందులో చర్చకి వచ్చిన సాంఘిక అంశాలు రాజశేఖర చరిత్రతో పోల్చుకుంటే తక్కువ. సాంఘిక అంశాల ప్రస్తావన తక్కువగా ఉన్నంత మాత్రాన శ్రీరంగరాజుచరిత్ర నవలను సాంఘిక నవల కాదు అనలేం. ఆరు సంవత్సరాల తేడాతో ఈ రెండు నవలలు వచ్చాయి. కర్నూలు ప్రాంతానికి చెందిన నరహరి గోపాలకృష్ణమ సెట్టి శ్రీరంగరాజుచరిత్ర రాయగా, రాజమండ్రి ప్రాంతానికి చెందిన కందుకూరి వారు రాజశేఖరచరిత్ర రచించారు. ఈ రెండింటిలో 'వర్ణ వ్యవస్థ - వ్యధ' కనిపిస్తుంది. శ్రీరంగరాజుచరిత్రలో లంబాడి ప్రజల ఆచార వ్యవహారాలు కనిపిస్తాయి. రాజశేఖర చరిత్రలో సమాజంలోని మూఢ నమ్మకాల చిత్రణ కనిపిస్తుంది. కాల ప్రాతిపదికగా చూసినపుడు రంగరాజు చరిత్ర తొలి సాంఘిక నవల అవుతుంది.

ముగింపు :

తెలుగులో కాల ప్రాతిపదికగానరహరి గోపాలకృష్ణమ సెట్టిగారు రాసిన శ్రీరంగరాజు చరిత్ర (1872) తొలి సాంఘిక నవల అవుతుంది.గుల్వాడి వెంకట్రావుగారి ఇందిరాబాయి (1899) కన్నడలో నేడు తొలి సాంఘిక నవలగా గుర్తించ బడుతున్నది. గుల్వాడి వెంకట్రావుగారి ఇందిరాబాయి (1899) నవలకి పూర్వం కన్నడలో యాదవకవి 'కళావతిపరిణయ' (1815), ముమ్మడి కృష్ణరాజరు 'సౌఘందికాపరిణయ' (1829), కేంపు నారాయణ 'ముద్రామంజూశ' (1823) వంటి నవలలు వచ్చాయి. వీటిలో ముమ్మడి కృష్ణరాజరు రాసిన 'సౌఘందికా పరిణయ' గద్యకృతి కావడం, యాదవకవి రాసిన 'కళావతిపరిణయ' దండక ప్రక్రియలో గద్య లక్షణాలని కలిగి ఉండటం, కేంపునారాయణ రాసిన 'ముద్రామంజూశ' పురాణాన్ని పోలి ఉండటం వల్ల కన్నడ విమర్శకులు గుల్వాడి వెంకట్రావుగారు రాసిన ఇందిరా బాయి నవలని తొలి కన్నడ సామాజిక కాదాంబరిగా గుర్తిస్తున్నారు. తమిళంలో వేదనాయాగం పిళ్ళైగారు రచించిన 'ప్రతాప ముదిలియార్ చరిత్ర'(1879) నవలని తమిళ విమర్శకులు తొలి సాంఘిక నవలగా గుర్తిస్తున్నారు. ''1887లో అప్పునెడుంగడి రచించిన కుందలతతో మలయాళంలో నవలారచన ప్రారంభమైంది. ఈ ప్రథమ ప్రయోగం అంత విజయవంతం కాలేదు. ఇందులో

సంస్కృత పదాలతో కూడిన అలంకార యుక్త భాష వాడబడింది. ఇందులో సరైనా జీవితాదర్శం లేదు'' (పరమేశ్వారన్, నాయర్ పి. కె.1978: 129). 1889వ సంవత్సరంలో ఒ.చందుమినాన్ గారు సమగ్ర నవలా లక్షణాలతో బాసిల్లె తొలి సాంఘిక నవల 'ఇందులేఖ'ని రచించారు. మొత్తం మీద దక్షిణ భారతదేశంలో మొదట తెలుగు (శ్రీరంగరాజుచరిత్ర-1872), తరువాత తమిళం (ప్రతాపముదిలియార్ చరిత్ర-1879), తరువాత మలయాళం (ఇందులేఖ-1889), ఆతరువాత కన్నడ (ఇందిరాబాయి-1899) భాషలలో తొలి సాంఘిక నవలలు వచ్చాయి. కాల ప్రాతిపదికగా దక్షిణ భారతీయ భాషలలో వచ్చిన తొలి సాంఘిక నవలశ్రీరంగరాజుచరిత్ర(1872).

ఉపయుక్త గ్రంథ సూచి :

1. కుటుంబరావు, బి.వి. 1971. ఆంధ్రనవలా పరిణామము. హైదరాబాదు: గాయిత్రి ప్రచురణలు.
2. చెన్నకేశవ రెడ్డి, జి. (సం). 1999. విజ్ఞాన సర్వస్వం సంపుటం %--% 6. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం.
3. జయప్రకాశ్, ఎన్ (అ). 2008. ప్రతాపముదలియార్ చరిత్ర (వేదనాయగం పిళ్ళై), కుప్పం: ద్రావిడవిశ్వవిద్యాలయం.
4. జయప్రకాశ్, ఎస్ (అ). 2016. ఇందులేఖ (ఒ. చందుమీనన్), న్యూఢిల్లీ: నేషనల్ బుక్ ట్రస్ట్.
5. పరమేశ్వరన్ నాయర్, పి.కె. 1978. మలయాళ వ్మాయ చరిత్రము. న్యూఢిల్లీ: సాహిత్య అకాడమి.
6. ప్రతాపరెడ్డి, కాసుల. 2017. తెలంగాణ నవలా వికాసం. హైదరాబాదు: తెలంగాణ సాహిత్య అకాడమి.
7. ముగళి, శ్రీ.రం. 1978. కన్నడ సాహిత్య చరిత్ర. న్యూఢిల్లీ: సాహిత్య అకాడమి.
8. వరదరాజన్, ము. 1982. తమిళ వ్మాయ చరిత్రము. న్యూఢిల్లీ: కేంద్ర సాహిత్య అకాడమి.
9. వెంకటేశ్వర్లు, పంతంగి. 2014. తెలంగాణ తెలుగు నవల. వరంగల్: కాకతీయ విశ్వవిద్యాలయం.
10. వెంకటేశ్వర శాస్త్రి, జొన్నలగడ్డ. 1968. మలయాళ భాషా. హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్.
11. శివరాయ, తు.సు. 1887. కన్నడ సాహిత్య చరిత్ర. మైసూర్: ఉదయరవి ప్రింటర్స్.
12. శేషగిరిరావ్, ఎల్.ఎన్. 2013. హొసగన్నడ సాహిత్య చరిత్రే. బెంగళూరు: స్వప్నా బుక్ హౌస్.
13. George, K.M. 1984. Comparative Indian Literature. Kerala: Sahitya Academy, Trichur.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అనువాద విద్య : పరిభాష పరిచయం

– డా॥. ప్రత్తిపాటి మాధ్యు, జాతీయ అనువాద సమితి, భారతీయ భాషల కేంద్రీయ సంస్థ, మానవ వనరుల అభివృద్ధి శాఖ, ఉన్నత విద్యా విభాగం, భారత ప్రభుత్వం, మానస గంగోత్రి, మైసూరు.

కీలక పదాలు : పరిభాష, పరిభాష అధీకృత సంస్థ, ఆయా శాస్త్రాల పరిభాష పరిచయం, అనువాదం, అనువాదశాస్త్ర అధ్యయనాల పరిభాష.

ఇటీవలి సంవత్సరాలలో ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాల ఉపకరణాల అవసరం, వాడుక అధికంగా పెరగటం వలన దానితోపాటుగా ప్రపంచ వ్యాప్తంగా అనువాద ప్రాముఖ్యత కూడా పెరిగింది. కొన్ని రంగాలలో క్రమం తప్పకుండా వ్యవహరించే క్రియాశీలక కార్య క్రమంగానూ మరికొన్ని రంగాలలో ఇది నిత్య వ్యాపకంగా మారింది. అయితే దీని అవశ్యకత కళాశాలలకు ఎక్కువగా ఉన్నట్లు క్షేత్రపరిశీలన ద్వారా తెలిసింది. కళాశాలలో పనిచేసే అధ్యాపకులు తెలుగు, ఇంగ్లీషు ఈ రెండు మాధ్యమ విద్యార్థులతో వ్యవహరించటంలో అనేక ఇబ్బందులు గురవుతున్నవాస్తవం మరింత బలంగా నిరూపించబడింది. ఈ నేపథ్యంలో ఆయా పాఠ్య విషయాలలోని గుండె వంటి పరిభాషను అనువాదం చేసుకొని దానిని ప్రస్తుత, భావి అధ్యాపకులకూ విద్యార్థు లకు పరిభాష చాలా సహాయపడుతుంది. శాస్త్ర సాంకేతిక పరిభాష అధ్యాపకులకు తమ పనిలో సామర్థ్యాన్ని పెంచి, సహాయ పడుతుంది. సాహిత్య, సాహిత్యేతర శాస్త్ర, సాంకేతిక రంగాల పరిభాషను అందుబాటులో ఉంచి, దాటితో పాటుగా తాజాగా విఫణిలోకి వస్తున్న సరికొత్త అనువాద సాధనాలను ఉపయోగించే కౌశలాలను, సామర్థ్యాన్నీ విద్యార్థులకు పెంచటం చాలా అవసరం.దీని విషయంలోనూ పరిభాష తనదైన పాత్రను నిర్వహిస్తుంది. విద్యార్థులను అభ్యాసంలో నిమగ్నం చేయడానికి వినూత్న పద్ధతులలో భావన ఆధారిత విద్య వైపు నూతన విద్యావిధానం మొగ్గు చూపుతున్న పరిణామాలలో ద్విభాషలలో పరిభాష పదకోశాలు ఒక తప్పనిసరి విద్యయిక అంశం, వీటి ద్వారా విద్యార్థులు వారు నేర్చుకుంటున్న విషయం(సబ్జెక్టు)లో ఆసక్తిని పెంపొం దించుకొని, నైపుణ్యాన్ని సాధించి, ఆయారంగాలలో అభివృద్ధి చెందటానికి మార్గం సుగమంచేసుకుంటారు. బోధన, అధ్యయన రంగాలలోనూ అభ్యసిస్తున్న విషయా(సబ్జెక్టు)లలో పరిభాష కీలకం.

జర్నలిజం, ప్రసారమాధ్యమాలు, సమాచార సాంకేతిక రంగాల వంటి వాటిలో కూడా అనువాదానికి ఈ పరిభాష ఎంతో ఉపయోగపడటం మాత్రమే కాకుండా, వారి వృత్తిపరమైన ఉపాధికి కూడా ఇది అతి ముఖ్యమైన సాధనం.

పరిభాష తయారీకి భారతదేశంలో అధీకృత సంస్థ ఏది? ఎక్కడ ఉంది?

ఈ సంస్థ పేరు "కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ"(సి.ఎస్.టి. టి.), దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. దీనిని అన్ని భారతీయ భాషలలో సాంకేతిక పరిభాషను రూపొందించే లక్ష్యంతో ఏప్రిల్ 27, 1960 నాటి రాష్ట్రపతి ఉత్తర్వును అనుసరించి అక్టోబర్ 01, 1961న కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ స్థాపించబడింది. ఈ విషయంలో ఒక కమిటీ చేసిన సిఫార్సులను అనుసరించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 344లోని క్లాజ్ (4) ప్రకారం కమీషన్ ఏర్పాటు చేయబడింది. ఈ కమీషన్ ప్రధాన విధి ప్రామాణిక పరిభాషను లేదా పారిభాషిక పదజాలాన్ని రూపొందిం చడం, దాని వినియోగాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం, దానిని పంపిణీ చేయడం.. హిందీలోపాటుగా భారతీయ భాషలలో శాస్త్రీయ, సాంకేతిక పరిభాష తయారీకి ఈ

కమీషన్ రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, ప్రాంతీయ పాఠ్య పుస్తక ప్రచురణ బోర్డులు ఇంకా ఆయా రాష్ట్రాల అకాడమీల సహకారాన్ని తీసుకుంటుంది

సి.ఎస్. టి.. టి. నేతృత్వంలో భారతీయ భాషలలో పరిభాషను సృష్టించి దానిని అందుబాటులోనికి తీసుకొని రావడానికి కొన్ని సంస్థలు సహాయకంగా పనిచేస్తున్నాయి.: అవి - తెలుగుభాషకు తెలుగు అకాడమీ, హైదరాబాద్, కన్నడభాషకు - బెంగళూరు యూనివర్సిటీ, మైసూరు యూనివర్సిటీ, వ్యవసాయ యూనివర్సిటీ. తమిళభాషకు - తమిళనాడు స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, చెన్నై, మలయాళ భాషకు - కేరళ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్, తిరువనంతపురం, ఒడియా భాషకు- ఒడిషా స్టేట్ బ్యూరో ఫర్ టెక్ట్ బుక్ ప్రిపరేషన్ అండ్ ప్రొడక్షన్, భువనేశ్వర్., బెంగాలీ భాషకు -వెస్ట్ బెంగాల్ స్టేట్ టెక్ట్ బుక్ బోర్డ్, కోల్‌కతా., అస్సామీ భాషకు - గౌహతి యూనివర్సిటీ, తేజ్‌పూర్ యూనివర్సిటీ, గుజరాతీ - యూనివర్సిటీ టెక్ట్‌బుక్ ప్రొడక్షన్ బోర్డ్, అహ్మదాబాద్, పంజాబీ భాషకు - పంజాబ్ స్టేట్ యూనివర్శిటీ టెక్ట్ బుక్ బోర్డ్, చండీగఢ్, ఉర్దూభాషకు - నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఉర్దూ లాంగ్వేజ్, న్యూఢిల్లీ వంటివి.

ఈ సి.ఎస్.టి. టి. కార్యశాలలు, సదస్సులు, గోష్ఠులు, సమ్మేళనాలు, చర్చావేదికలు, వివిధ శిక్షణా శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది. హిందీతో పాటుగా ఇతర భారతీయ భాషల ప్రామాణిక పరిభాష (పారిభాషిక పదజాలం) ప్రజలలో వినియోగాన్ని పెంచడానికి కృషిచేస్తుంది. ఈ పరిభాష తయారీకి కొన్ని నిబంధనలు పెట్టుకొని తద్వారా వాటి ఉత్పాదనను కొనసాగిస్తున్నారు.. వీటిలో అధిక శాతం అనువాదకులు చేయవలసినవీ చేయకూడని నియమాలు ఉన్నాయి.

పరిభాష అనేది ప్రత్యేక అర్థంలో ఉపయోగించే పదజాలం. ప్రతి సబ్జెక్టులోనూ తనదైన పరిభాష ఉంటుంది. ఈ పరిభాష ఒక పదమైనా కావచ్చు లేదా పద బంధమైనా కావచ్చు. ఒక ప్రయోజనాన్ని ఆశించి ఆయా పదాలనుగానీ పదబంధాలనుగాని ప్రత్యేక అర్థంలో ప్రయోగించటం జరుగుతుంది. ఈ పరిభాషను గుర్తించటానికి మచ్చుకి కొన్ని సబ్జెక్టుల పరిభాషతోపాటుగా దాని అనువాదాన్నికూడా ఈ కింద ఇవ్వటం జరిగింది.

Terms in various Discipline

బైబిలు పరిభాష :

Alpha = ఆల్ఫా (ఆరంభం)
Amen = ఆమేన్ (ఆ విధంగానే కలుగును గాక)
Angel = దేవదూత
Apostle = అపొస్తలుడు
Baptizm = బాప్టిజం, జ్ఞానస్నానం
Cherub = కెరూబు (దేవదూత)
Crucify = సిలువ వేయు
El-Elohe-Israel = ఎల్-ఎలోహె-ఇజ్రాయేల్ (ఇశ్రాయేలు దేవుడేదేవుడు)
Gospel = సువార్త
Jehovah = యెహోవా (దేవుడు, ప్రభువు, రక్షకుడు)
Jesus = యేసు (రక్షకుడు)
Manna = మన్నా (అద్భుత ఆహారం)
Omega = ఒమేగా (అంతం)
Rabboni = రబ్బోని (బోధకుడు)
Sabbath day= సబ్బాత్ (విశ్రాంతి దినం)
Yah = యాహ్ (యెహోవా)

విద్య పరిభాష :

Ability test = సామర్థ్య పరీక్ష
Academic efficiency= విద్యా సామర్థ్యం
Academic year = విద్యా సంవత్సరం
Acquisition of knowledge = జ్ఞాన సముపార్జన
Active learning = క్రియాశీల అభ్యాసం

Actual class limit = వాస్తవ తరగతి పరిమితి
Adjusted behaviour = సర్దుబాటు ప్రవర్తన
Adolescent behaviour = కౌమార ప్రవర్తన
Adult education council = వయోజన విద్యామండలి
Adult literacy =వయోజన అక్షరాస్యత
Advanced course = అధునాతన కోర్సు
Aims of primary education = ప్రాథమిక విద్య లక్ష్యాలు

రాజనీతి శాస్త్ర పరిభాష :

Abolition of Zamindari System = జమీందారీ వ్యవస్థ నిర్మూలన
Absolute majority = పూర్తి ఆధిక్యత
Absolute power = పూర్తి అధికారం
Abuse of power = అధికార దుర్వినియోగం
Act of Settlement = ఒప్పంద చర్య
Active politics = క్రియాశీల రాజకీయాలు
Actual sovereignty= అసలు సార్వభౌమాధికారం
Air operations = వైమానిక చర్యలు
Allied nations = మిత్ర దేశాలు
Allotment of seats= సీట్ల కేటాయింపు
Amendment act = సవరణ చట్టం
Assigned forces = లక్ష్యసాధన దళాలు

భౌతికశాస్త్ర పరిభాష :

Acceleratio = త్వరణం
Amplitude = ధ్వనితరంగ విస్తృతి
Force = శక్తి
Friction = రాపిడి
Galaxy = నక్షత్రవీధి
Gravity = గురుత్వాకర్షణ
Nuclear fission = పరమాణు విచ్ఛిత్తి
Pressure = పీడనం
Rays = కిరణాలు
Velocity = వేగం
Weight = భారం
Work = పని

న్యాయ పరిభాష :

Abortive trial = తీర్పు ఇవ్వకముందే వదలిన కేసు
Administration of Justice = న్యాయ పరిపాలన
Advocate = న్యాయవాది
After Sight = దాఖలైన తర్వాత
Aid and Advise = సలహా, సహాయాలు
Alienation of Land = స్థిరాస్తిని మరొకరి పేర బదిలీ చేయడం
Alimony suit = మనోవర్తి దావా
Case = వ్యాజ్యం
Claint = కక్షిదారు
Judge = న్యాయాధిపతి, జడ్జి
Judgement = తీర్పు
Petitioner = ఫిర్యాది

భాషాశాస్త్ర పరిభాష :

Comparative = తులనాత్మక భాషాశాస్త్రం
Language = భాష
Linguistics = భాషాశాస్త్రం
Morphology = పదనిర్మాణ శాస్త్రం
Multilingualism = బహుభాషావాదం
Phonetics = ధ్వనిశాస్త్రం
Phonology = వర్ణనిర్మాణ శాస్త్రం
Semantics = శబ్దార్థ శాస్త్రం
Syntax = వాక్యనిర్మాణం
Transformational Grammar = పరివర్తన వ్యాకరణం
Word Order = పదక్రమం

Word Phrase = పదబంధం
Zero morpheme = శూన్య పదాంశం

పైన ఉన్న పరిభాష బైబిల్, విద్య, రాజనీతి శాస్త్రం భౌతిక శాస్త్రం, న్యాయ శాస్త్రం, భాషాశాస్త్రాలకు సంబంధించినదని గ్రహించాం. అనువాద పరిభాషను సుస్పష్టం చేయడం అధ్యాపకులకు, విద్యార్థులకు ఖచ్చితంగా సహాయం పడుతుంది. ఈ పరిభాష విభిన్న శాస్త్రాలలో భాగంగా ఉండటం ఇక్కడ గమనించవచ్చు ఉదాహరణకు ఏజెంట్ (Agent), మేటర్(Matter), కేస్ (Case), ఇష్యూ (Issue) వంటివి. ఈ పరిభాషకు ఉదాహరణతో కూడిన విశ్లేషణ ఇవ్వవలసిన అవసరం కూడా ఉంది. అనువాదకులకూ అనువాద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే అనువాదం, అనువాద అధ్యయన శాస్త్రాలకు చెందిన కొంత పరిభాషను కింద ఇవ్వటం జరిగింది.

అనువాదం, అనువాదశాస్త్ర అధ్యనాలు - పరిభాష:

Abridged Translation = సంక్షిప్త అనువాదం
Absolute Translation = సంపూర్ణ అనువాదం
Abstract Translation = సంక్షేప అనువాదం
Abusive Translation = దుర్వినియోగ అనువాదం
Adaptation = అనుసరణ
Adequacy = సరిపోవటం
Adjustment = సర్దుబాటు
Administrative Translation = పరిపాలన అనువాదం
Audio Translation = శ్రవణ అనువాదం, ఆడియో అనువాదం
Audiovisual translation = దృశ్య శ్రవణ అనువాదం ఆడియోవిజువల్ అనువాదం
Authoritative translation = అధీకృత అనువాదం
Auto-translation = స్వీయ అనువాదం
Back-translation = పునరనువాదం, పునఃఅనువాదం
Bible translation = బైబిల్ అనువాదం
Biblical translation= బైబిల్ అనువాదం
Bitext = ద్విపాఠ్యం లేదా ద్వివాచకం. మూల, లక్ష్య భాషా పాఠ్యాలు రెండింటితో కూడినది. దీనిని విలీన పాఠ్యం అని కూడా అనవచ్చు.
Borrowing = ఆదానం
Business Translation = వ్యాపార అనువాదం
Certified Translation = ధ్రువీకృత అనువాదం
Christian scriptures = క్రైస్తవ గ్రంథాలు
Chunk = ముక్క. భాగం. ఇది ఉపశీర్షికలకు చెందినది.
Classical texts = ప్రాచీనశాస్త్రీయ గ్రంథాలు, శ్రేష్ఠమైన గ్రంథాలు, ప్రామాణిక గ్రంథాలు
Collaborative translation = సహకార అనువాదం
Commercial Translation = వాణిజ్య అనువాదం
Communicative Translation = వర్తమాన అనువాదం, భావప్రసార అనువాదం
Community interpretation = సంఘ వ్యాఖ్యానం, సంఘ వివరణ
Comparative Literature = తులనాత్మక సాహిత్యం

Compensation = పరిహారం. ఇది ముఖ్యంగా సంస్కృతికి చెందినది.
Computer-aided translation = కంప్యూటర్ సహాయంతో అనువాదం
Computer-Assisted Translation = కంప్యూటర్ సహాయక అనువాదం
Concept = భావన
Conference interpreting = సమావేశ వ్యాఖ్యానం
Connotation = సూచ్యం
Consecutive interpretation = క్రమానుగత వ్యాఖ్యానం
Contextual knowledge = సందర్భోచిత జ్ఞానం
Court interpretation = న్యాయస్థాన వ్యాఖ్యానం, న్యాయస్థానవివరణ
Creative translation = సృజనాత్మక అనువాదం
Cultural equivalent = సాంస్కృతిక సమానార్థకం
Cultural theory = సాంస్కృతిక సిద్ధాంతం
Cultural Turn = సాంస్కృతిక మలుపు
Decision-making = నిర్ణయం తీసుకోవడం. ఇది సమానార్థక పద ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడం
Descriptive equivalent = వివరణాత్మక సమానార్థకం
Descriptive Translation Studies = వివరణాత్మక అనువాద శాస్త్ర అధ్యయనాలు
Documentary translation = డాక్యుమెంటరీ అనువాదం
Domesticating = దేశీయీకరించడం
Drama translation = నాటక అనువాదం
Dubbing = అనుకరణ
Dynamic Equivalence = గతిశీల సమానార్థం
Economic Translation = ఆర్థిక అనువాదం
Empirical studies = అనుభవాత్మక అధ్యయనాలు
Equivalent effect = సమాన ప్రభావం
Evaluation of translation = అనువాద మూల్యాంకనం
Eye-tracking = కళ్ళ కదలికల అనుసరణ, దృశ్యమాన ప్రదర్శన అనుసరణ
Faithful Translation = విశ్వాసనీయ అనువాదం
Faithfulness = విశ్వాస్యత, విశ్వాసనీయత
Feminist translation = స్త్రీవాద అనువాదం
Financial Translation = విత్త అనువాదం
Foreignization = విదేశీయీకరణ
Formal equivalence = శాబ్దిక సమానార్థకం, వాచ్య సమానార్థకం, రూపసమానార్థకం
Free translation = స్వేచ్ఛానువాదం
Gender translation = లింగ అనువాదం
Gist translation = సారాంశ అనువాదం
Gloss translation = భాషాంశ అనువాదం. లక్ష్య భాషలో వాచ్య, అర్థ పునరుత్పత్తి చేయడం దీని ప్రాథమిక ఉద్దేశ్యం.

Grammar - translation method = వ్యాకరణం-అనువాద పద్ధతి

Human Translation = మానవ అనువాదం

Idiomatic Translation = నుడికార అనువాదం

Indirect Translation = పరోక్ష అనువాదం

Inter language Translation = అంతర్ భాష అనువాదం

Inter Semiotic Translation = అంతర్ సంజ్ఞానువాదం

Interdisciplinary = అంతర్ శాస్త్ర

Interpretation = వ్యాఖ్యానం

Interpretive approach = వివరణాత్మక విధానం

Intertextuality = పాఠ్యాంతరత

Intralanguage translation = భాషాంతర అనువాదం(ఒకే భాషలోని వివిధ మాండలికాల మధ్య అనువాదం)

Juridical Translation = న్యాయ సంబంధ అనువాదం

Laws of Translation = అనువాద సూత్రాలు

Legal translation = చట్టపరమైన అనువాదం

Literal translation = పదానికి పదానువాదం

Literary theory = సాహిత్య సిద్ధాంతం

Literary translation = సాహిత్య అనువాదం

Loan Translation = ఆదాన అనువాదం

Localization = స్థానికీకరణ

Machine translation = యంత్ర అనువాదం

Manipulation of text = మూలగ్రంథానికి చేసిన మార్పులు, చేర్పులు

Marketing Translation = విపణి అనువాదం

Medical Translation = వైద్య అనువాదం

Modulation = దృక్పథ మార్పుతో అనువాదం, స్వరభేద అనువాదం

National identity = జాతీయ గుర్తింపు

Native language = మాతృభాష

Natural translation = సహజ అనువాదం

Norms of translation = అనువాద నియమాలు

Oblique translation = పరోక్ష అనువాదం

Official Translation = అధికారిక అనువాదం

Omission = వదిలివేయడం

Over translation = అధికఅనువాదం, మిగులు అనువాదం, అదనపు అనువాదం

Pedagogical translation = బోధనా శాస్త్ర అనువాదం

Political translation = రాజకీయ అనువాదం. ఇది అనువాద ప్రక్రియ సంబంధించినది

Polysystem Theory = బహుళ ప్రవర్తక సిద్ధాంతం ఇది ఒక సాహిత్య వ్యవస్థ ప్రవర్తనను దాని పరిణామాన్ని వివరించే సిద్ధాంతం

Pseudo-translations = నకిలీ అనువాదాలు
Reformation = సంస్కరణ
Relay interpreting = ప్రసారణ వ్యాఖ్యానం
Religious translation = మతపరమైన అనువాదం
Scientific translation = శాస్త్రీయ అనువాదం
Screen translation = స్క్రీన్ అనువాదం
Script Translation = లిపి అనువాదం, రాతప్రతి అనువాదం
Self-translation = స్వీయ అనువాదం
Semantic Translation = అర్థసంబంధ అనువాదం
Semiotics = సంకేతశాస్త్రం
Sight translation = దృశ్య అనువాదం
Simultaneous interpretation = ఏకకాలిక వ్యాఖ్యానం
Skopos theory = స్కోపోస్ సిద్ధాంతం, ప్రయోజన (అనువాద) సిద్ధాంతం, ప్రయోజనాను గుణంగా అనువాదంలో మార్పుచేయడం.
Social norms = సామాజిక నిబంధనలు
Sociology of translation = అనువాద సామాజిక శాస్త్రం
Source Language(SL) = మూల భాష
Source Text (ST) = మూల పాఠం
Standardization = ప్రమాణీకరణ
Style = శైలి
Subtitle Translation = ఉపశీర్షిక అనువాదం
Syntactic ambiguity = వాక్యనిర్మాణ సందిగ్ధత
Target audience = లక్ష్యభాష ప్రేక్షకులు
Target Language (TL) లక్ష్య భాష
Target Text (TT) లక్ష్య పాఠం
Technical translation = సాంకేతిక అనువాదం
Terminology = పరిభాష, ప్రత్యేక పదజాలం, పారిభాషిక పదజాలం.
Terminology management = పరిభాష నిర్వహణ
Terminology management = పరిభాష నిర్వహణ
Terminology management system = పరిభాష నిర్వహణ వ్యవస్థ
Terminology management system = పరిభాష నిర్వహణ వ్యవస్థ
Text types = మూలగ్రంథ రకాలు, మూల గ్రంథ వర్గాలు
Text typology = మూలగ్రంథ వర్గీకరణ
Textual Interpretation = మూలగ్రంథ వ్యాఖ్యానం, మూలగ్రంథ వివరణ
Transcreation = అనుసృజన
Transcription = ప్రతిలేఖనం
Transfer = బదిలీ
Translatability = అనువాద సామర్థ్యం
Translation = అనువాదం
Translation Criticism = అనువాద విమర్శ
Translation didactics = అనువాద ఉపదేశాలు
Translation errors = అనువాద తప్పులు

Translation Ethics = అనువాద నీతి
Translation history = అనువాద చరిత్ర
Translation mistakes = అనువాద పొరపాట్లు
Translation principle = అనువాద సూత్రం
Translation procedure = అనువాద పద్ధతి, అనువాద విధానం
Translation process = అనువాద ప్రక్రియ
Translation Quality Assessment = అనువాద నాణ్యత అంచనా
Translation rule = అనువాద నియమం
Translation strategy = అనువాద వ్యూహం
Translation Studies అనువాద అధ్యయనాలు(/ అనువాదశాస్త్ర అధ్యయనాలు)
Translation technology = అనువాద సాంకేతికత
Translation tool = అనువాద ఉపకరణం
Translation tools = అనువాద సాధనాలు
Translationese = అనువాదంలో భాషా వినియోగ ప్రత్యేకతలు
Transliteration = లిప్యంతరీకరణ
Transposition = వ్యాకరణాంశ మార్పుతో అనువాదం
Turns of Translation = అనువాదం మలుపులు. అనువాదశాస్త్ర అధ్యయనాలకు సంబంధించినది.
Under-translation = న్యూన అనువాదం, తక్కువ అనువాదం
Untranslatability = అనువాదంచేయలేని
Version = పాఠాంతర అనువాదం
Voiceover = నేపథ్య (కథన) స్వరం
Word-for-word translation = పదానికి పద అనువాదం
ZERO TRANSLATION = శూన్య అనువాదం : మూలభాష పదానికి లక్ష్య భాషలో సమానమైన పదం లేనప్పుడు మూలభాష పదాన్నే ఉపయోగించటం లేదా వదిలివేయటం.

ముగింపు :

అనువాదం, అనువాదశాస్త్ర అధ్యనాల పరిభాషలో కొంత మాత్రమే పైన పరిచయాత్మకంగా అందించటం జరిగింది. దీనిద్వారా అనువాదకులు, అనువాదశాస్త్ర అభ్యాసకులు తేలికగా ఆయా శాస్త్రాల "పరిభాష" ను గుర్తించగలగటం, వాటిపై దృష్టి కేంద్రీకరించి మరింత లోతుగా అధ్యయనం చేసి ఒక స్పష్టమైన అవగాహన పొంది, సరైన అనువాదాలను అందించగలుగుతారు.

ఉపయుక్త గ్రంథాలు :

1. Baker, Mona. In Other Words: Course book on Translation, New York and London: Routledge, 1992. Print.
2. Baker, Mona. ed. Routledge Encyclopedia of Translation Studies, New York and London: Routledge, 2001. Print.
3. Bassnet, Susan. Translation, History, and Culture, Pinter Publisher, 1990. Print.

4. Byrne, Jody. Scientific and Technical Translation Explained: A Nuts and Bolts Guide for Beginners, St.Jerome Publishing, 2012. Print.
5. Giuseppe Palumbo. Key Terms in Translation Studies, London: Continuum International Publishing Group, 2009. Print.
6. Hatim, Basil, Munday, Jeremy. Translation An advanced resource book, Routledge: London and New York, 2004
7. http://cstt.education.gov.in/
8. Mark Shuttleworth and Moira Cowie. Dictionary of Translation Studies, London: Routledge, 1997.Print.
9. Nida, Eugene A and Charles R. Taber. The Theory and Practice of Translation, Brill Academic Pub, 2003. Print.
10. Nida, Eugene A. Toward a Science of Translating, Leiden: Brill, 1964.Print.
11. Samuelsson-Brown, Geoffrey. A Practical Guide for Translators, Aston: Multilingual Matters LTD,1998. Print.
12. Venuti, Lawrence, ed. The Translation Studies Reader, London: Routledge, 2004.Print.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భాషాశాస్త్రంలోని మౌలిక సిద్ధాంతాలు – వాక్యవిజ్ఞానం : ఒక అధ్యయనం

– డా॥. యం. ప్రసాద్ నాయక్, సహాయ ఆచార్యులు, భాష అధ్యయన శాఖ, లింగ్విస్టిక్స్,
ద్రావిడ విశ్వవిద్యాలయంల, కుప్పం.

భాషను అభివర్ణించే శాస్త్రాన్ని "భాషాశాస్త్రం" అంటారు. 'భాష్యతే ఇతి భాషా' అనేది భాషాశబ్దం వ్యుత్పత్తి. భాషించబడేది భాష. 'భాష్' అంటే వ్యక్తమయ్యే వాక్కు అని అర్థం. భాష పరిణామశీలం కలిగినటువంటిది. వ్యవహారంలో సజీవంగా ఉంటుంది. ఇలాంటి దీని స్వరూప స్వభావాల్ని పూర్వాభిప్రాయాలమీద ఆధారపడకుండా కేవలం పరిశీలనే ముఖ్యంగా నిర్ణయించే శాస్త్రాన్ని "భాషాశాస్త్రం" అంటారు. ప్రాచీనకాలంలో పండితులు తమ తమ భాషలపై (అంటే సంస్కృతం, గ్రీకు, లాటిన్ వంటివి) మాత్రమే పరిశోధనలు నిర్వహించి, అవే సర్వాంగ సుందరమైన భాషలని, దేవదత్తాలని, సమగ్రమైనవని నమ్మేవారు. తర్వాత ఈ భాషల్లోని భిన్న నిర్మాణాల్ని గుర్తించి, వాటిపై పరిశోధన చేయడం మొదలుపెట్టారు. వారికి సంస్కృతంతో పరిచయం కలిగిన తర్వాత అందులోని రూపాలతో తమ భాషలోని రూపాలను పోల్చి చూసినపుడు వారు ఆశ్చర్యచకితులయ్యారు. వారి భాషలోని అనేకపదాలు సంస్కృతంతో సంవదిస్తున్నాయి. ఈ ఆధారాల వల్ల 1786 లో సర్ విలియంజోన్స్ సంస్కృతమూ, లాటినూ, గ్రీకూ మరికొన్ని భాషలూ ఒకే మూల భాష నుంచి పుట్టాయని ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదనే తులనాత్మక భాషాశాస్త్రానికి నాంది అయింది. వీరిలో ప్రథముడు ఫెర్డినాండ్ డి ససూర్. ఈయనతో వర్ణనాత్మక భాషాశాస్త్ర పరిశోధన ప్రారంభమై, భాషాశాస్త్రం వర్ణనాత్మకం, చారిత్రకం, తులనాత్మకం అన్న మూడు శాఖలుగా వృద్ధిపొందింది. భాష సహజసిద్ధము, భాష అనుకరణజన్యము, భాష మానవకల్పితము, భాష దైవదత్తము మున్నగు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. శబ్దార్థలమధ్య సంబంధం హేతుబద్ధంగా ఉంటుందని కొందరు, ఉండదు అది వ్యవహర్తల ఒడంబడికమీద ఆధారపడినదని కొందరు అభిప్రాయపడ్డారు.

ఆధునిక భాషాశాస్త్రానికి కొన్ని ముఖ్యమైన మూల సిద్ధాంతాలు (basic principles) ఉన్నాయి. అవి...

1. భాష -ఉచ్చారణ, 2. భాష - వ్యాకరణం, 3. భాష - పరిణామం, 4. భాషలు - సమభావన

భాష – ఉచ్చారణ :

'ఉచ్చారణ' అనేది భాషకున్న ప్రాథమిక లక్షణం. ఉచ్చారణ రూపంలోనే భాషలు వెలుగులోకి వచ్చాయి. ఉచ్చారణ ద్వారానే మానవులు తమ భావాలను ఒకరితో ఒకరు పంచుకోవడం జరుగుతున్నది. భాష స్థిరత్వంకోసం అనంతరకాలంలో 'లిపి' పుడుతుంది. ప్రపంచంలో కొన్ని భాషలకు మాత్రమే లిపి ఉంది. ఇప్పటికీ లిపి లేని భాషలు వేల సంఖ్యలో ఉన్నాయి. కాబట్టి భాషాశాస్త్ర పరిశోధకులకు ఉచ్చారణాత్మకమైన భాషే ముఖ్యం కాని, లిపి కాదు. లిపి ఏ భాషకైనా అసమగ్రమైనది. భారత దేశంలో అనేక భాషలున్నాయి. వాటిలో 20 శాతం భాషలకు మాత్రమే లిపి సౌకర్యం ఉంది. లిపి లేని భాషలపై అనేక పరిశోధనలు జరిగాయి. జరుగుతున్నాయి. కాబట్టి ఏ భాషాపరిశోధనకైనా ఉచ్చారణే ప్రధానం కాని, లిపి కాదన్నది గ్రహించాలి.

భాష – వ్యాకరణం :

భావ ప్రకటన సాధనాల్లో భాష ప్రధానమైనది. ఇది

వ్యక్తుల జీవితంలోనూ, నిర్మాణంలోనూ అధిక ప్రాధాన్యం వహిస్తుంది. బాహ్య ప్రపంచాన్ని. మానవులకు బోధిస్తుంది. ఇది నాగరికతను పెంచుతూ దానితోపాటు పెరుగు తుంది. ఇదే లేకపోతే మానవ విజ్ఞాన సంస్కృతులు ఏ స్థితిలో ఉండేవో ఊహించలేం. దీన్నిబట్టి భాషంటే ఏమిటి? భాష, మానవుల ఆలోచనాశక్తికి ఉన్న పరస్పర సంబంధం ఏమిటి ? ప్రపంచంలో మానవులందరి అంతఃకరణ ప్రవృత్తులు ఒకేవిధంగా ఉన్నప్పటికీ ఇన్నిరకాల భాషలు పుట్టటానికి గల కారణాలు ఏమిటి? భాష అన్ని కాలాల్లోనూ ఒకేలా ఎందుకుండదు ? భాష ఎందుకు మారుతుంది ? ఎలా మారుతుంది ? మొదలైన ప్రశ్నలు మానవుల్ని మొదటినుంచీ తొలిచేవే . అయితే ఈవిధమైన చర్చలకూ, భాషాశాస్త్రానికీ పుట్టినిల్లు భారత దేశమే. భాష ఎలా పుట్టింది ? ఎలా మారింది ? అనే వాటిని భాషాశాస్త్రం పరిశీలిస్తుంది.

వాగ్వ్యవహారంలో వాస్తవికంగా వ్యక్తులు గుర్తించి ఉపయోగించేవి వాక్యాలు మాత్రమే వాక్యభాగాలైన ధ్వనులు, పదాలు, పదబంధాలు, ఉపవాక్యాలు, వ్యాకరణంలో చెప్పుకునేవి. ఇవి వ్యవహర్తల భాషను ప్రతిబింబిస్తాయి. భాషలోని పదాలు వేరువేరు పరిసరాల్లో వేరువేరు రూపాలను పొందుతాయి. ఉదా: హరణకు కింది వాక్యాలు పరిశీలిద్దాం.

1. ఇల్లు చిన్నది
2. ఇంటి - కి వెళ్ళ్ -అ- ను
3. ఇంట్ -లో లేడు
4. ఇల్ల్ ఎంతదూరం ?

పై వాక్యాల్లో 'ఇల్లు' అన్న అర్థంలో వచ్చే పదాన్ని వేరు వేరు పరిసరాల్లో నాలుగురూపాలతో (ఇల్లు, ఇల్, ఇంటి, ఇంట్-) వ్యవహరిస్తున్నాం. ఈ నాలుగురూపాలూ ఏయే పరిసరాల్లో వస్తాయో పరిశీలించి చెప్పవచ్చు. మొదలైతే 'ఇల్ల్' అనీ లకారేతరమైన హలాది నామ విభక్తి (కి) పరమైతే 'ఇంటి' అనీ, మిగతాచోట్ల 'ఇంట్ ' అనీ ఉంటుంది. ఈవిధంగా ఒకే అర్థం ఉన్న పదం. భిన్న పరిసరాల్లో పొందే రూపభేదాలు నియతంగా ఉంటాయి. ఇంటి-కి వెళ్ళ్ - అ - ను అన్న వాక్యంలో ఉన్న క్రమాన్ని మార్చటానికి వీలు లేదు. అంటే 'ఇంటి- కి' అనే బదులు 'కి - ఇంటి ' అని, ' వెళ్ళ్ ' అను 'అనే బదులు' ను - వెళ్ళ్ - అ ' అని తారుమారు చేయటానికి వీలులేదు.

భాష పరిణామం :

భాష పరిణామశీలి. అలాగే ప్రతిభాషకీ మాండలిక భేదాలు ఉంటాయి. ఈ మాండలికాల మధ్య తేడాలు ఎక్కువై అవగాహనా క్షమత్వం లోపిస్తే ఆ మాండలికాలే ప్రత్యేక భాషలుగా ఏర్పడే అవకాశం ఉంటుంది. మాండలికాల్లో తేడాలు గుర్తించి, వర్ణనాత్మక వ్యాకరణం రాసేవారు తమ పరిధిని ఒక ప్రాంతానికో, ఒక కులానికో, ఒక తెగకో పరిమితం చేసుకోవచ్చు. లేదా ఒక మాండ లికాన్ని ప్రధానంగా తీసుకుని, ఇతర మాండలికాలకి సంబంధించిన వివరాల్ని ఆయా సందర్భాలలో సూచించ వచ్చు.

భాషలు సమదృష్టి :

సమాజంలో మానవులు తమ ఆచారవ్యవహారాలను గాని, మనోభావాలను గాని, అవసరాలను గాని లేదా దేనినైనా గాని వ్యక్తీకరించటానికి 'భాష'ను ఉప యోగిస్తారు. ఈ భాష ఏది అయినప్పటికీ పూర్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది భాషకుండవలసిన లక్షణం. అయితే సమాజంలో భాషపై సరైన అవగాహన లేక కొంతమంది తమ భాష లేదా తమ మాండలికం గొప్పది ఎదుటి వారి భాష లేదా మాండలికం సరైంది కాదని తూలనాడుతూ ఉంటారు. ఇది వారి అజ్ఞానం మాత్రమే. ఆటవిక భాషలలో కొన్ని మాటలే ఉంటాయి. ఆ భాషలకు వ్యాకరణం ఉండదు అనుకునేవారు కూడా ఉన్నారు. ఇది కూడా వారి అపోహ మాత్రమే. వాస్తవానికి భాషలన్నీ సమానమే. ఎందుకంటే భావ వ్యక్తీకరణే ప్రధానం కాబట్టి. ఇంకా తమ భాష సుందరమైనది ఇతరుల భాష సౌందర్యహీనమైనది అన్న భావన కూడా సరైనది కాదు. ఏ భాషా సౌందర్యం దానిది. ఏ మాండలిక భాషా వైశిష్ట్యం

ఆ మాండలికానిది. కాబట్టి ఒకరి భాషను కాని, సంస్కృతిని కాని అవమానపరిచే అధికారం మరొకరికి లేదు. భాషాశాస్త్రజ్ఞుడు అన్ని భాషలను/మాండలికాలను సమంగానే చూస్తాడు. ఆ దృష్టితోనే పరిశోధన కొనసాగిస్తాడు.

ప్రతిభాషకీ అవసరానికి తగినట్టుగా ఈ లోపాన్ని సవరించుకోడానికి, వేరే భాషలోనుంచి పదాలు ఎరువు తెచ్చుకోడానికి లేదా అప్పటిదాకా ఉన్న పదాలకు అర్థ విస్తృతిని కల్పించుకోటానికి లేదా కొత్తపదాలు సృష్టించుకోడానికి తగిన సామర్థ్యం ఉంటుందని గుర్తించాలి.

వాక్యభేదాలు :

ఏ భాషలోనైనా వాక్యాలు మూడు రకాలుగా ఉంటాయి. అవి 1. సామాన్య వాక్యం 2. సంక్లిష్టవాక్యం 3 . సంయుక్తవాక్యం.

సామాన్యవాక్యంలో ఒకే అఖ్యాతం (predicate) ఉంటుంది. ఇందులో ప్రధానమైనది క్రియాపదం. ఈ క్రియాపదం ద్వారానే కాలబోధకత వ్యక్తమవుతుంది. కాల బోధకత ఆయా కాలబోధక ప్రత్యయాలు చేరడం వల్ల తెలుస్తుంది. ఆ తర్వాత కర్తృపదంలో ఉన్న లింగ, వచన భేదాన్ని అనుసరించి క్రియా విభక్తులు చేరుతాయి. సామాన్య వాక్యంలో క్రియారహిత వాక్యాలు, క్రియాసహిత వాక్యాలు అని రెండు రకాలు:

క్రియారహిత వాక్యాలు :

వాక్యంలో క్రియాపదం లేకపోతే దాన్ని క్రియా రహిత వాక్యమని అంటాం. తెలుగు వాక్యాలన్నిటిలో క్రియాపదం తప్పనిసరిగా ఉండాలనే నియమం లేదు. అయితే ప్రతి క్రియా రహిత వాక్యంలోనూ క్రియ అంతర్గతంగా ఉంటుందని, అది గుప్తనిర్మాణం (Deep Structure)లో మాత్రమే నిరూపితమవుతుందని, వ్యక్తనిర్మాణం (Surface Structure)లో అది లుప్తమై ఉంటుందని ఆధునిక భాషాశాస్త్రవేత్తలు నిర్ధారించి చెప్పారు. క్రియా రహిత వాక్యాల్లో రెండు నామబంధాలుంటాయి. అందులో ఒకటి ఉద్దేశ్యం, మరొకటి విధేయం. ఉద్దేశ్య నామాలు ఏ నామాలైనా కావచ్చు. విధేయ నామాలు మాత్రం సిద్ధనామాలుగా ఉంటాయి. ఉద్దేశ్య, విధేయ నామాలు రెండూ ఏకవస్తు/వ్యక్తి బోధకాలై ఉంటాయి .

ఉదా : అది చార్మినార్ , ఆయన అష్టావధాని

పై వాక్యాల్లో అది, ఆయన అనేవి ఉద్దేశ్య నామాలు, చార్మినార్, అష్టావధాని అనేవి విధేయాలు, విధేయ నామంలో విశేషణాలున్నప్పుడు విశేషణాలు తర్వాత ఉన్న నామాల్ని లోపింపచేయవచ్చు. అయితే విధేయ పదబంధం విశేషణాల్ని యథాతథంగా సహించలేదు. ఈ కింది ఉదాహరణలు చూడండి.

ఉదా : ఆ వైద్యుడు మంచి వైద్యుడు - ఆ వైద్యుడు మంచివాడు
ఆ రైతులు మంచి రైతులు - ఆ రైతులు మంచివాళ్ళు
ఈ పెన్ను కొత్త పెన్ను - ఈ పెన్ను కొత్తది
ఆ పుస్తకాలు కొత్త పుస్తకాలు - ఆ పుస్తకాలు కొత్తవి

ఈ పైన ఉపయోగించిన వాడు, వాళ్ళు అనే ప్రత్యయాలు సర్వనామాలతో సమానం. "ది", "వి" ప్రత్యయాలు అది , అవి అనే సర్వనామాల అవశేష రూపాలు.

క్రియారహిత వాక్యాల్లో ఉద్దేశ్య, విధేయనామాలు ఏకవస్తు బోధకాలైనా ఏకరూపకాలు కావు. సాధారణంగా రెండూ సర్వనామాలుగా ఉండవు. కాని కొన్ని అర్థ విశేషాలలో ఇలాంటివి కనిపిస్తాయి. అలాంటప్పుడు ఏవార్ధకమైన ' ఏ ' ప్రత్యయం వీటిలో ఒక నామానికి చేరుతుంది.

ఉదా : వాడే వీడు, ఆయనే ఈయన, పిల్లి పిల్లే - గుర్రం గుర్రమే

క్రియా రహిత వాక్యాల్లో తులనాత్మక వాక్యాలు

ఇంకోరకం. ఈ వాక్యాల్లో '-తో, కంటె/కన్నా' లాంటి ప్రత్యయాలు చేరుతాయి.

ఉదా : అతడు నాతో సమానం,
అతడు నాకంటె / కన్నా పెద్ద
అతని కంటె / కన్నా నేను చిన్న

క్రియారహిత వాక్యాల్లో విభక్తిబంధాలు కూడా కనిపిస్తాయి .

ఉదా : బొంబాయి నాకు కొత్త, అతను ఈ ఊరికి పెద్ద, మా తమ్ముడు మాలో పొడుగు

క్రియాసహిత వాక్యాలు :

సాధారణంగా క్రియాసహిత వాక్యాల్లో క్రియ ఎప్పుడూ వాక్యాంతంలో ఉంటుంది. క్రియల్లో చాలారకాలున్నాయి. అందులో ఒక విభాగం సకర్మక క క్రియాభేదం. సకర్మక క్రియ కర్మపదాపేక్షకం. అకర్మక క్రియ కర్మపద నిరపేక్షకం. ఉండు, పోవు, వచ్చు, చచ్చు లాంటి క్రియలు అకర్మకాలు, కొను, తిను, చేయు, వండు లాంటివి సకర్మకాలు. సకర్మకాల్లో ఒక్కోసారి రెండు కర్మలు కూడా ఉంటాయి. అప్పుడు ఒకదాన్ని ముఖ్య కర్మ అని, రెండోదాన్ని అముఖ్యకర్మ అని అంటారు.

క్రియసహిత వాక్యాల్లో కర్త, కర్మ, క్రియ అనే వరుసలో ఉంటాయి. ఈ పదక్రమానికి వ్యతిక్రమం జరిగినపుడు క్రియా పదానికి సన్నిహితంగా ఉన్న పదం కొంత ఎక్కువ ప్రాధాన్యం పొందుతుంది.

ఉదా : కీర్తన పుస్తకాలు కొన్నది
పుస్తకాలు కీర్తన కొన్నది

ఈ రెండు వాక్యాలలో మొదటిది సాధారణ పదక్రమం. దీనికి వ్యతిక్రమం జరిగిన రెండో వాక్యంలో క్రియాపదానికి దగ్గరున్న నామ పదమైన సుజాతకు అధిక ప్రాధాన్యం ఒనగూడింది. మొదటి వాక్యంలో కీర్తన ఉద్దేశ్యం. రెండో వాక్యంలో పుస్తకాలు ఉద్దేశ్యం. రెండు వాక్యాల్లోనూ కర్త (కీర్తన) ఒక్కటే. దీన్నిబట్టి తెలుగులో పదక్రమ వ్యత్యయం వల్ల ఉద్దేశ్య విధేయాలు మారుతాయని, క్రియాపదానికి సమీపంగా ఉన్న నామపదానికి ప్రాధాన్యం ఉంటుందని తెలుస్తుంది.

వాక్యవిజ్ఞానం :

తెలుగు వాక్య నిర్మాణం గూర్చి, 'ప్రౌఢవ్యాకరణం'లో ఒక పరిచ్ఛేదం. చోటుచేసుకుంది. మనప్రాచీన వ్యాకరణాలు "వాక్యం" గూర్చి పెద్దగా పట్టించుకోలేదు. తెలుగు వ్యాకరణాల్లో మొట్ట మొదటగా "వాక్యపరిచ్ఛేదం" రాసినవారు బహుజనపల్లి సీతారామాచార్యులు. పాశ్చాత్యులు తెలుగు భాషకు అనేక వ్యాకరణాలు రాశారు. ఆయా వ్యాకరణాల్లో పాశ్చాత్యులు వాక్యం గూర్చి వివరంగా విశ్లేషించారు. వీరిలో కాల్డ్వెల్, సి.పి. బ్రౌన్, విలియం బ్రౌన్, హెన్రీమోరీస్, ఆర్టన్ మొదలైనవారు చెప్పుకోదగ్గవారు. ఆచార్య పి.యస్.సుబ్రహ్మణ్యంగారు వాక్యంగూర్చి "ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు" అనే గ్రంథంలో వివరంగా రాశారు. వాక్యస్వరూపం గూర్చి ఆచార్య వెలమల సిమ్మన్న "తెలుగు భాషాచరిత్ర" లోని "వాక్య నిర్మాణం" వివరించారు.

వాక్య నిర్మాణ సంబంధాలు :

వాక్యంలో పదాల పరస్పర సంబంధం ముఖ్యంగా మూడు రకాలుగా ఉంటుంది. 1. స్థాన సంబంధం (Positional Relation) 2. యోగ్యతాసంబంధం (Relation of Occurrence) 3. ఆదేశ సంబంధం (Relation of Substitutability) ఈ మూడింటిని కలిపి వాక్యనిర్మాణ సంబంధాలు (Syntactic relations) అని వ్యవహరించవచ్చు. కొన్ని పదాలు కలిసినపుడు అవి నిర్దిష్టక్రమంలో ఉండడం స్థాన సంబంధం. వాక్యంలో ఉన్న ఒక పదం కొన్నిరకాల పదాలతోనే కలుస్తుంది. ఇది యోగ్యతా సంబంధం. ఒక వాక్యంలో ఒక పదం స్థానంలో ఇంకొక పదాన్ని పెట్టడం సాధ్యమైతే అది ఆదేశ సంబంధం.

స్థానసంబంధం :

ఒక వాక్యంలో కొన్నిపదాలు కలిసేటప్పుడు అవి ఒక

క్రమంలో మాత్రమే వుండాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ స్థానాలు మార్చడానికి వీలులేకుండా వుండటాన్ని "స్థానసంబంధం" అని అంటారు. స్థానాలు : మారితే ఆ వాక్యాలు అంగీకారంకాదు.

ఉదా : రెండు పెద్ద ఇళ్ళు

దీన్ని "పెద్ద రెండు ఇళ్ళు" అని అటు ఇటు పదాలు మార్పు చేసి ప్రయోగిస్తే అది అసాధువు (Ungrammatical) అవుతుంది. సంఖ్యా వాచకమూ, విశేషణమూ వున్నప్పుడు సంఖ్యావాచకమే ముందు వస్తుంది. ఇది పద్ధతి అన్నమాట.

ఉదా : నా కొత్త చొక్కా

దీన్ని " కొత్త నా చొక్కా " అని అనకూడదు.

యోగ్యతాసంబంధం :

వాక్యంలో ఒకరకమైన పదం కొన్ని రకాలపదాలతో మాత్రమే కలుస్తుంది. మరికొన్ని పదాలు దానికి చేరిస్తే అవాక్యం ఎంత అర్థాన్ని ఇస్తుంది. లేదా అది అంగీకార యోగ్యం కాకపోవడమో జరుగుతుంది. దీన్నే "యోగ్యతా సంబంధం" అని అంటారు.

- ఆ , ఈ , ఏ , మొదలైన వాటి తర్వాత (విశేషణాలతో కూడిన) నామవాచకాన్ని

  ఉదా : ఆ (పెద్ద) చెట్టు

ఇక్కడ వీటి తర్వాత క్రియ కానీ, క్రియా విశేషణం కానీ రాదు.

ఆ వచ్చింది

ఆ బాగా

- "కొన్ని" అమనుష్యవాచకాన్నే అపేక్షిస్తుంది.

  ఉదా : కొన్ని పచ్చళ్లు

- " కొందరు " మనుష్యవాచకాన్నే అపేక్షిస్తుంది.

  ఉదా : కొందరు మనుషులు

- కొన్ని అప్రాణి వాచకాలని ఒకే సముదాయంగా గ్రహించేటప్పుడు బహువచనానికి బదులు ఏకవచనం రావచ్చు.

ఉదా : ఆయనకు వంద ఎకరాలు వుంది/వున్నాయి

నా దగ్గర వెయ్యి రూపాయలు వుంది/వున్నాయి

ఆదేశ సంబంధం :

ఒక వాక్యంలో ఒకపదం స్థానంలో ఇంకోపదాన్నికానీ, పదాల్ని కానీ, పెట్టడం సాధ్యమైతే అలాంటి పదాల పరస్పర సంబంధాన్ని "ఆదేశ సంబంధం" అని అంటారు. ఒక పదం స్థానంలో ఇంకో పదాన్ని వుంచేటప్పుడు ఏర్పడే కొత్త వాక్యం భాషలో అంగీకారయోగ్యం అవుతుందా ? కాదా? అని మనం చూద్దాం.

ఉదా : ఆ - పెద్దది

పై వాక్యంలో గీత(-) స్థానంలో, గోడ, కర్ర, పుస్తకం, నంచి మొదలైనవి వుపయోగించవచ్చు. అయితే నడిచాడు, మాటలాడాడు, పాడాడు, వేగం మొదలైన పదాలు వాడకూడదు. వీటిలో గోడ, కర్ర మొదలైన పదాలు "ఆదేశ సంబంధం" కలవి అన్నమాట.

పదాలకే కాక పూర్తి వాక్యాలకి కూడా పరస్పర సంబంధం వుంది.

ఉదా : ఆమెనాటకం రాసింది

ఆమె రాసింది నాటకం

ఇక్కడ వాక్యాలు వేరైనప్పటికీ అర్థం ఒక్కటే అనే విషయం మనం గమనించాలి.

వాక్యాల్లో వ్యతిరేకార్థం వున్నప్పటికీ పరస్పర సంబంధం వుంటుంది.

అతను నవల రాస్తున్నాడు

అతను నవల రాయడంలేదు

పై వాక్యాల్లో రెండోది మొదటి దానికి వ్యతిరేకం. ఇక్కడ వ్యతిరేకం వున్నప్పటికీ పరస్పర సంబంధం వుంది.

వాక్యం ప్రధానభాగాలు - విశ్లేషణ :

ప్రతీవాక్యంలో రెండు ప్రధాన విభాగా లుంటాయి. ఒకటి ఉద్దేశ్యం. రెండు విధేయం



i) ఉద్దేశ్యం (Head) :

ఇది వక్తకు శ్రోతకు విదితం

ii) విధేయం (Attribute) వక్తకు మాత్రమే విదితం

వాక్య నిర్మాణంలోనూ, నిర్మాణంలోని సంక్లిష్ట రూపాల్లోనూ, పదాల్లోనూ వుంటాయి. ఈ రకమైన వర్గీకరణ ఈ కింది విధంగా వుంటుంది.

ఉదా : పెద్దన్నయ్య అన్నం తిని రెండో ఆట సినిమాకు వెళ్ళాడు

ఇందులో "పెద్దన్నయ్య", "అన్నంతిని", "రెండో ఆట సినిమాకు వెళ్ళాడు"అనే మూడు నిర్మాణాలున్నాయి. ఈ వాక్యంలో "పెద్దన్నయ్య" అనే నిర్మాణం ఉద్దేశ్యం. తక్కిన నిర్మాణాలన్నీ దీనికి విధేయమైనవి.

ఈ వాక్యంలోని పదాంశాల్ని ఈ కింది విధంగా వర్గీకరించవచ్చు .

పెద్ద + అన్న + అయ్య + అన్నం + తిన్ + ఇ + రెండ్ + ఓ + ఆట + సినిమా + కు వెళ్ళ్ + ఆడు.

పై వాటిని ఉద్దేశ్య విధేయాల కింద వర్గీకరించవచ్చు . చిన్న చిన్న నిర్మాణాల్లోని ఉద్దేశ్యాలు . పెద్ద నిర్మాణంలో కలిసేటప్పుడు విధేయాలు కావచ్చు .

- పెద్దన్నయ్య అన్నంతిని రెండో ఆట సినిమాకు వెళ్ళాడు.

పెద్ద + అన్న + అయ్య + అన్నం + తిన్ + ఇ + రెండు + ఓ + ఆట + సినిమా + కు + వెళ్ళ్ + ఆడు.

పెద్ద + అన్నయ్య + అన్నం + తిని + రెండో + ఆట + సినిమాకు + వెళ్ళాడు.

పెద్దన్నయ్య + అన్నంతిని రెండో ఆట +

సినిమా + కు + వెళ్ళ్ + ఆడు

సినిమాకు + వెళ్ళాడు



♦ పెద్దన్నయ్య అన్నంతిని రెండోఆట సినిమాకు వెళ్ళాడు.

ఈ రీతిగా ఏభాషలోనైనా సన్నిహిత సంబంధుల్ని వర్గీకరించి చాలా చక్కగా నిరూపించవచ్చు. అయితే, ఈ నిరూపణకు పరిశీలనా శక్తి విశ్లేషణాత్మక ప్రతిభ అవసరం.

ఆధార గ్రంథాలు :

1. అనంతరామశాస్త్రి, నేతి, 2001. ఆధునిక తెలుగు భాషాశాస్త్ర విజ్ఞానం, హైదరాబాదు: ఓరియంట్ ల్మాన్. కృష్ణమూర్తి, భద్రిరాజు, 1974. తెలుగుభాషాచరిత్ర , హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.
2. భాస్కరరావు , టి . (స్ఫూర్తి శ్రీ) , 1979, తెలుగు భాషాచరిత్ర , గుంటూరు : మహతీ గ్రంథమాల.
3. రాజేశ్వరి, శివుని, 2012. ఆధునిక తెలుగు భాషానిర్మాణం , తిరుపతి : తెలుగు అధ్యయనశాఖ.
4. రాధాకృష్ణ , బూదరాజు , 1990. భాషాశాస్త్ర వ్యాసాలు, హైదరాబాదు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
5. రామంజునేయులు,కె. 2015. ఆధునిక తెలుగు భాషాశాస్త్ర సంగ్రహం, కృష్ణ చైతన్య పబ్లికేషన్స్, హైదరాబాదు.
6. సుబ్రహ్మణ్యం , పి.యస్ . 1984. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు, హైదరాబాదు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
7. రామారావు , చేకూరి , 1975. తెలుగు వాక్యం , హైదరాబాదు . ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.
8. వెలమల సిమ్మన్న, 2012. ఆధునిక భాషాశాస్త్రం, దళిత సాహిత్య పీఠం, విశాకపట్నం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద విజ్ఞానధ్యయన ఆవశ్యకత - జాతీయ విద్యా విధానం 2020

- డా॥. సకినాల పాలు, అకడమిక్ కన్సల్టెంట్, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

%వర్తమాన నాగరికత సమాజంలో ప్రపంచీకరణ అనూహ్యమైన మార్పులు తెచ్చింది. ప్రపంచీకరణ అన్నది భారతీయ సామాజిక జీవనంలో అన్ని రంగాలలో చాలా మార్పులు తీసుకొచ్చి తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. వివిధ సామాజిక శాస్త్రాలు, కళల అధ్యయన రంగాలు, ఇతర శాస్త్రాలు ప్రపంచీకరణ ప్రభావాన్ని నిరంతరం అధ్యయనం చేస్తున్నాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో జానపద విజ్ఞానాన్ని అధ్యయనం చేయడం అంటే వర్త మాన సామాజిక విధానాన్ని అధ్యయనం చేయడమేనని చెప్పవచ్చు. ప్రపంచీకరణ నేపథ్యంలో జానపద విజ్ఞానంపై చూపిన ప్రభావాలను అంచనా వేయడానికి భారతీయ గ్రామీణ సమాజంపై ఎటువంటి ప్రభావాల తీవ్రత కొన సాగుతోంది? అనేది పరిగణనలోనికి తీసుకోవలసి ఉం టుంది. వ్యవసాయ రంగంపైన ప్రపంచీకరణం చూపిన ప్రభావాన్ని, సాంకేతికత లేదా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రభావంతో గ్రామీణ జీవితంలో ఎటువంటి మార్పులు వచ్చాయి? అనే విషయాలను పరిశీలించాల్సిన అవసర ముంది. తద్వారా జానపద విజ్ఞానం యొక్క అధ్యయనా వశ్యకతను తెలుసుకోవచ్చు. విలియమ్ జాన్ థామస్ అనే ఆంగ్లేయుడు 22 ఆగస్టు 1846 న సూచించిన ఫోక్ లోర్ అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో జానపద విజ్ఞానం అని ఉపయోగిస్తున్నాము. ఇంతకీ జానపద విజ్ఞానం అంటే ఏమిటి? ఎవరు జానపదులు? ఏది విజ్ఞానం? అనే ప్రశ్నలు వేసుకుంటే ఎంతో మంది పాశ్చాత్య పండితులైన ఫ్రాన్సిస్. జె. చైల్డ్, ఆర్చర్ టేలర్, విలియం ఆర్. బాస్కం, రాల్ఫ్ స్టీల్ భాగ్స్, డాన్ బెన్ ఆమోస్, రిచర్డ్ ఎం. డార్సన్, అలన్ డండస్, స్టిత్ థాంసన్ మొదలగు వారితోపాటుగా భారతదేశ జానపద విజ్ఞాన పండితులు ఎ.కె. రామానుజన్, దేవేంద్ర సత్యార్థి, జవహర్ హండూ, సి.ఆర్. రాజగోపాలన్, బీరేంద్రనాథ్ దత్త, బిరుదురాజు రామరాజు, బాలన్ నంబియార్ మొదలగు వారు ఒకరి అభిప్రాయాలను ఒకరు అంగీకరిస్తూ గుణసామ్యం కలిగిన ఏ జనసమూహమైనా జానపదు లుగా, ఆ జన సమూహానికంటూ కొన్ని సంప్రదాయాలు కలిగి ఉండటాన్ని వారి విజ్ఞానమని ఇలా ఎన్నోరకాల నిర్వచనాలు ఇచ్చారు. జనపదం లేదా జానపదం అనేది తమకంటూ ఒక ప్రత్యేక సంప్రదాయం కలిగి ఉన్న ఏ జన సమూహానికైనా వర్తింస్తుంది. అంటే ఎవరు ఆ జనసమూహం? అని మరొక సందేహం కలగొచ్చు, అందుకనీ ఆటవికులు, గ్రామీణులు, నగరవాసులు ఇలా ఎవరైనా కావచ్చు. ఆ జనసమూహపు జీవన సంప్రదాయ మంతా విజ్ఞానం అవుతుంది. అంటే జానపదుల జీవితానికి సంబంధించిన అన్ని విషయాలు జానపద విజ్ఞానంలో భాగాలే అని చెప్పవచ్చు. జానపద విజ్ఞానం సంస్కృతిలో ఒక భాగం. ఎందుకంటే ఆదిమానవుని కాలం నుండి నేటి నాగరిక మానవుని వరకు ఆయాకాలాల్లో మానవుడు తన అభ్యున్నతి కోసం చేసిన కృషికి సంబంధించిన విషయాలన్నిటిని సంస్కృతిగా చెప్పడమైనది.

జానపద విజ్ఞానధ్యయన ఆవశ్యకత :

జానపద విజ్ఞానం ప్రాచీన కాలం నాటి విభిన్న సామా జిక వికాసాలను గుర్తించడానికి మౌఖిక సాహిత్యం, వస్తు సంప్రదాయాలు, ఆచార వ్యవహార నమ్మకాలు, ప్రదర్శన కళలు అని నాలుగు విభాగాలు లేదా స్వరూపాలుగా

వర్గీకరించబడి మానవ సంఘ సంస్కృతిని అధ్యయనం చేయడానికి దోహదపడింది. అయితే జానపద విజ్ఞానం అనేది ప్రాచీన కాలంలో, మధ్య కాలంలో, ప్రస్తుత కాలంలో ఏవిధంగా ఉంది? ప్రపంచీకరణ ప్రభావంతో లేదా కాలానుగుణంగా మార్పులు సంభవించాయా? లేదా ఒక్కో కాలంలో ఒక్కో రకంగా జానపద విజ్ఞానం ఎలా ఉంటూ వచ్చిందా? అనే ప్రశ్నలుకు సమాధానాలు కావాలంటే ప్రాచీన కాలం వలెనే నేడూ అధ్యయనాలు జరగాలి. ప్రత్యేకించి ప్రపంచీకరణ నేపథ్యంలో అధ్యయనం చేయవలసిన అవశ్యకత ఏమిటి? అని పరిశీలిస్తేబీ ఒక జాతి లేదా సమాజపు సంస్కృతిని అధ్యయనం చేయడం అంటే ఆ జాతి జానపద విజ్ఞానాన్ని అధ్యయనం చేయడమే అని చెప్పవచ్చు. సంస్కృతి అనేది జానపద విజ్ఞానంతో భిన్నంగా ఉండదని ఇదివరకే చర్చించాము. అందువల్ల జానపద విజ్ఞానాన్ని అధ్యయనం చేయకుండా ఒక మానవ సమూహానికి చెందిన ఏ విషయాన్ని కూడా అధ్యయనం చేయడం కుదరదు. ఒక మానవ సమూహానికి చెందిన సాంఘిక చరిత్రను అధ్యయనం చేయడానికి జానపద విజ్ఞానం కావాలి. అలాగే ఒక మానవ సమూహానికి చెందిన లేదా గిరిజన తెగకు చెందిన మతాన్ని అధ్యయనం చేయడానికి కూడా జానపద ఆచారాలనే అధ్యయనం చేయాలి. మతం అంటే మరొక మాటలో చెబితే జానపద ఆచారాలు, క్రతువులు, జాతరలను, తిరునాళ్ళు మొదలగునవి గమనిస్తే ఇవన్నీ మతానికి చెందిన అనుష్టానాలుగా చెప్పవచ్చు. కుటుంబ వ్యవస్థను అధ్యయనం చేయాలన్నా, వివాహ వ్యవస్థను అధ్యయనం చేయాలన్నా జానపద ఆచారాలను పరిశీలించాలి. అంతేకాకుండా, ఆయా తెగల జానపద లేదా మౌఖిక సాహిత్యాన్ని పరిశీలించాలి. ముఖ్యంగా జానపద సాహిత్యం, కళలు కొన్ని మౌఖిక సంప్రదాయంలో నిలిచిపోగా ప్రపంచీకరణ ప్రవాహానికి గురవుతున్న జానపద విజ్ఞానాన్ని ప్రాచీన కాలం నుండి ఎందరో సామాజిక, మానవశాస్త్ర, జానపద విజ్ఞానాధ్యయన విద్వాంసులు చేసిన అధ్యయనాలు, పరిశోధనలు, గ్రంథస్థం చేయబడి భారతదేశంలోని అనే సమాజాల సంప్రదాయాలను తరువాతి తరం వారికి సంక్రమించడానికి, తెలుసుకోవడానికి ఉపయోగపడుతున్నాయి.

లలిత కళలు, సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, హస్తకళలను అధ్యయనం చేయడానికి కూడా జానపద కళలు ప్రధాన భూమికగా ఉపయోగపడతాయి. సంగీతానికి సంబంధించిన చరిత్రను అధ్యయనం చేయడానికి జానపద సంగీతం ఆధార భూమిక అవుతుంది. లలిత కళల అధ్యయనం, చిత్ర కళ, నాట్య రీతులను అధ్యయనం చేయడానికి జానపద విజ్ఞానాంశాలు కూడా పరిశీలించవలసి ఉంటుంది. శిల్పం, చిత్రకళలు చేతిపనులకు సంబంధించినవన్నీ అలిఖితంగా సంక్రమించిన జ్ఞానం. కానీ ప్రస్తుతం శిల్పశాస్త్రం ఏర్పడి జానపద కళ నుండి శిష్ట శిల్పకళగా వికాసం చెందింది. ఏమైనప్పటికీ జానపదుల కొయ్యలు, చెక్కలు, పొట్టు, గింజలు, లక్క పిడతలు, మట్టి, రాయి ఇవన్నీ ఆనాటి సంస్కృతీ సంప్రదాయాలకు సజీవ తార్కాణాలు నేటి శిష్ట శిల్పకళా శాస్త్రాలకు ఆధారాలుగా చెప్పవచ్చు. ఎందుకంటే జానపదుల వాక్సంప్రదాయం నుండి ఆచార, సంప్రదాయాలు, వస్తు సంస్కృతి, ప్రదర్శన కళల్లోని అనేక అంశాల అణుకరణ, స్వభావికత నేటి జీవన విధానంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇటువంటి అంశాలను మరిన్ని గుర్తించి మరింతగా అధ్యయనం చేయాల్సిన అవసరముంది.

వివిధ సాహిత్య ప్రక్రియలను అధ్యయనం చేసేటప్పుడు కూడా వాటికి సమంగా ఉన్న జానపద మౌఖిక సాహిత్య ప్రక్రియలతో సమతుల్యంగా పరిశీలన చేసి అధ్యయనం చేయవలసిన అవసరముంది. సాధారణం, కల్పితం అనేబడే ప్రక్రియలను పోల్చి చూస్తే జానపద విజ్ఞానాంశాలే ఆధారం అయ్యే అవకాశాలు ఎక్కువ. క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రాచీన కాలం నుండి ఆధునిక శాస్త్ర విజ్ఞాన వ్యవస్థ వీటన్నిటికీ జానపద విజ్ఞాన శాస్త్ర

విభాగాలు లేదా వ్యవస్థల్లో ఆధారాలు కనిపిస్తాయి. అతి పురాతనమైన నాగరికతల కాలాల నుండి అంటే ప్రాచీన యుగంలోని మెసపొటోమియా, సుమేరియన్, అక్కాడియన్, పాలియోబాబిలోనియన్, అస్సిరియన్, ప్రాచీన ఈజిప్టు, గ్రీస్, రోమ్, హరప్పా, సింధు ఇలా వివిధ సంస్కృతుల కాలాల్లో జరిగిన కళల వ్యక్తీకరణ అంశాలు నేటి శాస్త్రీయ, ఆధునిక పోకడలను అనుసరిస్తున్న కళారూపాలకు పునాదులు. వీటి మూలాలను తెలియ జేసే పరిశోధనలు, అధ్యయనాలు మరికొంత జరగవలసిన అవసరముంది.

భారత దేశం కుల వ్యవస్థలను వేళ్లూనుకున్న సామాజిక వ్యవస్థ. కుల సమాజాలు లేదా వ్యవస్థలు ప్రాధాన్యతతో కూడిన కులపురాణాలు కలిగి ఉన్నాయి. ప్రాచీన కాలం నుండి నేటికీ కుల సమాజాలు వారి చరిత్రను లేదా పురాణాలను మౌఖిక పురాణ రూపంలో భద్రపరచుకొని ఉన్నారు. ఇటువంటి కుల పురాణాలే ఒక కులానికి చెందిన సాంఘిక చరిత్ర నిర్మాణానికి ఆ కులపురాణం ప్రధాన ఆధార భూమిక అవుతుంది. భారతదేశంలో ఆయా కులాలకున్న చరిత్రలు అన్నీ కలిసి దేశ సామాజిక చరిత్ర అవుతుంది. చరిత్రలో ఇతర భాగాల అధ్యయనం కొనసాగించడానికి మూలాధారంగా జానపద విజ్ఞానాన్ని అధ్యయనం చేయవలసి ఉంటుంది. అయితే ఇందులో చరిత్ర విభాగాలకున్న ప్రాధాన్యత జానపద విజ్ఞానాంశాలకు ఇవ్వకపోవడం కేవలం మానవాళి యొక్క సంఘటనలను వివరించే ప్రయత్నాన్ని గమనించవచ్చు. అంటే చరిత్ర రచనల్లో కులాల నుండి లేదా ఆయా సామాజిక వర్గాలలో తరతరాలుగా మౌఖికంగా వస్తున్న చరిత్రను విస్మరించి కేవలం మానవాళి సంఘటనలను కొన్ని వర్గాల వారికి ముఖ్యంగా విద్యావంతులైనవారికి మాత్రమే తెలిసిన, అందివచ్చిన చారిత్రక అంశాలను మాత్రమే పరిగణనలోనికి తీసుకొని రచించడం వల్ల భారత దేశ చరిత్ర రచన అసమగ్రమని ఉన్నత వర్గాల నేపథ్యంతో కూడి ఉంటుందనే ఒక తీవ్రమైన విమర్శ భారతీయ చరిత్ర రచనా శాస్త్రం ఎదుర్కొంటోంది. అందువల్ల ఇకపైన చేసే చరిత్ర రచనల్లో ఈ లోపాన్ని సరిదిద్ది చరిత్ర రచనలో మౌఖికంగా ఒక తరం నుండి ఒక తరానికి వచ్చే జానపద విజ్ఞానాంశాలైన మౌఖిక సాహిత్యం, ఇతర జానపద ప్రక్రియలను పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరం ఉంది. అంటే ఒక దేశానికి చెందిన చరిత్ర రచనలో జానపద సాహిత్యానికి జానపద విజ్ఞానానికి అత్యంత ప్రముఖమైన పాత్ర ఉంటుందని గుర్తించగలగాలి.

జానపద విజ్ఞానంలో అత్యంత ప్రధానమైన విభాగాల్లో భౌతిక లేదా వస్తు సంస్కృతి ఒక ప్రధానమైన విజ్ఞాన వ్యవస్థ. జానపదుల వస్తు సంస్కృతియే నేటి ఆధునిక విజ్ఞాన వ్యవస్థకు ఆధారభూమిక. నేడు యాంత్రికంగా జరుగుతున్న పరికల్పనలన్నీ జానపద భౌతిక లేదా వస్తు సంస్కృతి బ్లూ ప్రింట్స్. అంటే జానపద విజ్ఞాన విశేషాలే నేటి ఆధునిక ఆలోచనా విధానాలకు పురుడుపోశాయని చెప్పవచ్చు. కాబట్టి మానవ జీవితానికి చెందిన ఏ విషయాన్ని అధ్యయనం చేయాలన్నా జానపద విజ్ఞానాన్ని అధ్యయనం చేయవలసిన అవసరముంది. వ్యవసాయం ఒక ప్రధానమైన విజ్ఞాన వ్యవస్థ, నాగరికత ముదిరి కొత్త కొత్త పరికల్పనలతో వ్యవసాయ విధానంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ఒక సంవత్సరం పండించిన ధాన్యంలో కొన్ని విత్తనం కోసం మలి పంట సేద్యానికి బట్టల్లో, బుట్టల్లో దాచి పెట్టేవారు. కానీ ఇప్పుడు రసాయనాలను ఉపయోగించి ప్లాస్టిక్ సంచుల్లో భద్ర పరచినా మూడు నెలలకే గడువు ముగించుకొని విత్తు వేయటానికి పనికిరానివిగా అవుతున్నాయి. దీని కారణం మూలాలను మరచిపోవటమేనా అనే భావన కలుగు తుంది. అయితే జానపద విజ్ఞాన పద్ధతులను పునఃపరిశీలన చేస్తే కొంతవరకు తెలుసుకునేందుకు వీలౌతుంది. అదేవిధంగా గృహనిర్మాణంలో పాటించే వాస్తు నమ్మకాలు, గృహోపకరణాలు, ప్రాచీన పనిముట్లు, ఆయుధ నిర్మాణం, అలంకరణలు, ఇతర చేతివృత్తి

పనులు, పశుపోషణ వాటి రోగనిర్ధారణ చికిత్సా వ్యవస్థలు, మానవ సంబంధ మూలికా వైద్యం మొదలగునవన్నీ కూడా జానపద విజ్ఞానపరిధిలోనివే. అయితే నేడు మానవజీవితంలో యంత్రాలు రాజ్యమేలుతున్నాయి. మానవుడు తన అవసరానికి కావలసిన వస్తువులన్నిటినీ యంత్రాలే తయారుచేసి ఇస్తున్నాయి. మనిషి తన ఉనికి కోసం ప్రకృతితో పోరాడుతూ, సహజీవనం చేస్తూ ప్రకృతిలోని వస్తువులను తన అవసరాలకు తగినట్లుగా మలచుకొని నేటి వరకు తన అభివృద్ధిని ఎలా సాధించాడని తెలుసుకోవడానికి జానపద విజ్ఞానశాస్త్ర అధ్యయనం అద్భుతమైన మార్గాలను చూపెడుతుంది. నేటి మానవ జీవన విధానాలను ఏ కోణంలో గమనించినా జానపద విజ్ఞాన భావన క్రమపరిణామం చెందుతూ మనిషి జీవిత కాలమంత విస్తరించుకొని సజీవంగా మారువేషంలో దాగి ఉంది. ఇటువంటి జానపద విజ్ఞాన ఆవశ్యకత అని నేరుగా చెప్పకపోయినా దేశీయ సంస్కృతి, కళలు, సంప్రదాయాల గురించి భవిష్యత్ తరానికి తెలియజేయటానికి, అందించడానికి అధ్యయనాలు, పరిశోధనలు కొనసాగాలని, పాఠ్యాంశాలుగా రూపకల్పన చేయాలని నూతన జాతీయ విద్యావిధానం 2020 లో ఈ క్రిందివిధంగా ప్రస్తావించబడింది.

జాతీయ విద్యావిధానం 2020లో జానపద విజ్ఞానాంశాల ప్రాముఖ్యత :

భారతదేశ నిరంతర ప్రగతికోసం, నిష్పాక్షికమైన, న్యాయబద్ధమైన సమాజాన్ని స్థాపించేందుకు అత్యంత నాణ్యమైన, సర్వ శ్రేష్టమైన విద్యయే మౌలికమైనదిగా నూతన జాతీయ విద్యా విధానం 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. ఈ విద్యావిధానం భారతీయ ప్రాచీన, సనాతన జ్ఞాన పరంపరను కొనసాగిస్తూ భారతీయ జానపద విజ్ఞానం, సంస్కృతి, తాత్వికతతో ప్రపంచ వైజ్ఞానికాభివృద్ధిలో మార్గనిర్దేశనం చేస్తుంది. ప్రపంచంలో జరుగుతున్న వైజ్ఞానికాభివృద్ధికి ఆధారమైన భారతీయ జనపదుల సంస్కృతి వారసత్వాన్ని ముందుతరాల వారికి చూపించడానికి, తెలుసుకోవడానికి కేవలం సంరక్షించుకోవడమే కాకుండా నూతన జాతీయ విద్యా విధాన ప్రణాళికలననుసరించి, విద్యా వ్యవస్థ మౌళిక సంస్కరణల్లో భాగంగా పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టి, అధ్యయనం చేసి విద్యార్థులకు మరిన్ని పరిశోధనలకు ఉపయోగపడేలా ప్రయత్నం చేయవలసిన అవసరాన్ని పేర్కొంది. భారతదేశపు మహత్తరమైన సంస్కృతి, సామాజిక వైవిధ్యం గురించి భవిష్యత్ తరాల వారికి అవగాహన కల్పించడానికి జానపద విజ్ఞానాన్ని విద్యాంశాలుగా చేర్చాల్సిన అవసరముంది. అసమానమైన దేశీయ కళలు, ఆచారాలు, వస్తు సంస్కృతి, భాషలు మొదలగు సంప్రదాయ విజ్ఞానాంశాలన్నీ నేటి యువతరంలో దేశ ప్రతిష్టను గుర్తించడంతో పాటుగా నైతిక విలువలను పెంపొందించడంలో ఉపయోగపడుతాయని చెప్పవచ్చు.

కళలు, సాహిత్యం, ఆచారాలు, సంప్రదాలు, భాషా వ్యక్తీకరణలు, కళాఖండాలు మొదలైన వారసత్వ సంపదలను కలిగిన మహత్తర సంస్కృతికి భాండాగారం మన భారతదేశం. కేవలం భారతీయులే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కోట్లమంది ప్రజలు భారతీయ విశిష్టతను చాటి చెప్పే వివిధ పర్వదినాలను పాటిస్తూ, సామాజిక, సాంస్కృతిక వైవిధ్యతను ఆస్వాదిస్తూ మన దేశ సంస్కృతీ సంపద ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. వీటన్నిటికీ కారణం భారతీయ జానపద విజ్ఞానం కారణమని చెప్పవచ్చు. జానపద విజ్ఞానం ద్వారా విద్యార్థుల్లో తమ సొంత సాంస్కృతిక చరిత్ర, కళలు, భాషలు, ఆచార, సంప్రదాయాలు, నమ్మకాలు పరిజ్ఞానంతోపాటు, సాంస్కృతిక గుర్తింపు, చైతన్యం, ఆత్మగౌరవం పెంపొందింపజేస్తాయి.

- భారతదేశాన్ని ప్రపంచంలోనే మహా విజ్ఞాన శక్తిగా మార్చటమే లక్ష్యంగా రూపొందించబడిన జాతీయ విద్యా విధానంలో వీటన్నిటిపట్ల విద్యార్థులు అవగాహనను, అంకితభావాన్ని కలిగి ఉండాలనే దృక్పథం కనిపిస్తుంది. కాబట్టి జానపద విజ్ఞానాంశాలను చదువుకోలేదంటే నేటితరం నుండి భవిష్యత్

తరాలవారు చాలా విషయాలను తెలుసుకోలేరు. అదేవిధంగా జానపద విజ్ఞానం గురించి, సంస్కృతి మూలాలను అధ్యయనం చేయకపోతే ఇతర సామాజిక శాస్త్రాలు ముఖ్యంగా చరిత్ర, సామాజిక శాస్త్రం, వివిధ కళలకు చెందిన శాస్త్రాలు, వైద్య శాస్త్రం వంటి ఆధునిక శాస్త్రాల్లో అసంపూర్ణత కనిపిస్తుంది. ఇటువంటి భారతీయ కళలను, సంస్కృతిని ప్రాథమిక స్థాయి నుండి అన్ని స్థాయిల్లో నేర్పాలనే భావన కనిపిస్తుంది.

- జానపద విజ్ఞానాన్ని అధ్యయనం చేయడమంటే ప్రాచీన భారతీయ సమాజం, ప్రపంచంలోని ఆధునిక సమాజాలకు చేసిన సేవను, అందించిన విజయాలను గుర్తించటమే. జాతీయ విద్యా విధానంలో పేర్కొన్నట్లుగా అనుభవపూర్వక అభ్యసనం జరగాలంటే దేశీయ జ్ఞానం ఎంతో అవసరమని పేర్కొనబడింది. జానపద విజ్ఞానశాస్త్రం ప్రకారం దేశీయ పరిజ్ఞానాన్ని జానపదులమే. ఆదివాసుల జీవనవిధానం, దేశవాలీ సంప్రదాయాలననుసరిస్తూ ఖగోళం, వాస్తు, వైద్యం, వ్యవసాయం, సాహిత్యం, కథలు, సామెతలు, పొడుపుకథలు, దేశీయ వినోదాత్మక ఆటలు, క్రీడలు, పర్యావరణం, అడవుల నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం మొదలగు అంశాలను ప్రస్తావిస్తూ మాధ్యమిక స్థాయి విద్యాబోధనలో ఉంచాలనే భావన కనిపిస్తుంది.
- జాతీయ విద్యావిధానం ప్రకారం అధ్యాపకులు కళలు, ఆటలు, స్థానిక భాషలపై పట్టుతోపాటుగా స్థానిక జ్ఞాన సంపదను పరిరక్షించటం, పెంపొందించటం, సంప్రదాయక, స్థానిక కళలు, చేతివృత్తులు, వ్యవసాయ సంబంధిత అంశాలను తెలియజెప్పటానికి స్థానిక గ్రామీణులను సలహాదారులుగా వినియోగించుకోవాలి వీటన్నిటిపై అధ్యాపకుల్లు అవగాహనను పెంపొందింప జేసుకోవాల్సిన అవసరం కనిపిస్తుంది.
- జాతీయ విద్యావిధానంలోని రెండవ విభాగంలోని సృజనాత్మకతను పెంపొందించడానికి ప్రత్యేకించి భారత దేశనికి చెందిన అన్ని రకాల చేతివృత్తులు, కళల గురించిన జ్ఞానంను ఉన్నత విద్యా విధానంలో ప్రవేశపెట్టడం అత్యంత ప్రాముఖ్యమైన అవసరంగా ప్రస్తావించబడింది. అవసరమైతే స్థానికంగా నివాసముండే కళాకారులను ఉపాధ్యాయులుగా నియమించుకొని విద్యార్థులకు అన్ని రకాల కళల ప్రాముఖ్యతను, పరంపరను తెలియజెప్పాలని సూచించడమైనది.
- ఒక సమగ్రమైన బహుశాస్త్ర విషయ పరిజ్ఞానాన్ని ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు అందించే ప్రయత్నం కనిపిస్తుంది. ఉత్తమ అభ్యాస వాతావరణాన్ని నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో దేశానికి గుర్తింపునిచ్చే చరిత్ర, సంస్కృతి, భాషలు, కళలు ఆవిష్కరింపబడే విధమైన విద్య అవసరం. విశ్వవిద్యాలయాల్లో దేశీయ సంస్కృతి లేదా జానపద కళలపై విస్తృతమైన పరిశోధనలు జరపడం వలన దేశ జ్ఞాన స్వభావానికి, అభివిద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పబడింది.
- ఉన్నత విద్యా వ్యవస్థ పరిధిలో, విశ్వవిద్యాలయల్లో సంస్కృతి, వారసత్వ సంపదలు, కళా ఖండాల పరిరక్షణకోసం మ్యూజియంలను, ఆర్ట్ గ్యాలరీలను, అకాడమీలను నిర్వహించి మరిన్ని పురాతన వస్తువులను సేకరించి, ప్రదర్శించి వీటి ద్వారా వైవిధ్యభరితమైన భారతదేశ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు, సందర్శకులకు స్ఫూర్తినిచ్చేవిధంగా ఏర్పాటు చేయాలని పేర్కొనడమైనది. దేశీయ సాహిత్యం, కథలు, కళల ప్రదర్శనలు, ప్రమాదం అంచున్న ఉన్న భాషలను, స్థానిక భాషా సంభాషణలు, జానపద గేయాలు, నృత్యాలు మొదలగు సాంస్కృతిక అంశాలు వెబ్ ఆధారిత వేదికలు, పోర్టల్, వికీపీడియ ద్వారా ఇ-డాక్యుమెంట్ చేసి

భద్రపరచాల్సిన అవసరాని ప్రాముఖ్యంగా పెర్కొన బడింది.

ఈనాడు భాతరదేశంలో కేవలం కొన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, వేళ్లపై లెక్కించగలిగినన్ని ప్రాంతీయ విశ్వవిద్యాలయాల్లో మాత్రమే జానపద విజ్ఞానంపై కోర్సులు, అధ్యయనాలు, పరిశోధనలు నిర్వహించబడు తున్నాయి. అయితే జాతీయ విద్యావిధానం 2020 ప్రణాళికలను గమనిస్తే ఆధునిక సమాజంలో జానపద విజ్ఞానంపై, సామాజిక జీవన విధానాలపై ప్రపంచీకరణ ప్రభావాన్ని అంచనావేస్తూ జానపద ప్రక్రియ అంతరించి పోకుండా అందుబాటులోకి తెచ్చే మహత్తర ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పవచ్చు. జానపద విజ్ఞానంపై యూని వర్సిటీ గ్రాంట్స్ కమీషన్, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు పరిశోధనలకు, అధ్యయనాలు, ప్రాజెక్టు వర్కులుగా చేయడానికి, నిర్వహించడానికి నిధులు సమకూర్చుతున్నాయి. వీటి సహకారంతో విశ్వవిద్యాలయాలు, ఆసక్తి కలిగిన పరి శోధకులు దీర్ఘకాళిక పరిశోధనలు నిర్వహించి సంపూర్ణమైన జానపద విజ్ఞానాంశాలను సేకరించవచ్చు. నేటి విద్యా విధానంలో జానపద విజ్ఞాంశాలను పాఠ్యాంశాలుగా లేదా ప్రత్యేక సబ్జెక్టుగా ప్రవేశపెట్టగలిగితే భారతదేశ మౌలిక విషయాలపైన అవగాహన ఏర్పడుతుంది. వర్తమానం లోనూ వివిధ విశ్వవిద్యాలయల్లోని జానపద విజ్ఞాన శాఖలకు చెందిన ప్రొఫెసర్లు, పరిశోధకులు, పదవీ విరమణ పొందిన సీనియర్ ప్రొఫెసర్లు ఇప్పటికీ పరి శోధనలు చేస్తూ ఉన్నారు, సమాచారాన్ని సేకరిస్తూ ఉన్నారు. మరింతగా క్షేత్రపర్యటనలు, సమాచార సేకరణ, సామూహిక అధ్యయనాలు, డాక్యుమెంటేషన్లు, దీర్ఘకాళిక క్షేత్రపర్యటనలు, సహజీవన క్షేత్రపర్యటనలు ఇంకా జరగవలసిన అవసరముంది. విశ్వవిద్యాలయల్లో జానపద విజ్ఞానాంశాలపై, క్షేత్రపర్యటన విధానాలపై మరింతగా అంతర్జాతీయ, జాతీయ సెమినార్లు, కాన్ఫరెన్సులు, వర్క్ షాప్లు నిర్వహించాలి, విద్యార్థులను జానపద అంశాలపై పరిశోధనలు జరుపటానికి ప్రోత్సాహం కల్పించాలి. జాతీయ విద్యావిధానం 2020 సూచించిన విధంగా జానపద విజ్ఞానాంశాలపై విస్తృతంగా అధ్యయనాలు, పరిశోధనలుజరిగి వ్యాసాలు, గ్రంథాలు, సిద్ధాంత గ్రంథాలను ఆధారంగా చేసుకొని విద్యార్థుల బోధనకు, అభ్యాసానికి పాఠ్యాంశాలుగా ఉపయోగించబడినప్పుడు జానపద విజ్ఞానాధ్యయనం ద్వారా దేశ సంస్కృతి యొక్క ఔన్నత్యాన్ని చాటుతూ అనుభవంతో నిండిన విజ్ఞానాన్ని ప్రపంచానికి అందించడానికి ఉపయోగపడుతుంది.

ఆధారగ్రంథాలు :

1. ఆర్వీ.ఎస్. సుందరం.1983. ఆంధ్రుల జానపద విజ్ఞానం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణలు, హైద్రాబాద్.
2. జి.ఎస్. మోహన్, 2001. జానపద విజ్ఞానధ్యయనం, శ్రీనివాస పబ్లికేషన్స్, బెంగళూరు.
3. జాతీయ విద్యావిధానం 2020 - విద్యా మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తొలి దళిత తెలుగు కథా రచయిత్రి తాడి నాగమ్మ

– డా॥. పెండ్యాల లావణ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

– డా॥. బూసి వెంకటస్వామి
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

తొలి దళిత తెలుగు కథా రచయిత్రి తాడి నాగమ్మ. నాటి సమాజంలో స్త్రీలు చదువుకోవడాన్ని పెద్ద తప్పుగా భావించేవారు. ఆనాటి క్లిష్ట పరిస్థితులను సవాలు చేస్తూ విద్యను పట్టుదలతో అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన నిమ్న జాతీయురాలు. ఆధునిక భావాలతో కథలు, వ్యాసాలు రాశారు. దళిత, స్త్రీ వాద సాహిత్యానికి తొలిమెట్టు వేసిన ఘనత నాగమ్మకే దక్కుతుంది.

తాడి నాగమ్మ 1908 సంవత్సరంలో జులై 6న తూర్పు గోదావరి జిల్లా మామిడికుదురు మండలం, మొరిపాలెంలో బల్లా పుల్లయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. అయితే అది చాలా పరిమితంగానే ఉండేది. తల్లిదండ్రులను ఒప్పించి నాగమ్మ బడిలో చేరింది. బడిలో చేరింది మొదలు పంతుళ్ల నుండి అవమానాలు ఎదుర్కొంటూనే ఉంది. ఎన్ని రకాలుగా అవమానాల పాలు చేసిన ఏమాత్రం నిరుత్సాహ పడకుండా దొడ్డవరం గ్రామానికి చెందిన తాడి వెంకన్నను వివాహం చేసుకున్నారు. పెళ్ళి అయిన తరువాత కూడా విద్యను అభ్యసించారు. భర్త పూర్తి సహకారంతో ఉపాధ్యాయ విద్యను చేపట్టారు. చాలీచాలని జీతంతో భర్త వెంకన్న కుటుంబాన్ని నెట్టుకురాలేకపోయారు. బతుకు తెరువుకై రంగూన్ వెళ్లాడు. ఆమె ఒంటరిగా ఒకవైపు ఉపాధ్యాయ విద్యను అభ్యసిస్తూ మరోవైపు పిల్లల్ని చూసుకునే వాళ్ళు. ఉపాధ్యాయ విద్య శిక్షణలో ఉంటూ కూడా సవర్ణుల అవమానాలను ఎదుర్కొనేవాళ్ళు.

1930 సంవత్సరంలో రంగూన్ వెళ్ళిన భర్త మరణించాడు. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులపాలు చేశాయి. పిల్లల్ని మచిలీపట్నంలోని వేమూరి రాంజీరావు దళితుల హాస్టల్‌లో చేర్పించారు. నాటినుండి ఒంటరి పోరాటం చేస్తూ ఉపాధ్యాయ విద్యను పూర్తిచేసి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. పిల్లల్ని ఉన్నత విద్యలు అభ్యసించేలా తీర్చిదిద్దారు. నాగమ్మ మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా మోరిపాలెంలో లేబర్‌స్కూల్‌లో ప్రారంభించారు. ఆ లేబర్ స్కూల్‌లో పనిచేయడానికి ఎవరు ముందుకు రాలేదు. నాగమ్మ కావాలనే ఆ స్కూల్‌కి ఉపాధ్యాయురాలిగా వెళ్ళింది. ఆమె ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు. సాంఘిక స్పృహ కలిగిన చైతన్యశాలి. బడిలో పిల్లలకు మాత్రమే కాకుండా ఊరివారందికి పాఠాలు నేర్పించారు. సామాజిక సేవలో భాగంగా ఊరిని బాగుచేయించారు. ప్రతి గుడి ప్రక్కన గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. ప్రాథమిక విద్యా సదుపాయాలు అందుబాటులోకి తెచ్చారు. నాగమ్మ ఊరి జనాలకు అత్యవసర చికిత్స సమయంలో ప్రథమ చికిత్స స్వయంగా చేస్తుండేవారు. మంత్రసానులత ప్రత్యేక ప్రసూతి గృహాలు ఏర్పాటు చేశారు. చదువుకునే స్తోమత లేని పేద విద్యార్థులకు తానే ఫీజులు కట్టి మరీ చదివించింది. ఆనాటి సమాజంలో రవాణా సౌకర్యాలు అంతగా లేని సమయంలో ప్రభుత్వ ప్రతినిధులతో చర్యలు జరిపి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయించారు. ప్రజల్లో భారత స్వాతంత్ర్యోద్యమ భావాలు రేకెత్తించేందుకు భజన, బుర్రకథ, నాటకం వంటి జన రంచజక కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించింది. నాగమ్మ సేవలకుగాను అప్పటి ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించింది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడమంటే సామాన్యమైన

విషయంకాదు. కష్టాలను అధిగమించి విజయబావుటా ఎగురవేశారు. ఒకప్పుడు ఆడపిల్లలకు చదువెందుకు అని చీదరించుకుని సూటిపోటి మాటలన్నవాళ్ళే నాగమ్మకు బ్రహ్మరథం పట్టారు.

నాటి స్వాతంత్ర్యపోరాట ఉద్యమంలో భాగంగా గాంధీజీ కోస్తా జిల్లాల్లో పర్యటించారు. గాంధీజీ నిర్వహించిన ప్రతిసభలో నాగమ్మ ఉత్సాహంతో పాల్గొనేవారు. గాంధీజీతో నేరుగా సంభాషించింది. గాంధీ ఉపన్యాసాలకు నాగమ్మ గాంధీవాదిగా మారిపోయింది. రాజమండ్రిలోని దళిత చైతన్య ఉద్యమాలు ఆమెను పట్టి కుదిపేశాయి. కుసుమధర్మన్న వంటి దళిత కవులు, ఆదిఆంధ్ర మహాసభలు, హరిజన్ సేవక్ సంఘ్ వంటి సంస్థలు నాగమ్మను ఆలోచింపజేశాయి. తనలో ప్రశ్నలు రేకెత్తేలా చేశాయి. పుస్తకాలు చదవడం ప్రారంభించింది. పుస్తకాలు ప్రాపంచిక జ్ఞానాన్ని అందించడమేకాక మెదడు పదునెక్కేలా చేశాయి. కులపరమైన అవమానాల అనుభవాలు వాస్తవికతా కోణాల్ని ఆవిష్కరించాయి. తన మెదడులో మెదలిన ఆలోచనలకు అక్షరరూపం దాల్చాలని కలంపట్టి కథలు రాయటం ప్రారంభించారు.

సమకాలీన సామాజిక, రాజకీయ ఉద్యమాల నేపథ్యంలో రచనా రంగంలోకి అడుగుపెట్టి నాగమ్మ రాసిన తొలికథ 'ఇంకెక్కడి జయము' 1934 సంవత్సరం 'గృహలక్ష్మీ' పత్రికలో ప్రచురించబడింది. దళిత వనిత రచించిన తొలి తెలుగు దళిత కథ. ఈ కథాంశంలో తండ్రి చనిపోవడంతో విశ్వవిద్యాలయ విద్యను మధ్యలోనే ఆపేసి మహేశ్వర చంద్రుడు తమ సంస్థానానికి అధిపతిగా పట్టాభిషిక్తుడౌతాడు. అతి చిన్న వయసులోనే ఆ ప్రాభవమును చూసిన మహేశ్వరుడు అనుభవం లేక పాశ్చాత్య మోజులో పడి, కీర్తికాంక్షతో విపరీతంగా డబ్బును ఖర్చు చేస్తాడు. గొప్పలకు పోయి దానధర్మాలు చేసి దివాలా తీస్తాడు. బతుకు తెరువు కోసం జట్కా బండిని నడుపుకున్నాడు, అనవసర ఆర్భాటాలకూ లేనిపోని భేషజాలకు పోయి దానధర్మాలు చేసి రోడ్డున పడిన జమిందారు కథ చెప్పబడింది.

నాగమ్మ రెండవ కథ 'ఒక ముద్ద' కథాంశంలో భాగంగా జాతీయోద్యమకాలంలో ఒక మహిళ వలస వాదానికి వ్యతిరేకంగా విదేశీ వస్త్ర బహిష్కరణ చేయాలని నాగరికున్ని కోరుతుంది. అతడు ప్రతిఫలంగా ఒక ముద్ద ఇవ్వమని కోరతాడు. దానికి ఆ యువతి 'నాకిద్దరు అన్నలున్నారు. అనుదినము నన్ను ముద్దిడుకుని ఆశీర్వదించి శాంతి సమరమునకు పంపుతున్నారు. విదేశీ వస్తు వ్యామోహంలో పడి కొట్టుకుపోతున్న సోదరుడిని రక్షించాల్సిన అవసరముంది. నువ్వు నా మూడవ తోబుట్టువు, అన్నా! రమ్ము ఒకటి కాదు కావలసినన్ని గొనుము' అనడంతో ఆ యువకుడు నిశ్చేష్టుడౌతాడు. 'ముద్ద' అనేది ఒక మానవీయమైన స్పర్శ. ఈ కథలో రచయ్తినెరి ముద్దుకన్న మగ విలువల్ని అవలీలగా తీసిపారేస్తుంది. నల్లపొద్దు దళిత స్త్రీల సాహిత్యం వచ్చేదాకా ఇలాంటి అద్భుతమైన కథా సాహిత్యం ప్రపంచానికి అంటరానిదయింది. ఈ కథలో ఆ మహిళ దళిత మహిళ అయినందువల్లనే ఆ నాగరికుడు ముద్దు అడిగి తన అగ్రకులాధిపత్యాన్ని ప్రదర్శించాడు. అగ్రకుల మహిళల్ని అలా అడిగే సాహసం వీళ్ళు చేసి వుండదు. ఈ కథలో కులజెండర్ చర్చ, ఉద్యమాల్లో కూడా ఎటువంటి ఆధిపత్య మగస్వామ్యాల వికృత చేష్టలుంటాయనేది నాగమ్మ వెల్లడించి తన సమాధానంతో ఒక గొప్ప మానవీయ విలువను చాటిచెప్పారు. అలాగే ఉద్యమకారులకు వుండవలసిన సమయస్ఫూర్తిని, త్యాగనిరతిని ఈ కథలో తెలియజేశారు.

నాగమ్మ రచించిన మరొక కథ 'సందిగ్ధం' ఈ కథలో కెయిన్‌లాంగ్, సిసీలియా ప్రధాన పాత్రలు. వీరిద్దరు ప్రేమికులు. కెయిన్‌లాంగ్ జపాన్ దేశీయుడు. రాజరికమును పెంపొందించుటకై స్థాపించబడిన సంఘానికి ఉపాధ్యక్షుడు. సిసీలియా ఇంపీరియలిజమ్‌ను నాశనం చేసి, కమ్యూనిజమ్‌ను వ్యాపింపజేయటానికి ఏర్పాటైన రహస్య విప్లవ సంఘం యొక్క కొరియా దేశాలఖాశకు అధ్యక్షురాలు. ఈ రెండు శత్రు శిబిరాలకు

చెందిన యువతీ యువకుల మధ్య ఏర్పడిన ప్రేమ, ఆ ప్రేమ, ఆ ప్రేమ ఎలా ఫలించింది, ఫలించిన ప్రేమ ఎలా విఫలం చెందిందో వివరించారు.

'ప్రేమ సమస్య' కథలో మేరీ కోటీశ్వరుడైన ఒక యూదుని కుమార్తె. జర్మన్ సేనాని కుమారుడైన ఆల్బర్ట్‌ను ప్రేమిస్తుంది. అల్బర్ట్‌ను ఆర్థిక ఇబ్బందుల్లో మేరీ ఆదుకుంటుంది. జర్మన్ నాయకుడిగా వచ్చిన హిట్లర్ యూదులను చిత్రహింసలు పెట్టడంతో అనేకులు విదేశాలకు పారిపోయారు. యూదులతో సంబంధాలను పెట్టుకున్న వాళ్ళను అతిభయంకరంగా శిక్షించేవారు. ఆల్బర్ట్ పరిస్థితులకు భయపడి మేరీకి దూరంగా ఉంటాడు. నాజీలకు చిక్కిన మేరీ భూగృహంలో బందీగా చిక్కినను హింసలుపడి మరణిస్తుంది. దీనితో కథ ముగుస్తుంది. నాగమ్మ ప్రతికథలోను ప్రపంచ చరిత్ర, ప్రపంచ రాజకీయాలను ప్రస్తావించడం విశేషం. మనకు పై రెండు కథల్లోను విదేశీ నేపథ్యం కనిపిస్తుంది. మొదటి కథలో కథానాయకుడి విదేశీ యాత్రను, రెండవకథలో స్వాతంత్ర్యానికి సంబంధించి ప్రపంచ చరిత్రను తెలియజేశారు.

వర్ణవ్యవస్థ గురించి 'సందిగ్ధం' కథలో "తెల్లజాతుల తేజరిల్లుటకును, వర్ణజాతులు వంగి తిరుగుటకును సృష్టింపబడినవని నమ్మువారెందరులేరు? అని ప్రశ్నించారు అలాగే ప్రేమ సమస్యలో 'నరకమనునది ఎచ్చటనో లేదు. యూదులకు జర్మనీదేధము నరకము, నీగ్రోలకు అమెరికా దేశము నరకము, భారతీయులకు దక్షిణాఫ్రికా నరకం మాలలకు హిందూదేశమే నరకము అని తమ నిశ్చితాభిప్రాయాన్ని తెలియజేశారు. అంటే ఇక్కడ భగవంతుడు ఎంతో ప్రేమతో ప్రేమతత్వంతో ఈ లోకాన్ని సృష్టించాడు. లోకంలో ఉంటే మనుషులు కూడా అటువంటి ప్రేమతత్వాన్ని ఒకరిపట్ల మరొకరు కలిగి ఉండాలన్నారు. అయితే కొన్ని స్వార్థపూరిత శక్తులు ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి యుద్ధాలకు పురికొలిపాయి. జర్మనీ యూదులు, నీగ్రోలకు అమెరికా, భారతీయులకు దక్షిణాఫ్రికా వంటి దేశలు పరస్పరం ఆధిపత్యం పోరులో తలపడుతుండేవారు. ప్రపంచ దేశాలు ఆధిపత్యం పేరుతో అగాధాలను సృష్టిస్తుంటే మన భారతదేశం మాత్రం కులం అనే పిచ్చిలో పడి అభివృద్ధినే మరిచి పోయింది. ఒకప్పుడు భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా ఉండేది. నేడు కేవలం రెండే రెండు భారతదేశాన్ని శాసిస్తున్నాయి. ఒకటి మతం, రెండు కులం. నాగమ్మ యుద్ధాలకి, మతానికి చక్కటి విశ్లేషణ గావించారు. యుద్ధాల భీభత్సాన్ని, కులమతాల వివక్షలను కథలకి వస్తువులుగా తీసుకుని నాటి పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు కథల రూపంలో చూపించారు. నాగమ్మ గారి రచనలు చదువుతుంటే కళ్ళముందు చిత్రాలు సాక్షాత్కరిస్తాయి.

తాడి నాగమ్మ కథలతోపాటు నాటికలు కూడా రచించారు. అందులో 'సమాధులపై సౌధమును నిర్మించ వద్దు' అనే నాటికలో కథా నాయకుడు తను తప్ప ఇతరులెవ్వరూ బాగుపడకూడదనే స్వార్థపరుడు. ఇతరుల అవకాశాలను, జీవితాలను నాశనం చేసి తన భవిష్యత్తును నిర్మించుకుంటాడు. చివరకు సమాధాలపై సౌధమును నిర్మించవద్దు' అనే గుణపాఠాన్ని నేర్చుకుంటాడు. ఈ నాటికతోపాటు మూడు ఉపన్యాసాలున్నాయి. స్త్రీని అగౌరవపరచి హింసించిన వ్యక్తిగాని, సంఘం కాని, మహా సామ్రాజ్యము గాని ఈ పృథ్విపై వర్ధిల్లుటవట్టిది. స్త్రీ కన్నీటిచే విశ్వమే కరిగిపోవును" అని ఒక వ్యాసంలో తెలియజేశారు. కాలం మారిన కొలది, విజ్ఞానం పెరిగిన కొలది, మానవుల సంబంధములలో వచ్చిన, వస్తున్న మార్పులను వివరించడం మరో వ్యాసంలో కనిపిస్తుంది. విజ్ఞానం వలన సమకూరిన సాధనా సంపత్తి, ఆయుధాల తయారీ మానవ వినాశనమునకు దారి తీయడం విచారకరమని మరో వ్యానంలో తెలియజేశారు. తులనాత్మక విశ్లేషణతో కూడిన ఈ వ్యాసాలు విజ్ఞాన దాయకంగా ఉన్నాయి. నాగమ్మ రాసిన మరికొన్ని రచనల్లో స్త్రీ కన్నీరు, మానవ సంబంధములు, ప్రపంచఘోష -

మానవ విప్లవము ఈ రచనలు పాఠకుడికి లోక జ్ఞానమంతా ప్రవాహమై పారుతున్నట్లుంటుంది.

నాగమ్మ చిన్ననాటి నుండి కూడా స్వేచ్ఛా, స్వతంత్ర భావాలు కలిగిన స్త్రీగా పెరిగారు. ఎక్కడాకూడా చదువుకు ఆటంకం కలిగించకుండా కేవలం విద్యపైనే దృష్టి పెట్టింది. ఆడపిల్లలకి చదువు అవసరమా అని హేళన చేసినవాళ్ళందరి నోర్లు కట్టిపడేశారు. భర్త చనిపోయిన ఆ బాధ నెక్కడా కనిపించనీయకుండా పిల్లల్ని హాస్టల్‌లో ఉంచి చదివించింది. అన్ని బాధలు అనుభవిస్తూ కూడా అతికష్టం మీద ఉపాధ్యాయ శిక్షణను పూర్తిచేసి ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. ఉద్యోగంలో చేరే ముందే ఎవరు వెళ్ళటానికి ఇష్టపడని ఊరు వేయించుకుని అక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఊరిని, జనాన్ని మార్చివేసి ప్రగతిపథంవైపు నడిపించారు. భారత స్వతంత్ర పోరాటంలో తన వంతు పాత్రను పోషించింది. నిమ్నజాతుల ఉద్ధరణకు పూనుకుని అనేక కథలు నాటికలు, ఉపన్యాసాలు రచించారు.

ముగింపు :

తాడి నాగమ్మ చరిత్ర పుటల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న యోధురాలు. నాటి సమాజంలోని కులాధిపత్యాన్ని, పురుషాధిపత్యాన్ని ధిక్కరించిన మహాజ్ఞాని. నేటికాలంలో కూడా సాధ్యంకాని అభ్యుదయాన్ని అప్పటికాలంలోనే సాధించిన వీర నారీమణి. స్త్రీ జాతికి మణిహారమైన తాడి నాగమ్మ బడుగు బలహీన వర్గాల వారికి సేవ చేస్తూ 1990 సెప్టెంబర్ 13న పరమపదించారు.

ఆధారగ్రంథం :

1. తాడి నాగమ్మ కథలు - రచనలు, సింగిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీనివాస్ సబాల్ర్న్ రీసెర్చ్ సెంటర్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పరిశోధన మౌలిక విలువలు

- ముండలోజు నర్సింహస్వామి, పరిశోధక విద్యార్థి, తెలంగాణ విశ్వవిద్యాలయం, డిచ్‌పల్లి, నిజామాబాద్, తెలంగాణ.

ప్రాచీన కాలంలో తెలుగులో వాఙ్మయ పరిశోధనలు లేవని చెబితే దోషమేమీకాదు. ఆనాటి ఏ ఇతర భారతీయ భాషలలోనూ పరిశోధనలు ప్రారంభం కాలేదు. మన దేశానికి యూరోపియన్ జాతుల వారు ప్రధానంగా ఇంగ్లీష్‌వారు వచ్చిన తర్వాతనే పరిశోధనలు మొదలయ్యాయి. కలకత్తాలో ఉన్నత ఉద్యోగ నిమిత్తమై వచ్చిన పండితులైన తూర్పు ఇండియా కంపెనీ అధికారులు ముమ్మరంగా పరిశోధనలు ప్రారంభించడం ఆనాటి విశేషం. వీరికి నాటి భారతీయుల పట్ల చులకన భావము ఉన్నా భారతీయ భాష సంస్కృతులపై ఎంతో కొంత గౌరవం ఏర్పడింది. ఒకవైపు ఇండో ఆర్యన్ కుటుంబంలోని సంస్కృతంపైన ద్రవిడ భాష కుటుంబంలోని తమిళం విషయంలోనూ గొప్ప పరిశోధనలు 19వ శతాబ్దంలోనే ప్రారంభమయ్యాయి. తెలుగులో కల్నల్ కాలెన్ మెఖంజీ చారిత్రక వాఙ్మయ పరిశోధనల విషయంలో ఆనాటికి కొత్త మార్గాన్ని నిర్మించారు. వాస్తవానికి ఆయన తూర్పు ఇండియా కంపెనీలో సర్వేయర్ ఐనా గ్రామచరిత్రల పట్ల చూపిన ఆసక్తి నిరూపమానం. అవి ఇప్పుడు కైఫియత్తుల రూపంలో అమూల్యమైన సంపదగా ఇప్పుడు మనకు మిగిలాయి. ఇక సి.పి. బ్రౌన్ తెలుగు వారికి పాఠ పరిష్కార పరిశోధనల ద్వారా ప్రాతఃస్మరణీయులయ్యారు. ఆయన ఆనాడు గనుక శ్రద్ధాసక్తులతో ఈ పని చేయకపోయి ఉంటే అనేక రచనలు మనకు అందుబాటులోకి వచ్చేవి కావు. ఇట్లా మెఖంజీ, బ్రౌన్ ఉభయులు పరిశోధన ఆకాశంలో తొలి సూర్యచంద్రులు.

ప్రస్తుత వ్యాసం ఉద్దేశ్యం తొలితరం పరిశోధకులు తమ పరిశోధనల్లో సాధించిన మౌళికత వారి ఆదర్శాల ద్వారా ఏర్పరచిన ప్రామాణికత ఈ క్రమంలో వారికి పరిశోధనల ఉపకరణాలుగా అరుదైన అంశాలే ఆధారము అయ్యాయి. రెండవ శ్రేణి లేదా మూడవ శ్రేణి ఆధారాలను వారు ఏనాడూ స్వీకరించలేదు. ఒక రచనలోని అనేక అంశాలను రూఢిపరిచే సందర్భంలో ఆయా గ్రంథాలకు సంబంధించిన ప్రతులను తైపారు వేసిన సందర్భాలు ఎన్నో కనిపిస్తాయి. దాదాపు 40 భరత నాట్య శాస్త్ర ప్రతులను తైపారు వేసిన మహా పరిశోధకులు మానవల్లి రామకృష్ణ కవి. నాట్యశాస్త్ర ప్రతికి పరిపూర్ణ రూపాన్ని కల్పించారు. ఆయన తెలుగులో తొలిదేశీయ పరిశోధకుడు అనడం సముచితం. విజ్ఞానసర్వస్వకర్త కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తెలుగు పరిశోధనల్లో ఇంకా గొప్ప గుర్తింపును పొందక పూర్వమే మానవల్లి గారు ఈ దిశలో విశేష కృషి చేశారు. 1895లో మద్రాస్ మహా నగరంలో తెలుగు భాషా - సాహిత్యాలపై ఆయన చేసిన ప్రసంగ వ్యాసం ఒక అద్భుతం.

ప్రముఖ పరిశోధకుడు కుర్ర జితేంద్రబాబు అభిప్రాయం ప్రకారం మానవల్లి వారు తెలుగు వారికి దాదాపు 700 ల క్రొత్త రచనలను పరిచయం చేశారు. మానవల్లి 10వ శతాబ్ధపు సంస్కృతపు నాటకకర్త దిఙ్నాదుడు రచించిన 'కుందమాల'ను వెలుగులోకి తీసుకొనిరావడం ఒక అద్భుతం అన్నాడు మహాపండితుడు రాహుల్ సాంకృత్చ్చాయన్. తాళపత్ర గ్రంథాల సంశోదన ఒక రాజసూయయాగం వంటిదని దానిని మానవల్లి వారు ఎంతో నేర్పుతో నిర్వహించారని ప్రముఖ పరిశోధకుడు తిరుమల రామచంద్ర తాను రచించిన 'మూడు వాఙ్మయ శిఖరాలు' అనే గ్రంథంలో నివాళి పలికారు. తాను ప్రతిపాదించే అంశాలకు తిరుగులేని రీతిలో ఆధారాలు చూపించడం తన అభిప్రాయానికి స్థిరంగా కట్టుబడి ఉండడం మానవల్లి వారి సహజ లక్షణం.

వేటూరి ప్రభాకరశాస్త్రికి ఈ విశిష్టమైన గుణాలు ఉండేవి. ఐతే ఇతరుల వాదనలను కూడా సాలోచనతో ఆహ్వానించే మంచిగుణం ఆయనది. ఆయన సంప్రదాయ గ్రంథాల సంశోధన కోసం తంజావూర్ సరస్వతీ మహల్ గ్రంథాలయంలో అధ్యయణాలు జరపడం ఒక కోణమైతే పల్లెమాటలలోని తియ్యదనాన్ని ప్రపంచానికి తెలియజేప్పేందుకు గ్రామసీమలను పర్యటించడం మనేది మరొక కోణం. వేటూరి వారు తాము శోధించిన తరువాత లభించిన వాస్తవాన్ని స్పష్టంగా ప్రతిపాదించేవారు ఇందుకొక ఉదాహరణ 'క్రీడాభిరామాన్ని' శ్రీనాథుడే రచించాడని బలంగా ప్రకటించడం ఈ అంశంలో ఆయన మానవల్లితోను విభేదించారు. చాటుపద్యం 'మణిమంజరి'ని వేటూరు వారు తెలుగు కవితాభిమానులకు అందించిన ఒక కానుకగానే భావించాలి. ప్రధానంగా కవుల పుట్టుపూర్వోత్తరాల విషయంలో ప్రాంతీయ అభిమానాలకు తావు ఉండవకూడదని జయంతి వారి నిష్కర్ష. వాస్తవానికి ఆయన ఆనాటి బ్రిటీష్ సర్కారులో జాయింట్ కలెక్టర్ స్థాయి ఉద్యోగి ఐతే వాఙ్మయ పరిశోదనల పట్ల అపారమైన ప్రతీ. గ్రాంథిక భాషను ఖచ్చితంగా పాటించే కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు అధినేత వేల పుటలు రచించిన కృషీవళులు. ఆయనది కోస్తాంధ్ర ప్రాంతం ఐనా సరే వేములవాడ భీమకవిది ద్రాక్షారామం కాదని నేటి సిరిసిల్లా జిల్లాలోని వేములవాడ ఆ కవి పుట్టిన ఊరు అని గట్టిగా వాదించిన సత్యవాది జయంతి రామయ్య. అంతేకాదు పోతన జన్మస్థలం నాటి నిజాం రాష్ట్రంలోని 'బమ్మెర' అని కూడా ఆయన నిర్ద్వంద్వంగా ప్రకటించారు. ఇందుకు అవసరమైన ఆధారాల కొరకు ప్రముఖ పరిశోధకుడు దూపాటి వెంకట రమణాచార్యులను బమ్మెరకు పంపించారు. పరిశోధకులకు ప్రామాణికత మాత్రమే ప్రాణము అని ప్రాంతీయ అభిమానాలు ఉండకూడదని జయంతి రామయ్య నిరూపించారు.

శాసనాలు, నాణేలు, తాళపత్ర గ్రంథాలను, పూర్వ కాలంలో ప్రజానికం ఉపయోగించిన విశేషమైన వస్తు సామగ్రి, చిత్ర లేఖనాలు, శిల్పాలు, జానపద అంశాలు మొదలుగునవి. పరిశోధనకు ఎంతో ముఖ్యము అని చాలామంది విద్వాంసులు తమ జీవన కృషి ద్వారా నిరూపించారు. 1930లో వరంగల్‌లో ఆంధ్ర ఇతిహాస మండలి సారధ్యంలో కాకతీయ వర్ధంతి ఉత్సవాలు నిర్వహించ బడ్డాయి. ప్రముఖ పరిశోధకుడు దూపాటి వెంకట రమణాచార్యులు నాటి సభల్లో కీలక సామగ్రిని ప్రదర్శనల్లో నిలిపారు. తొలి దశలో జయంతి రామయ్య ప్రోత్సాహంతో పరిశోధనారంగంలో నిలబడ్డాడు దూపాటి వెంటక రమణాచార్యులు. తరువాత కాలంలో ఆయన లక్ష్మణ రాయ పరిశోధక మండలికి ఒక ఆధారస్తంభంగా ఎదిగాడు. ఆ కాలంలో అంటే 1920 వ దశకం చివరి రోజుల్లో ఆనాటి నిజాం రాష్ట్రంలో నలుమూలల్లో పర్యటించి దూపాటి అనేక తాళపత్ర గ్రంథాలను మరియు శాసనాలను సేకరించారు. ఆదిరాజు వీరభద్రరావు ఆ తరానికి చెందిన మహోన్నత పరిశోధకుడు. అనేకమంది ఇదివరకే వెల్లడించిన అంశాలను చెప్పకుండా కొత్త సత్యాలను వెలికితీయడం గొప్ప పరిశోధన అన్నది అందరు అంగీకరించేదే. ఇదే ఆదిరాజు వారి 'షితాబుఖను' అను ఓరుగల్లును ఏలిన 'సీతాపతిరాజు చరిత్ర' అనే గ్రంథ రచన ద్వారా అర్థం అవుతుంది.

మల్లంపల్లి సోమశేఖరశర్మ కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే చదువుకున్నాడు. ఆయనకు విశ్వనాథ సత్యనారాయణ 'ఆంధ్రప్రశస్తి' కావ్యాన్ని అంకితం ఇచ్చాడు. సోమశేఖరశర్మ ఆయన చరిత్రతోపాటు సాహిత్య పరిశోధనల్లోనూ అందెవేసినచేయి అన్నది జగద్విదితం. కాకతీయులనాటి సంగీత విశేషాలపై ఆయన రచించిన ఒక్క వ్యాసం చాలు. ఆయన పరిశోధన పాఠవాన్ని అంచనా వేయడానికి, ఆయన ఈ వ్యాస రచన కోసం అనేక ప్రాంతాలు తిరిగి ఆయా ప్రాంతాలలోనూ ఆలయ శిల్పాలలోని వాద్య పరికరాలను నిశితంగా పరిశీలించిన

తరువాతనే ఆధారాలతో సహ వ్యాసం రచించారు. నేలటూరి వెంకటరమణయ్య (విజయనగర రాజులు), పుచ్చా వాసుదేవపరబ్రహ్మశాస్త్రి (కాకతీయులు), బి.ఎన్.శాస్త్రి (విష్ణుకుండినులు), సురవరం ప్రతాపరెడ్డి (ఆంధ్రుల సాంఘిక చరిత్ర, రామాయణ విశేషాలు), బిరుదురాజు రామరాజు (జానపద గేయ వాఙ్మయం), చిలుకూరి నారాయణరావు (తెలుగు భాషా చరిత్ర-తెలుగు సాహిత్యంలో తొలి డాక్టరేట్‌ను చేసిన పండితుడు), కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (హిందూ మహాయుగము, మహమ్మదీయ మహాయుగము), చిలుకూరు వీరభద్ర రావు (ఆంధ్రుల చరిత్రము) వీరందరూ తెలుగువారు, చిరకాలం గుర్తుపెట్టుకోవల్సిన పరిశోధకులు. ప్రామణికతను తమ పరిశోధనలకు ప్రాణంగా భావించిన వారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆంధ్ర దార్శనీకులు

– డా॥. వెనపల్లి వెంకటరెడ్డి, శాఖాధిపతి, తత్వశాస్త్ర విభాగం, ప్రభుత్వ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం.

అన్వేషణులు ణులు, విచారాల భిన్న రూపాల ఫలితాలే భారతీయ దర్శనాలు. పరమత తత్వాన్ని దర్శించుటమే దర్శనమనబడుతుంది. అంటే యదార్థాన్ని సాక్షాత్తుగా గ్రహించడం భారతీయులు పరమార్థ న్వేషణను, జ్ఞానాన్ని దర్శనమన్నారు. ఇటువంటి భారతీయ దార్శనీకులలో ఆంధ్రదేశం నుండి దర్శన శాస్త్ర అభివృద్ధికి, అన్వేషణకు దోహదపడిన కొంతమంది దార్శనీకులును గూర్చి తెలుసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది.

మానవ ఆలోచన ప్రారంభమైన నాటినుంచి ఒక సమస్య అని వెంటాడుతూనే ఉంది. అదే అతి భౌతిక శక్తిని గూర్చిన వివరణ ఎలా ఇవ్వవలెను అని. ఈ విధమైన ఆలోచనా క్రమంలో దార్శనికులు మధ్య భగవంతుని ఉనికిని గూర్చి అంగీకరించడం లేదా నిరాకరించడంతో తాత్విక అన్వేషణ కొనసాగుతుంది భగవంతుని ఉనికిని అంగీకరించే వారిని ఆస్తికులు నిరాకరించే వారిని నాస్తికులు అని సంబోధించడం జరుగుతుంది.

ఆంధ్రుల చరిత్రను సంగ్రహముగా పరిశీలించిన ఐతరేయ బ్రాహ్మణము మొదలుకొని 1200 సంవత్స రముల వరకు ఆంధ్రుల పూర్వయుగ చరిత్ర చిలుకూరి వీరభద్రరావు గారు ఆంధ్రుల చరిత్రలో పేర్కొన్నారు. ఈయన ఆంధ్రుల చరిత్రను మూడు భాగాలుగా 1910, 1912, 1916లలో ఇతిహాస తరంగిణి పేరుతో ప్రచు రించారు. అయితే ఆంధ్రుల చరిత్ర క్రీస్తు పూర్వం 10,000 - క్రీస్తు 8.000 నాటి పాతరాతి యుగం నుంచి లభించిన ఆధారాలలో తెలియుచున్నది.

ఆంధ్ర శబ్ద ఉత్పత్తి దాని ప్రయోగం అనేక రకాలుగా ఉన్నది. ప్రాచీనాంధ్రులు నివసించిన ప్రాంతాన్ని గురించిన వర్ణనలు అనేకం ఉన్నాయి. దండకారణ్య ఈ ప్రాంతంలో ఆంధ్రులు ఉండే వారిని రామాయణంలో ఉంది. ఆంధ్రులను ఒక విశిష్టమైన జాతివారుగా ఐతరేయ బ్రాహ్మణం, మహాభారతం, రామాయణం వర్ణించాయి. ఇటువంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆంధ్రజాతిలో కూడా అనేకమంది తాత్విక ఆలోచనలు కొనసాగించి, దర్శనశాస్త్రవృద్ధికి దోహదపడినారు. ఆంధ్ర దేశాన్ని వేంగీ దేశమని, త్రిలింగ దేశమని వ్యవహరించడం జరిగింది. దార్శనిక ప్రగతికి ఆంధ్రులు చేసిన కృషి ప్రశంసనీయం. ఇందులో ముఖ్యమైన వారు ప్రబంధ యుగకర్తలు, భక్తి శతక కర్తలు ఉన్నారు. భారతీయ దర్శనశాస్త్రవృద్ధికి ఆంధ్రులు చేసిన సేవలు గురించి తెలుసుకునే ముందు ఈ వాక్యాన్ని తిక్కన మహాకవి భారతాన్ని తెలుగులోకి అనువదించి చెప్పినది "శ్రీయన గౌరీ నా బరుగు చెల్వక... హరిహరంబగు రూపము దాల్చి" అని మొదలుపెడతాడు . అంటే శైవాన్ని, వైష్ణవాన్ని సమ దృష్టితో చూడడం 13వ శతాబ్దం నాటికి ఆంధ్రులలో ఉంది. అదే విధంగా కీ.శ. 7-8 శతాబ్దాల మధ్యకాలంలో యావత్భారతదేశాన్ని పర్యటించి అద్వైతాన్ని స్థాపించిన శ్రీ శంకరాచార్యులవారు కూడా మత సామరస్యానికి కృషిచేశారు. దీనినిబట్టి మనకు అర్థం అవుతుంది ఏమనగా భారతదేశంలో తత్వ శాస్త్ర వికాసానికి, మత విలువల వ్యాప్తికి చేసిన సాహితీ సేవ చాలా గొప్పది.

జగత్తులో ఎంతో పేరుగాంచిన ఆంధ్ర తాత్వికుల్లో కొంతమంది గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది.

1) అపస్తంబుడు (ధర్మశాస్త్ర కర్త), 2) ఆచార్య నాగార్జునుడు(బౌద్ధ మత ప్రవక్త), 3) ఆచార్య దేవుడు (బౌద్ధ తార్కికుడు), 4) దిఙ్నాగుడు (బౌద్ధ దార్శనికుడు), 5) ధర్మకీర్తి (బౌద్ధ తార్కికుడు), 6) శాయనా ఆచార్యుడు (వేదాలకు భాష్యం రాసిన వాడు) 7) కుమారిలభట్టు

(కర్మ వాది), 8) విద్యారణ్యుడు (అద్వైత వేదాంతి) 9) అప్పయ్య దీక్షితులు (అద్వైత వేదాంతి) 10) వల్లభాచార్యుడు (భక్తివేదాంతి), 11) కంద గంగా చార్య (వేదాంతి). 12) చిత్సుకాచార్య (అద్వైత వేదాంతి) 13) నింబార్కాచార్య (వేదాంతి), 14) అన్నం భట్టు (తార్కికుడు) 15) రాధాకృష్ణ పండితుడు (అద్వైత వేదాంతి), 16) జిడ్డు కృష్ణమూర్తి (చైతన్య వాది), 17) ఆచార్య పి.టి. రాజు (పాశ్చాత్య దేశాల్లో భారతీయ చింతన బోధకుడు) 18. ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి (దార్శనిక సమన్వయ కృషివలుడు). మీరు అందరూ ఆంధ్రులే. వీరందరూ తత్వశాస్త్ర అభివృద్ధికి, వికాసానికి కృషి చేసిన వారే. అయితే వీరిలో కొందరు గురించి ఈ వ్యాసంలో ప్రస్తావించుకుందాం.

ఆచార్య నాగార్జున :

ఆంధ్ర దేశంలో పుట్టి యావత్ భారతదేశం మరియు ప్రపంచ దేశాల్లో కొనియాడబడిన తాత్వికులు ఆచార్య నాగార్జునుడు, శంకరభగవత్పాదులవారు చెప్పుకోదగిన వారు. వారి ప్రతిభ పాండిత్యము ,దార్శనికత వారిని అంత గొప్ప వారిగా చేశాయి. నాగార్జునుని గూర్చి మనకు తెలియజేసిన గ్రంథాలు '' సుద్దుల చరిత్ర'', ''బౌద్ధ మత చరిత్ర'', ''బౌద్ధుల చరిత్ర గ్రంథాలు'' ఇవి అనేక ఇతర భాషల్లోనూ ఉన్నాయి.

క్రీస్తు శకం 2వ శతాబ్దంలో శాతవాహనులు పరి పాలించారు. శాతవాహనులు గొప్పవాడైన గౌతమిపుత్ర శాతకర్ణి బౌద్ధ మతాన్ని ఆదరించాడు. కుమారి దేవుడు హుయాన్ స్సాంగ్ అనేవారు నాగార్జున జీవిత చరిత్రను గురించి రాశారు. శ్రీ పర్వత ప్రాంతాల్లో ఒక బ్రాహ్మణ దంపతులకు నాగార్జునుడు పుట్టాడు. అల్పాయుష్కుడు అయినందువల్ల తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోలేదు. కానీ ''అపరిమితాయుర్ ధారిణి '' మంత్రాన్ని ఒక సిద్ధుని వద్ద అభ్యసించి దాదాపు 70 సంవత్సరాలు జీవించాడు. బౌద్ధ మతాన్ని స్వీకరించి ప్రజ్ఞా పారమిత గ్రంథాలు అనేకం రాశాడు. కనిష్కుడు మరియు నాగార్జునుడు కూడా సమకాలీనులు అని తెలుస్తున్నది. అదేవిధంగా కల్హనుడి ''రాజతరంగిణి'' అనే గ్రంథంలో కూడా నాగార్జునుడు కనిష్కుని సమకాలీనుడు అని చెప్పటం జరిగింది. ఇతను క్రీస్తుశకం 50 నుండి 120 సంవత్సరముల మధ్య ఉండవచ్చని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

బౌద్ధ గ్రంథాలు అయిన ''ప్రజ్ఞా పారమిత సూత్రాలు''. ''విమలకీర్తి నిర్దేశ సూత్రాలు'', '' సందర్శ పుండరీక సూత్రం'', ''అక్షయమతి పరిపుచ్ఛ సూత్రం'', ''సూరంగమ సమాది సూత్రం'', మొదలయిన మహాయన సూత్ర గ్రంధాలు నాగార్జునుణ్ణి ఎంతగానో ప్రభావితం చేశాయి. బౌద్ధ సంఘంలోను, బౌద్ధ ఆరామాల్లోను కొంత మార్పు తేవాల్సిన అవసరం ఉన్నట్లు నాగార్జునుడు గ్రహించాడు. ఈయన మహాయాణ బౌద్ధంలో మాధ్యమిక దర్శనాన్ని ప్రవేశపెట్టి దానికి ఒక పటిష్టమైన రూపకల్పన చేశాడు.

ఆచార్య ఆర్య దేవుడు: నాగార్జునుని శిష్యులలో ఆచార్య ఆర్యదేవుడు ప్రముఖుడు. ఈయన జీవితాన్ని గురించి అనేక గ్రంధాలలో ప్రస్తావన ఉంది. కుమార జీవుని రచనల ద్వారా, చైనాలో భద్రపరచబడిన గ్రంథాల ద్వారా ఇతని జీవితాన్ని గురించిన విషయాలు మనకు తెలుస్తున్నది. ఈయన చివరగా గుంటూరు ప్రాంతంలో గడిపినందున, అక్కడ ఆయన అస్తికలు లభ్యమైనందున ఆంధ్రుడిగా చెప్పు కొనడం జరిగింది. ఈయన కాలం క్రీ.శ2-3 శతాబ్దాలుగా నిర్ణయించారు.

ఆర్య దేవుడు ఒక గొప్ప విజ్ఞాన వేత్త. తాత్వికుడు. ఆధ్యాత్మిక చింతన సంపన్నుడు. ఇతడు ''చతు శ్శతకము'' అనే గ్రంథాన్ని రాశాడు. ఈ గ్రంథంలో వైదిక కర్మకాండ నిరసన ముఖ్యంగా కనిపిస్తుంది. ఇవి కాక ప్రకరణం ''ద్వాదశ నికాయ శాస్త్రం'', ''హస్త తాక ప్రకరణం'' అనే గ్రంథాలను కూడా రాశాడు. ఆర్య దేవుడు బోధించినది తత్వం స్వరూపం. బుద్ధత్వాన్ని పొందిన వారు తమ సర్వజ్ఞత్వంచేత సమస్త జీవుల స్వభావాన్ని గుర్తించి, వారివారి యోగ్యతను బట్టి జీవులకు బహువిధాలుగా బౌద్ధ ధర్మాన్ని బోధిస్తారు. ఒకప్పుడు

ఆత్మ లేదని, మరోకప్పుడు ఆత్మ ఉందని బోధిస్తారు. మానవుని బుద్ధి లేదా మానవుని ప్రజ్ఞ పూర్తిగా వికాసం చెందనంతవరకు ఎవరు నిర్వాణం పొందలేరు. ఈయన మధ్యమ మార్గాన్ని సమర్థిస్తూ సంధ్య వైశేషిక, జైన లోకాయుత దర్శనాలను ఖండించాడు. ఈయనని నాగార్జునుడు ఈ మధ్యమ మార్గాన్ని వ్యాప్తి చేయ వలసిందిగా వృద్ధాప్యంలో కోరినట్లు కథలున్నాయి.

ఆచార్య ధర్మకీర్తి :

ఈయన కీ.శ. 600-700 మధ్యకాలంలో జీవించి నాడు. ఈయన గూర్చి రష్యా దేశపు తత్వవేత్త స్టె బాట్స్కి, రాహుల్ సాంకృత్యాయన్ ఈయనను భారతదేశపు "కాంట్ " అని ప్రశంసించారు. ఈయన తిరుపతిలోని ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. వేదవేదాంగా లను అభ్యసించి చివరగా ఆ కాలంలో బాగా ప్రాచుర్యంలో ఉన్న బౌద్ధమత ప్రభావానికి లోనయ్యాడు. నలంద విశ్వవిద్యాలయం వెళ్ళి అక్కడ ఆచార్య ధర్మ పాలుని వద్ద బౌద్ధ దర్శనాన్ని బౌద్ధమతన్ని అధ్యయనం చేశాడు. ఆ తరువాత బౌద్ధ భిక్షువయ్యాడు. దిజ్ఞాగుని తర్కం, బౌద్ధుల విజ్ఞాన వాదం ఇతని ప్రభావితం చేశాయి. ప్రమాణ శాస్త్రంలో ధర్మకీర్తి నిష్ణాణుడు. బౌద్ధ తర్కానికి ఒక రకమైన కీర్తిని తెచ్చినవాడు ధర్మకీర్తి. ఈయన వాదనలలో కార్యకారణ సంబంధం గురించి ఎక్కువగా వివరించడం జరిగింది. అదేవిధంగా క్షణభంగురం వాదాన్ని, విజ్ఞాన వాదాన్ని కూడా ఈయన రచనలలో ఎక్కువగా ప్రస్తావించాడు. ఈయన రచనలలో ప్రముఖ మైనవి "ప్రమాణ వార్తిక", "ప్రమాణ నిశ్చయ", "న్యాయ బిందు", "హేతు బిందు", "సంబంధ పర్కా", "సంబంధ న్యాయం", "సంతానాంతర సిద్ధి" మొదలైనవి అతి ముఖ్యమైనవి.

శాయనా ఆచార్యుడు :

విజయనగర సామ్రాజ్యానికి ప్రధానమంత్రి అయిన మాధవ విద్యారణ్య సోదరుడు శాయనాచార్యుడు. వీరిద్దరూ కలిసి తర్కంలోనూ, వేదాంతంలోనూ, ధర్మ శాస్త్రంలోని మీమాంశ దర్శనంలోనూ, జ్యోతిష్య శాస్త్రాలలో అనేక గ్రంథాలను వ్రాశారు. శాయనాచార్యుని "ఋగ్వేద భాష్యం" ఎంతో ప్రాముఖ్యత గల గ్రంథం. వేద మంత్రంగా అర్థములు చెప్పుట, వేద సూక్తులను వివరించడంలో ఇతను భాష్యానికి సాటియైన వేరొక గ్రంథం లేదు. ఈయన తర్వాత వచ్చిన వారి అందరికీ ఈయన గ్రంథాలు ఒక ఆధార గ్రంథాలుగా ఉపయోగ పడ్డాయి. అదేవిధంగా వివిధ దేశాలకు చెందిన వేద అనువాదకులు కూడా ఈయన గ్రంథాల్నే ప్రామాణికంగా తీసుకున్నారు. ఆరోజులలో "వైదికవాఙ్మ"యాన్ని తెలుసుకోవాలంటే భాష్యకారుల రచనలే కీలకం.

మాక్స్ముల్లర్ దృష్టిలో శాయన భాష్యం చాలా హేతు బద్ధంగా ఉన్నది. ఇందులో స్వతంత్ర భావాలకు తావేలేదు అని కొనియాడాడు. ఇప్పటికీ ఎప్పటికీ శాయన ఆచార్యుని భాష్యం ఒక వారధిలా అన్ని కాలాలకు ఉప యోగపడుతుంది. మధ్య యుగాలలో ఉన్న మహర్షుల్లో ఈయన అగ్రగణ్యుడు. అనేకమంది ఆంగ్లేయులు, ఇతర దేశస్తులకు ఈయన చిరస్మరణీయుడు. వేదాన్ని అర్థం చేసుకోవడానికి ప్రథమ మార్గదర్శిగా అనేకమంది గుర్తించారు. ఇది ఆంధ్రులకు గర్వకారణం.

అప్పయ్య దీక్షితులు :

ఈయన మహా విద్వాంసుడు. కీ.శ. 1553 సంవత్సరంలో వేలూరు జిల్లా అడయ పాలెంలో జన్మించారు. తండ్రి రంగ రాజమణి. వేలూరురాజగు చిన్న బొమ్మరాజు కొలువులో ఆస్థాన విద్వాంసుని పదవిని అలంకరించాడు. ఆ రాజు ఈయన విద్వత్తుకుమెచ్చి కనకాభిషేకం చేసినట్లు శాసన లభించింది. సిద్ధాంత కౌముది వ్రాసిన భటోజీ దీక్షితులు అతని శిష్యుడు. శైవ వైష్ణవ మతాల వివాదాలను పరిష్కరించడానికి పాండ్య రాజైన తిరుమల నాయకునిచే పిలువబడిన వాడై ఆయా మతాల మధ్యనున్న వివాదాలను పరిష్కరించాడు. ఇదే ఇతని ప్రతిభకు నిదర్శనం.

నీలకంఠాచార్యుడు రాసిన బ్రహ్మ సూత్ర భాష్యం పై "శివార్క మణిదీపిక వ్యాఖ్య" అనే గ్రంథాన్ని శంకరుడు వ్రాసిన భాష్యానికి టీకా అయినా "చామతి" అనే గ్రంథం పై "పరిమళ వ్యాఖ్య" అనే గ్రంథాన్ని అప్పయ్య దీక్షితులు రాశారు. అదేవిధంగా అద్వైత మత వ్యాప్తికి ఈయన చేసిన కృషి అమోఘం. అదే విధంగా న్యాయశాస్త్రం, అలంకార శాస్త్రాలపై అనేక గ్రంథాలు రాశారు.

ముకుందా చార్యులు :

ద్రావిడాంధ్రదేశంలో (అంటే కర్ణాటక ప్రాంతంలో) విక్రమ శకం ప్రథమ శతాబ్దంలో ఈయన జన్మించాడు, ఇతను జైనమత దిగంబరుడు. దక్షిణభారతంలో జైన మతాన్ని సముద్ధ రించిన వారిలో ఈయన ప్రముఖుడు. "నియమ సారం", "సంచాస్తికాయ సమయ సారం", " ప్రవచన సారం" అనే గ్రంథాలను రాశాడు. ఆంధ్ర కర్ణాటకల్లో జైన మతోద్యమాన్ని స్థాపించి, దాన్ని విస్తృతి చేసిన కీర్తి ఈయనకు దక్కుతుంది.

నింబార్క చార్యులు :

నింబార్క చార్యులు తెలుగునాడులో దేవనది అనే నామాంతరం గల గోదావరి నది తీరంలో సుదర్శన గృహస్థాశ్రమంలో పుట్టినట్లు తెలుస్తోంది. ఇతని గ్రంధాల లోని అంతరంగికమైన విషయాలను బట్టి ఇతను మధ్వాచార్యుల తరువాత జన్మించినట్లు తెలుస్తోంది. ఇతను రచించిన బ్రహ్మసూత్ర వ్యాఖ్యానానికి "వేదాంత పారిజాత సౌరభము" అని పేరు. తన సిద్ధాంతాన్ని "దశ శ్లోకి" అనే 10 శ్లోకాల పరిమితి గల గ్రంథంలో అతి నైపుణ్యంతో రాశాడు."మధ్వముఖ మర్ధనము", "సర్వేశేష నిర్విశేష శ్రీకృష్ణ రాజస్తవము" అనే స్తోత్ర గ్రంధాలను కూడా రాశాడు.

నింబార్కుని దర్శనంలో శ్రీకృష్ణుడే పరమత తత్వం. భగవంతునికి సమానులైన వారు కానీ, అధికులు గానీ ఎవరూ లేరు. ప్రపంచానికి నిమిత్త కారణం, ప్రధాన కారణం అన్నీ భగవంతుడే. అందువల్ల భగవంతుడు సర్వాతీతుడుగాను, సర్వాంతర్యామిగాను ఉంటాడు. భగవంతుని పరిణామమే ప్రపంచం. ఈ ప్రపంచం మాయ కాదు. ఇది పరమేశ్వరుని శక్తి నుంచి బయల్పడుతుంది. ఇతని దర్శనంలో ప్రపంచం-భగవంతుడు పరస్పరా ధారాలు. అంటే భగవంతుడు లేకుండా కేవలం భౌతిక ప్రపంచం లేదు. భౌతిక ప్రపంచం లేకుండా కేవలం భగవంతుడు లేడు. ప్రపంచ స్వరూపం మూడు విధాలుగా ఉంటుంది. అవి ప్రాకృతం, అప్రాకృతం, కాలం. ఇవికాక జీవుడు, భగవంతుడు యధార్థాలు. వీటి సంయోగ ఉద్యోగాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయని ప్రపంచానికి చాటిచెప్పి తత్వశాస్త్ర దార్శనీకుల్లో అగ్రగణ్యుడిగా నిలిచాడు.

జిడ్డు కృష్ణమూర్తి :

20వ శతాబ్దంలో తత్వశాస్త్రములో సంచలనం సృష్టించిన ఆలోచనాపరుడు జిడ్డు కృష్ణమూర్తి. 1895 మే 11వ తేదీన మదనపల్లిలో జన్మించారు. ఈయన తన ఆలోచన (సరళికి) థియోసోఫికల్ సొసైటీ అధ్యక్షులు అనిబిసెంట్‌తో పరిచయమే కారణంగా చెబుతారు. 1912 నుండి 1920 వరకు కృష్ణమూర్తి ఇంగ్లాండ్ లోనూ, ఫ్రాన్స్‌లో విద్యను అభ్యసించారు. కృష్ణమూర్తి గారికి యోగదృష్టి కాకుండా వ్యాధిగ్రస్తుల రోగాలను నయంచేసే శక్తికూడా ఉండేది. కృష్ణమూర్తిగారి స్పర్శలోనే ఏదో మహత్తర శక్తి ఉందని చాలామంది భావించేవారు.

కృష్ణమూర్తిగారి ఆలోచనలు భాషకందని భావాలు అతని ముఖంలో కనిపించేవి.ఇతని తాత్విక ఆలోచనలు అంతఃశ్చైతన్యంతోనిండి ఇతరులను ఒక చైతన్య సముద్రంలో నెట్టేవి. అవధులు ఎరుగని అద్భుత చైతన్యమే కృష్ణమూర్తిని ప్రత్యేక దార్శనికుడిగా చేసింది. ఈయన తెలుగు, ఇంగ్లీషు భాష కాక ఫ్రెంచ్ ఇటాలియన్ భాషలు మాట్లాడేవాడు. జిజ్ఞాస లేని జీవితం వృధా. స్వతంత్ర ఆలోచనలు లేకపోవడం వల్ల వ్యక్తి అంధ విశ్వాసాలకు బానిస అవుతాడు. అవధానానికి మనసు లగ్నం చేయడానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తారు కృష్ణమూర్తి గారు. మనసుని లగ్నం చేయడం అనేది ఒక

కోరికతో ఇచ్ఛాశక్తితో చేసేది. ఒక కోరికను సిద్ధింప చేసుకోవడానికి ఏకాగ్రత సాధనంగా ఉపయోగిస్తారు.ఈ శక్తిని ఒక సాధనంగా లక్ష్యసిద్ధి కోసం వాడడం పెంపొందించుకోవడం జరుగుతుంది. ఏకాగ్రత అనేది సచ్ ఆవిష్కరణ కోసం సాధనం కాదు. ఎందుకంటే ఏకాగ్రత అనేది సంఘర్షణను జనింప చేస్తుంది. ఏకాగ్రత మనసు సహజమైన పోకడను ప్రవాహాన్ని నిరోధిస్తుంది. అలజడికి ఆలవాలమైన మనసు యధార్థాన్ని గ్రహించలేవు(లేదు). యధార్థాన్ని గ్రహించడం అవధానం వల్లే సాధ్య పడుతుంది.

అవధానంలో నేను అనే ధ్యాస కలిగిన ప్రయత్నం లేదు. అది సహజమైన ప్రయత్నమైనా సృజనాత్మకమైనది. ఒక దాని పట్ల అవధానంగా ఉండడం అంటే ప్రయత్నం లేకుండా ఇచ్ఛ లేకుండా ఉండడమే. అవధాన స్థితిలో ఒక్క విషయమే ఉంటుంది. అదే చేతనాత్మక స్థితి. ఈ స్థితిలో జ్ఞాత ధ్యేయం మధ్య ఉన్న వ్యత్యాసం మటు మాయమవుతుంది. ఈ స్థితి ఒక్కటే విషయాన్ని గురించి సంపూర్ణ జ్ఞానాన్ని ఇస్తుంది.

కృష్ణమూర్తి బోధనలలో ప్రధానమైనది వర్ణమెరుగని ఎరుక. ప్రతి వారి మనస్సు గత స్మృతులతో, తత్సంబంధమైన ఆలోచనలతో నిండి ఉంటుంది. ఇది బరువులలో కెల్లా పెద్ద బరువు. అనుక్షణం ఈ బరువు మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. నిద్రావస్థలో సైతం ఈ స్మృతులు, ఆలోచనలు ఎన్నో విధాలైన దిగులు, భయం, వివిధ విషయాలకు సంబంధించిన ఆందోళనలు మన మనసును ముసురుతునే ఉంటాయి. అంటే మన మందరం ఈ బరువులకి బానిసలమే. ఈ బరువును మోస్తున్నంతకాలం మనకు ఈ సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన, అవగాహన నుంచి ఉద్భవించే స్వేచ్ఛ ఉండవు.

మానవ జీవితం అంటే సంబంధం. జీవించడం అంటే సంబంధబాంధవ్యాల అనుభవించడం. మానవులకు తోటివారితోను పరిసరాలతోను ప్రాణులతో ప్రకృతితోనూ భావాలతోను సంబంధం ఉంటుంది. ఈ విషయాన్ని మనం ఎవరు విస్మరించరాదు అంటారు కృష్ణమూర్తి. జీవితం నది లాంటిది. అది అనంతంగా సాగుతూనే ఉంటుంది. ఎప్పుడూ అన్వేషిస్తూ శోధిస్తూ ముందుకు తీసుకుంటూ గట్ల పైకి పొర్లుతూ అటు ఇటు పయనిస్తూనే ఉంటుంది. కానీ దాన్ని మనం సాగనిస్తామా? ప్రతివారు వారి కోసం ఒక చిన్న నీళ్ల గుంట తవ్వుకుంటాం. ఆ చిన్న గుంటను చూసి మనం మన జీవితం అనుకుంటాం. అసలు ప్రవాహాన్ని విస్మరించాం. ఆ మహా ప్రవాహానికి భద్రత, విరామ స్థలం ఉండవు. కానీ ప్రతివారు తమ పరిధిలో హెూదా ఆస్తులు, అంతస్తులు జీవితాన్ని భద్రంగా చూసుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు

ఏది శాశ్వతం కాదని తెలిసి కూడా ప్రతివారు శాశ్వతత్వం కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ శాశ్వతత్వం అనే విశ్వాసం సూత్రం పైన ఆధారపడి మానవాళి తరతరాలుగా ఎన్నో సామాజిక సాంస్కృతిక మత రాజకీయ సంస్థలను సృష్టిస్తున్నాం. శాశ్వతత్వం దేనికోసం? సుఖం కోసం పేరు ప్రతిష్టలు గౌరవం కలకాలం నిలవాలని వాంఛతో మనం మన పిల్లల ద్వారా ఆస్తిపాస్తుల ద్వారా పేరు ప్రఖ్యాతులు కొనసాగాలని కోరుకుంటున్నాం. అంటే మనకు మనంగా నిర్మించుకున్న చిన్న నీటి గుంటలో శాశ్వతమైన జీవితాన్ని కోరుకుంటున్నాం. ఈ జీవితాన్ని శాశ్వతమైనది గా చేసుకోవడానికి సమాజాన్ని నిర్మించుకుంటున్నాం.

కృష్ణమూర్తి తత్వం అన్ని వేళలా అన్ని సందర్భాలలోనూ మనల్ని ఆలోచింపజస్తుంది. అది మామూలు ఆలోచన కాదు. అలాంటి ఆలోచన ఏ పరిమితులను ఆశ్రయించి ఉండదు. అది ఆత్మజ్ఞానానికి , అమితానందానికి, కాలం హద్దులు ఎరుగని స్వేచ్ఛకు, శాంతికి, లోక కల్యాణానికి ఊపిరి నిస్తుంది. ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడిచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే.... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే అదే కృష్ణమూర్తి దర్శనం.

ఆధార గ్రంథ పట్టిక :

1) రాజ గోపాల్ రావు. ఎమ్ - సుబ్బమ్మ, పి.జి. - భారతీయ దర్శనం - తెలుగు అకాడమి, హైదరాబాద్ - 1991
2) డా. ఎన్. రాధాకృష్ణ & మురిహెడ్ జె. హెచ్.- కాంటెంపరరీ ఇండియన్ ఫిలాసఫీ, లండన్ - 1958.
3) మహదేవం, టిమ్ పి - కాంటెంపరరీ ఇండియన్ ఫిలాసఫీ, న్యూఢిల్లీ- 1985
4) వెంకటరెడ్డి.ఆర్ & పి. జార్జి విక్టర్, భారతీయ దర్శనం - తెలుగు అకాడమి, హైదరాబాద్ - 2011
5) భారతీయ తత్వశాస్త్రం - సమగ్ర పరిశీలన - తెలుగు అకాడమి, హైదరాబాద్ - 1988

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అస్పృశ్యకోయిల నవల – రచనా శిల్ప సౌందర్యం

– గడ్డం లింగరాజు, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

తెలుగు సాహిత్యంలో తెలంగాణ ప్రాంతపు నేపథ్యపు సాహిత్యం ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఆ ప్రాంతపు కవులు, రచయితలు ఎంతో సాహిత్యాన్ని సృజిస్తూనే ఉన్నారు.ఎందరో అణగారిన వర్గాల నుండి కవులుగా, రచయితలుగా తమ నేపథ్యాలను, ఆప్రాంతపు భౌగోళిక పరిస్థితుల కారణంగా జరుగుతున్న విధ్వంసాలను తమ కలాల ద్వారా లోకానికి ఎత్తి చూపిస్తున్నారు. అలా తెలంగాణ ప్రాంతపు సాంఘిక అసమానతలను, తెలంగాణ ప్రజల జీవితాలను, వారి అస్తిత్వపు పోరాటాలను తన కలం పోటుతో ఎదురిస్తూ సమసమాజ స్థాపనకు దోహదం చేసే రచనలు చేస్తున్న రచయితలలో కాలువ మల్లయ్య గారు ఒకరు.

కాలువ మల్లయ్యగారు ఎన్నో కథలు, నవలలేకాక ఎన్నో విమర్శనాత్మకమైన వ్యాసాలు కూడా రాశారు. ఆయన రచన నిండా సామాన్య ప్రజల జీవిత వెతలు మాత్రమే కనిపిస్తాయి.కాలువ మల్లయ్యగారు రాసిన నవలల్లో 'అస్పృశ్య కోయిల' నవల ఒకటి.దీనిని 2017 సంవత్సరంలో రాశారు.దీనిని లిఖితా ప్రెస్, హైదరాబాద్ వారు ప్రచురించారు.ఈనవలలో తెలంగాణలోని గ్రామీణ జీవిత సంబంధాలు, అక్కడి ఆధిపత్య కులాల దురహంకారం, అణగారిన కులాలు వారు ఎదుర్కొనే వివక్షను కళ్ళకు కట్టినట్టు ఈ నవలలో రచయిత కాలువ మల్లయ్యగారు చిత్రించారు.అస్పృశ్యత కారణంగా సమాజానికి దూరం చేయబడ్డ వారు ప్రధాన జీవన స్రవంతిలో కలిసే విధానాలను ఈ నవలలో ఎంతో హృద్యంగా రచయిత వివరించారు. ఊరు ఊరంతా అంటరాని వారంటూ కుల వివక్ష చూపుతూ అణచివేతను అమలు చేస్తున్న కాలంలో పండుగలనే కాదు దేవాలయాల ప్రవేశాన్ని నిషేదించిన కాలంలో కుల వ్యవస్థను ప్రశ్నించిన ఒక ధీరమహిళ యొక్క జీవితాన్ని ఆవిష్కరింపచేశారు కాలువమల్లయ్య. ఆనాటి సమాజంలో ఉన్నటువంటి దొరల రాజ్యంలో దొరల చేతుల్లో బలైన ఒక స్త్రీ తన జీవన ప్రస్థానంలో ఎలాంటి మార్గాన్ని ఎంచుకుందో తెలిపే ఈ అస్పృశ్య కోయిల నవల రచనా దళిత, బహుజన సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.

వస్తువు విన్యాస శిల్పం :

'అస్పృశ్య కోయిల' నవలలో వస్తువు యొక్క ప్రధాన కేంద్రంగా ఒక హరిజనవాడలో ఆరంభం అవుతుంది. కరీంనగర్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో మాల కులంలో పుట్టినది కోకిలమ్మ. కష్టపడి పనిచేసే సామర్థ్యమున్న వ్యక్తి. రెక్కల కష్టంతోనే సంపాదించుకునే శక్తి ఉన్నది. ఆమె పేరుకు తగ్గట్టుగానే ఆమె గొంతు కోకిల గొంతే ఆమె గాన కోకిలే. ఆమె పాటలు పాడుతుంది. ఆమె జానపద పాటలు, గౌరమ్మ పాటలు, పెండ్లి పాటలు, బతుకమ్మ పాటలు, శోభనం పాటలు మొదలైనవి పాడుతుంది. తనను వెంబడించిన మగవాళ్ళను కూడా ధైర్యంగా ఎదుర్కొని బామ్మర్దీ అని పిలిచి దొరలకే సవాలుగా నిలిచిన దళిత స్త్రీ కోకిలమ్మ, ఆఊరి దొర లక్ష్మణరావు, అతని కొడుకు శ్యాంరావ్‌లు పెద్ద జమీందారులు. బాగా భూములున్న భూస్వాములు.వారికి పాలేర్లు ఉన్నారు. వారికి అంగబలం, అర్థ బలం ఉన్నాయి. ఇంకా దొరల జులుం జరుగుతున్న కాలంలో ఆమె దొర కొడుకుని ఎదురించింది.

కోకిలమ్మను లోబరుచుకొవడం కోసం ఆ ఊరి పెద్ద దొర కొడుకు శ్యాంరావు ఎన్నో రకాలుగా అనేక ప్రయత్నాలు చేస్తుంటాడు. అయినా కోకిలమ్మ ఎంతో ఆత్మ గౌరవం కలిగిన స్త్రీ. కులానికి తక్కువనే భావన

ఇతరులలో ఉన్నప్పటికి గుణంలో తాను తక్కువ కాదని ఎన్నో సార్లు వారికి నిరూపిస్తుంది.కామంధులైన దొరలు శ్యాంరావు లాంటి వారేకాక మరికొందరు తనను లోబరుచుకోవడానికి ప్రయత్నించిన కామాంధులు అందర్నీ ధిక్కరిస్తూ వారిని 'బామ్మర్ధి'అని పిలిచే ధీశాలి. అంతేకాదు ఊరు ఊరంతా అంటరానివారంటూ కుల వివక్ష చూపుతూ అణచివేతను అమలు చేస్తున్న కాలంలో కూడా హిందూ పండుగలకు దూరంగా ఉంచే కాలంలో, దేవాలయాల ప్రవేశాన్ని నిషేధించిన కాలంలో కూడా కుల వ్యవస్థను ప్రశ్నించిన స్త్రీ. తల్లి దండ్రులు కాదన్నా ఊరి కట్టుబాట్లు బంధించే ప్రయత్నం చేసినా ఊరి పంచాయితి లోనే నెగ్గి తానే కాదు దళితులందర్నీ దేవాలయ ప్రవేశం చేయించగలిగిన వీర వనిత.

ఉత్పత్తి కులాల వారందరూ వేడుకగా జరుపుకునే బతుకమ్మ పండుగని తరతరాలుగా దళితులకి నిషేధిస్తే ఎందుకు తాము పండుగ జరుపుకోవడానికి అనర్హులమని ప్రశ్నించి, తన జాతి జనుల చేత ప్రశ్నింపజేసి చైతన్యం రగిలించి దళితులందరూ మూకుమ్మడిగా కన్నుల పండుగగా బతుకమ్మ పండుగ జరుపుకునేలా చేసిన వీరవనిత. ఆమె ప్రశ్నల్లో నిలువరింతల్లో, ధర్మాగ్రహంలో, విజయాల్లో కూడా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఉవ్వెత్తున ఎగిసిపడి భూస్వాముల, దొరల కొమ్ములు విరిచిన విప్లవోద్యమ ప్రౌఢ్యలం ఉన్నది. శ్రమశక్తి కి తోడు అన్నల అండదండలు అనే రెండు ఆయుధాలతో అంటరాని మాల పిల్ల పెను మంటగా మారి ఊరి ఊరినంతా కులం కట్టుబాట్లు గురించి, కులాల వెనుక బాటుతనం గురించి కులం పునాదులను కూలదోసిన ధీర మహిళగా కోయిలమ్మ కనిపిస్తుంది.

రచనా శిల్పం :

కొంతమంది భాషా నిర్మాణాన్ని , కొంతమంది వ్యక్తీకరణ విధానాన్ని శిల్పంగా పేర్కొన్నారు. అభివ్యక్తి సంవిధానం శిల్పానికి ప్రాణంగా ఆధునిక కాలంలో స్థిరపడింది. కవి యొక్క గొప్ప రచనా విధానానికి అతని యొక్క అభివ్యక్తీకరణే మూలం అని నేటి విమర్శకులు భావిస్తున్నారు.ఆధునిక కాలంలో శిల్పం అనే పదాన్ని విస్తృతంగా చర్చించిన విశ్వనాథ సత్యనారాయణగారు "తన భావాన్ని వ్యక్తపరిచే విధానానికి విషయ అన్వయానికి ప్రాధాన్యతను ఇచ్చారు. కవి గొప్పతనానికి ప్రతినిధిగా నిలబడే సాహిత్య సందర్భాన్ని కూడా శిల్పంగా పరిగణించాలని 'రామాయణ కల్పవృక్షం' కావ్యం అవతారికలో అభిప్రాయపడ్డారు. కుందుర్తి అంజనేయులు శిల్పం అనే పదాన్ని 'టెక్నిక్'అనే అర్థంలో ఉపయోగించారు. శ్రీశ్రీ శిల్పాన్ని 'శబ్ద శిల్పం'గా విభజించారు. డా॥సి.నారాయణ రెడ్డిగారు 'శబ్ద సౌందర్యం' అన్నారు. శిల్పాన్ని గురించి శీలావీర్రాజుగారు 'శిల్పం అంటే మరేంకాదు. ఒక సంఘటనను వార్తగా కాకుండా ఒక కథలా చెప్పేదాన్ని శిల్పం"అని చెప్పారు. (శీలావీర్రాజు, కథానిక నిర్మాణ శిల్పం: పుట:144).చివరకు శిల్పం అంటే తేలినది ఏమంటే ఒక పరిణామ క్రమంలో వస్తువును చూపించే నేర్పరితనాన్ని శిల్పం అంటారు.

నవల శీర్షికా శిల్పం :

నవలకు పేరు పెట్టడం ఒక శిల్పం.ఆ శిల్పం అనేది దానికది విలక్షణమైనది. నవలలోని వస్తు వైవిధ్యం ఆధారంగా రచయిత తన నవలకు నామకరణం చేస్తాడు. ఆ నామకరణానికి అనంత వైవిధ్యం గోచరిస్తుంది. నవలకు ఒక పేరు పెట్టినారు అంటే ఆ నవలలోని కథా వస్తువంతయు ఆ నామకరణంలో సంగ్రహ రూపంలో ఉన్నదని అర్థం. వస్తువునుబట్టి, నాయకున్నిబట్టి, నాయికనుబట్టి అనేక రకాలుగా నవలకు నామకరణం చేయవచ్చు.

దళితులుగా పేరొందిన కులాల వారు అస్పృశ్యులుగా అనేక తరాల నుండి చూడబడుతున్నారు.అలాంటి అస్పృశ్యురాలైన ఒక స్త్రీ కోకిలమ్మ. ఆమె జీవితం ఆధారంగా ఈ నవలకు నామకరణం చేయబడింది. ఈనవలలో ప్రధాన పాత్రధారి కోకిలమ్మ. ఆమె మాల కులంలో పుట్టిన స్త్రీ కారణంగా, ఆమె ప్రధాన పాత్రగా

ఈ నవల రాయబడింది. ప్రధాన పాత్ర యొక్క ఆధారంగా నవలకు శీర్షికను పెట్టడం అనేది ప్రాచ్య ప్రాశ్చాత్య నవలా సాంప్రదాయంలో ఉన్నదిగా కని పిస్తుంది కనుక ఈ నవలకు 'అస్పృశ్య కోయిల'అనే శీర్షికను నిర్ణయించడంలో నవల రచయిత కాలువ మల్లయ్యగారు విజయం సాధించారు.

భాషాశైలీ విన్యాసం :

నేటి తెలుగు సాహిత్యంలో తెలంగాణ తెలుగు భాష ప్రజల యొక్క వ్యవహారంలో తెలంగాణ భాష స్వరూపాన్ని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే భాషాపరమైన అంశాలన ఎన్నింటినో మనం తెలుసుకోవచ్చు. గ్రామీణు లలో ప్రజల పలుకుబళ్ళలో అనేక గ్రాంథిక రూపాలు కొద్ది భేదంతోనూ,భేద రహితంగానూ ఇప్పటికి సజీవంగా వాడుతూ వుండటం భాషా దృష్టిగల పండితులు గమ నించవచ్చు. 'అస్పృశ్యకోయిల'నవలలో రచయిత ప్రయోగించిన తెలుగు పలుకుల్లో సామెతలు, జంటపదాలు, మాండలికపదాలను,అన్యదేశ్యాలను పరిశీలించవచ్చు.

మాండలిక పదాలు :

ఒకే భాషకు ప్రజలు వ్యవహారంలో పదాలలోనూ, వాటియొక్క ఉచ్చారణలోనూ, ప్రత్యయాలలోనూ, పదాల అర్థాలలోనూ, బేధాలు ఉండి ఆ భాషలో రకాలు ఉంటాయి.ఒకే భాషకు ఉన్నటువంటి రకాలని మాండలికాలు అంటారు. (ఆచార్య పి.యన్. సుబ్రహ్మణ్యం, ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు, పుట : 174)

కొట్టం = పశువుల పాక
బంద్ = ఆపివేయటం
బువ్వ = అన్నం
అంబలి = ఒక రకమైన జావ
అంగీ = చొక్కా
దొరలజులుం = దొరల దౌర్జన్యం
లగ్గం = పెళ్ళి, వివాహం
పోరి = పిల్ల, యువతి,వివాహం కాని యువతి
సోపతి = స్నేహం
బీటికి = వ్యవసాయం మార్కెట్‌కి
పట్నం = నగరం, పట్టణం
తూము = ఎనిమిద కుంచాలు
ఇయ్యాల్ల = ఈరోజు
కోసెల్ల = చివరవరకు, జీవితపర్యంతం
మట్టి గంగాలాలు = నీటి కోసం వాడే పాత్ర
ముచ్చట్లు = కబుర్లు చెప్పుకోవడం
నూకేసింది = నెట్టింది
దుమకటం = దూకటం.
పగటేల = మధ్యాహ్నం
మారాం = గారాబం
గుత్తపట్టి = గుంపుగా చేరి
శనార్తి = నమస్కారం
లొల్లి = అల్లరి
గలీజు = చెడు,
కంపు ఎడ్లు = ఎద్దులు
కసురుకోవడం = కోపగించుకోవడం
బియ్యపిత్తు = బియ్యపుగింజ
తేపో = తీసుకురా
తలుపులు = పలుపులు
డొక్క = కడుపు
తాసీలు = పన్నులు
కొల్లుగుంట = బాలింతకు శిశువుకు కలిపి స్నానం చేయించే గుంట.

తెలుగు నేలలో నాలుగు మాండలికాలు ఉండటాన్ని మనం గమనించవచ్చు. కాలువ మల్లయ్యగారు రాసిన 'అస్పృశ్య కోయిల' నవలలో ఉత్తర మండలంలోని కరీంనగర్ జిల్లా ప్రజల మాండలిక భాషా పదాలు ఎక్కువగా ఉన్నాయి.

అన్యదేశ్య పదాలు :

మానవుడు సంఘజీవి. అతడు తన అభిప్రాయాన్ని, అనుభూతుల్ని, ఆవేదనలను, ఆలోచనలను, భావాల్ని వ్యక్తం చేయడానికి సృష్టించుకున్నా మహత్తర సాధనం భాష.మానవునికి సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, భౌగోళిక, వ్యాపార సంబంధ విషయాల కారణంగా భిన్న జాతులతో, భిన్న భాషా వ్యవహారంలో, భిన్న సంస్కృతులలో పరిచయం కారణంగా ఆ భాషా పదాలు అన్య భాషల్లో చేరడం,వేరే భాషా పదాలు ఆ భాషల్లో చేరడం పరిపాటి. అలా అన్యదేశ్యాలు ఒక భాష నుండి మరొక భాషలోకి పదాలు వస్తుంటాయి.ఈ విధంగా అన్యదేశ్యాలు ఏర్పడతాయి.

ఈనవలలో ఉన్నటువంటి అన్యదేశ్యాలు ఉదాహరణకు కొన్ని.

అవి ఇజ్జత్, రిజర్వేషన్లు, బజారు, కచ్చారు, పరేషాన్, మస్తు, లెక్చరర్, పంచాయితీ ఆఫీసు, సర్కారు, సర్పంచ్, పాయిఖానా, గలీజు, సిపాయి, పంతులు, నౌకరి, చద్దరు, దర్వాజ, బేరీజు, షావుకారు, జాగ.

జంటపదాలు :

అస్పృశ్యకోయిల నవలలో కనిపిస్తున్న కొన్ని జంటపదాలు. పెళ్ళిపెటాకులు, నయానాభయానా, లబలబ, గబగబ, గజగజ, సలసల, కలగాబులగం,

సామెతలు :

సామెతలు భాషకు అలంకారములు అవి విశాలార్థ స్ఫోరకములు. మనోభావ చిత్రణకు మూల కందములు అంటారు. అస్పృశ్యకోయిల నవలలో కొన్ని సామెతలు ఉన్నాయి.అవి

1. విలువిద్యలెన్ని నేర్చినా కులవిద్యకు సాటిరావు
2. ఒక్కటాయె రెండాయె ఒనరంగ మూడాయె నన్నట్లు
3. చెప్పేవి శ్రీరంగనీతులు, చొచ్చేవి దొమ్మరి గురిసెలు
4. పరాశికానికి పక్కల పంటె ఒల్లెక్కానికి బిడ్డ పుట్టిందంట
5. ఊపిరిపడితే బొర్రపెరుగుతూ ఉపానమంటే అప్పుదీరదూ.

ఆధార గ్రంథాలు :

1. అస్పృశ్య కోయిల నవల - కాలువ మల్లయ్య
2. ఆంధ్రసాహిత్యవిమర్శ ఆంగ్లప్రభావం-ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం
3. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు -పి.యస్.సుబ్రహ్మణ్యం
4. తెలుగు కథానిక నిర్మాణ శిల్పం - శీలావీర్రాజు
5. తెలంగాణ పదకోశం - నలిమెల భాస్కర్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గుండెడప్పు కనకయ్య కథలు – స్త్రీ పాత్ర చిత్రణ

– కోట్ల గోవిందరెడ్డి, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

తెలంగాణ దళిత సాహిత్య చరిత్రలో నూతన ఒరవడి సృష్టించిన కవి ఆచార్య పులాల కనకయ్యగారు. 1985-90లో తెలుగునాట విస్తృత ఉద్యమ రూపం ధరించిన దళిత సాహిత్యోద్యమ చివరి భాగంలో దండోరా ఉద్యమం రూపుదాల్చడం జరిగింది. ఈ దండోరా ఉద్యమం యొక్క ముఖ్య కర్తవ్యం షెడ్యూలు కులాలలో ఉంటూ రిజర్వేషన్ ఫలాలను అందుకోలేక బానిసగా బ్రతుకులీడుస్తున్న మాదిగలు, మాతంగులు మొదలైన ఉపకులాల యొక్క వేదనాభరితమైన జీవనాన్ని, ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాల్లో వచ్చిన వెనుకబాటు తనాన్ని తెలియజేస్తూ దండోరా ఉద్యమం రూపుదాల్చి, మాదిగ చైతన్యానికి విశేషమైన కృషి చేయడం జరిగింది. ఈ ఉద్యమంలో భాగంగా ఎంతోమంది యువకులు, కవులు, కళాకారులు కలాలు పట్టి సాహిత్యోద్యమ సారథులైనారు. అట్టి వారిలో అగ్రగణ్యుడు ఆచార్య పులాల కనకయ్య గారు. ఈ పేరు బహుశా ఎవరికీ తెలియకపోవచ్చు కానీ ఆచార్య గుండెడప్పు కనకయ్య గారు అంటే తెలియని దళితుడు ఉండరనేది నిర్వివాద అంశం. తెలంగాణా ప్రాంతంలో దళిత సాహిత్యంలో మొదటి కవితా సంకలనం, కవితా సంపుటి కథా సంకలనం, కథా సంపుటిని కనకయ్య గారు వెలువ రించారని ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు తెలిపిన మాట వాస్తవం. ఈయన దండోర ఉద్యమానికి సారధ్యంవహిస్తూ మేమిట్లుండం కథా సంపుటిని, ఎదురు చూపులు కథా సంకలనాన్ని వెలువరించారు. ఈ కథలలో కనకయ్య గారు మలచిన స్త్రీ పాత్రలు నిజజీవిత నిదర్శనాలు. ఆయన స్త్రీ పాత్రల విషయంలో వైవిధ్యాన్ని, సాధికారితను ఆశిస్తూ మాదిగ స్త్రీల యొక్క జీవన పోరాటాలను చిత్రీకరించడంలో సహజత్వాన్ని అనుస రించారు. అందువలన కనకయ్య గారి కథలలో స్త్రీల జీవన విధానంలోని అంశాలను పరిశీలించవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఆచార్య గుండె డప్పు కనకయ్యగారు తెలంగాణలో నిజామాబాద్ వీణవంకలో 15-12-1969లో శ్రీమతి శ్రీ పులాల కొమరమ్మ, యల్లయ్య దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. రెక్కాడితేకానీ డొక్కాడని నిరుపేద కుటుంబంలో పుట్టిన కనకయ్యగారు మాదిగ కులంలోని కష్టనష్టాలు, కుల కట్టుబాట్లు, సమాజంలో వారిపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు మొదలైన వాటిని చిన్నప్పటి నుండి గమ నిస్తున్న కనకయ్యగారు తన ఆవేదనను కవితా రూపంలో వ్యక్తపరచడం జరిగింది. కనకయ్య గారి కథలో, పాత్రలు కల్పితాలు, ఊహాజనితాలు కావు. తాను చూసిన, వినిన నిజజీవితంలోని సత్యసంఘటనలు. అందుకే ఆయన కథలు చదువుతున్నంత సమయం తెలియని కాలంలో ప్రయాణం చేసినట్లుంటుంది పాఠకులకు. అందువలన కనకయ్య గారి కథలు సహజత్వానికి, వాస్తవికతకు, గ్రామీణ జీవన విధానానికి అద్దం పడతాయి. ముఖ్యంగా భారతదేశంలోని కులవ్యవస్థ, అంటరానితనం వంటి సామాజిక వైషమ్యాలను అనుభవిస్తున్న దళితులు గురించి బానిసకొక బానిసగా బ్రతుకులీడుస్తున్న మాదిగల యొక్క జీవన పోరాటాలు గురించి ఈ కథలు తెలియ జేస్తాయి. మరీ ముఖ్యంగా కనకయ్య గారి కథలు వైవిధ్య భరితంగానే కాకుండా అక్కడక్కడ వైరుధ్యాన్ని కూడా కనబరచడం మనం గమనించవచ్చు. కనకయ్య గారి కథలు సామాజిక జీవనానికి నిలువుటద్దాలుగా చెప్పవచ్చు.

కనకయ్య గారి కథల్లో స్త్రీ పాత్రలు మన చుట్టూ జరుగుతున్న అన్యాయాలు, అఘాయిత్యాలకు అద్దం

పడతాయి. ముఖ్యంగా పెత్తందార్ల చేతుల్లో దగా పోయిన, విధి వంచితలైన మాతంగి, కరుణావతి వంటి పాత్రలు సమాజంలోని పోకడలను తెలిపి మహిళా చైతన్యం కోసం మేలుకొలుపు సాగిస్తాయి. అటువంటి సహజ పాత్రల ద్వారా సమాజంలో మార్పు కోరుచున్నారు. ఆచార్య గుండెడప్పు కనకయ్యగారు. ఆయన కథల్లోని స్త్రీ పాత్రలను పరిశీలిద్దాం.

చెప్పిచ్చు కొడతాం :

ఈ కథేతివృత్తం ఆదిమ సమాజంలో మొదటి మానవుడు ప్రపంచానికి నాగరికతను నేర్పుతూ, తాను ఏవిధంగా వంచనకు గురవుతూ, కులహీనుడిగా, అంటరానివానిగా ఎంచబడ్డాడో తెలియజేస్తుంది. ఈ కథలో మూడు స్త్రీ పాత్రలు కలవు. ఇతివృత్తపరంగా ఏ పాత్రకు నామకరణం చేయలేదు రచయిత. ఈ స్త్రీ పాత్రలను నల్లమ్మాయి, తెల్లమ్మాయి అంటూ వర్ణ వ్యత్యాసంతో గుర్తిస్తూ కథను నడిపించారు. ఈ ముగ్గుర మ్మాయిలు మొదటి మానవునికి ఏవిధంగా దగ్గరయ్యారో తెలియజేస్తూ, వారి యొక్క అలౌకికమైన శృంగార చేష్టలను ప్రబంధాల మాదిరి వర్ణించారు. అదే విధంగా వారు క్రమంగా గర్భవతులు కావడం వారిలో ఆ శారీరక, మానసిక మార్పులను, ప్రసవ కాలంలో వారి యొక్క చెప్పరాని, చెప్పుకోలేని ఆవేదనను, ప్రసవానంతరం వారిలోని మానసిక ప్రవృత్తిని తెలియజేస్తూ సూకరం వలె ప్రవర్తించినట్లు చెప్పిన కవి, పిల్లల ఏడ్పుల్లో వారి మాతృత్వ మమకారాలు కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కథలో స్త్రీల చిత్రణ కేవలం మానవ పరిణామ క్రమం, మాతృత్వ భావన విశదీకరణ లక్ష్యంగా కనకయ్య గారు చిత్రించారనడంలో ఎటువంటి సందేహం లేదు.

అక్షరాల బంగారయ్య :

ఈ కథలో బంగారయ్య తల్లి పాత్ర ఒక్కటే స్త్రీ పాత్ర. ఆమె పేరు కొమరం. ఆమె బిడ్డ చదువు కోసం ఆరాటపడే ఆదర్శమూర్తిగా చిత్రించారు. ముఖ్యంగా ఇందులో బంగారయ్య తల్లిదండ్రులు కొమరం, యల్లయ్య. కనకయ్య తల్లిదండ్రుల పేర్లు కూడా అవే కావడం గమనించదగిన విషయం. కనకయ్య తన ప్రతినిధిగా బంగారయ్యను కథానాయకునిగా నిలిపాడు. తన బిడ్డ చదువు కోసం కొమరం ఎంతటి ఆర్థిక సమస్యలనైనా భరించడానికి సిద్ధంగా వున్నట్లు కొమరం పాత్రను ఆదర్శవంతమైన మహిళామూర్తిగా మలిచారు కనకయ్య గారు.

కొం(వి)డాకులు :

దీనికే విడాకులు అనే అర్థం ప్రతిబింబించేలా శీర్షికను ప్రయోగించారు. ఈ కథలో విధివంచిత అయిన కరుణా వతి అనే గిరిజన మహిళ యొక్క జీవన పోరాటాన్ని, తోడు లేని దౌర్భాగ్యురాలైన మహిళ పట్ల రాకాసి మూకలు జరుపుతున్న అఘాయిత్యాలను తెలియజేసారు. కరుణ మొదటి భర్త గిరిజన యువకుడు ఏనుగు దంతాల కేసులో జైలుపాలైనప్పుడు ఆమె యొక్క ఆవేదనను రచయిత ఎంతో హృదయ విదారకంగా వర్ణించారు. అటువంటి పరిస్థితులను ఆసరాగా తీసుకుని కరుణ మేనమామ మరియు ఆ గూడెం దొర సింగన్న ఇద్దరూ ఆమెపై అఘాయిత్యానికి ప్రయత్నిస్తారు. వారి నుండి తప్పించుకుని, తన జీవితాన్ని అంతం చేసుకోవడానికి అడవికి వెళ్ళి కొండాకులు తింటుంది. అక్కడ నుండి ఆమెను మాదిగ యువకుడు కొమరయ్య రక్షించి తన గూడేనికి తీసుకువస్తాడు. ఆమెను పెండ్లి చేసుకుంటాడు. కానీ అతన్ని కూడా పోలీసులు ఉద్యమకారుడని అరెస్ట్ చేస్తారు. ఈ విధంగా విధి వంచిత అయిన కరుణావతి కరుణ రసాత్మక గాదను తెలియజేసారు కనకయ్య గారు.

దోషులెవరు? :

ఈ కథలో ప్రధానంగా రెండు పాత్రలు కలవు. ఒకరు బిచ్చగత్తె భారతి, రెండవ ఆమె గాలయ్య భార్య గొంతెమ్మ. భారతి పేరుకు తగ్గట్టుగానే స్వయంగా భరతమాతను బిచ్చగత్తెగా చూపించారు. ఆమె చేతనే "సకల భోగాలతో పాటు, సకల కష్టాలను అనుభవిస్తున్న దాన్ని" అని చెప్పించారు. ఆమె యొక్క ముగ్గురు పిల్లలు

మూడు తరగతులకు చెందినవారు. పేద మధ్య ధనిక తరగతిగా విభజితమైన భారత ప్రజలే ఆమె యొక్క ముగ్గురు పుత్రులుగా చెప్పుకుంది. ముగ్గురు కొడుకులున్నా దినం తీరని దౌర్భాగ్య జీవితం గడుపుతున్న భారతి నిజంగా దౌర్భాగ్యురాలేనని ఆమె చేతనే చెప్పించారు. తన కొడుకుల స్థితిగతులు చెప్పిన భారతి. చిన్నవాడు ఏవిధంగా వంచనకు గురవుతున్నాడో తెలియజేసింది. కనకయ్యగారు ప్రస్తుత భారతావనిలోని ఆర్థిక అసమానత లను ఎత్తి చూపుతూ, అవహేళనగా కథలో కేవలం చిన్నభాగంలో భారతి వృత్తాంతం తెలియజేసి తన అసహనతను ప్రకటించారు. ఈ కథలో మరొక పాత్ర గొంతెమ్మ. భర్త అడుగు జాడల్లో నడుస్తున్న గృహిణి. భర్త భారతికి దానం చేస్తుంటే ఈ మాదిగ వారి దానం తీసుకునే వాళ్ళు ఎవరూ లేరని, ఆనాటి కుల వివక్ష ఎంత తీవ్రంగా వుందో దృఢ చిత్తంతో, సంపూర్ణ విశ్వాసం ప్రకటించిన వనితా రత్నం.

మాతంగి దాసు :

మాదిగ దాసు కులానికి చెందిన మాతంగి అనే అమ్మాయి జీవితం ఏవిధంగా ఇద్దరు గ్రామ పెద్దల వలన నాశనం అయ్యిందో ఈ కథలో వివరించారు. కనకయ్య గారు రాసిన పూర్తి స్థాయి మహిళా కథానాయిక పాత్ర గల రెండవ కథ. మొదటిది కొండాకులు. అసలీ అంటరానితనం, అందులోనూ కటిక పేదరికంలో జీవిస్తున్న మాతంగిపై, గోరుచుట్టుపై రోకలి పోటులా మాదిగగూడెం అగ్నికి అహుతైన తరువాత సాయం చేసే నెపంతో కరణం, మాతంగిపై ఆశపడటంతో పాటు మరో గ్రామపెద్ద రెడ్డి కూడా ఆమెపై కన్ను వేసి ఉగాది గడువుగా లోబరుచుకోవడానికి ఇద్దరూ ప్రయత్నించగా తప్పని పరిస్థితుల్లో ఆత్మాభిమానం చంపుకున్న మాతంగి కరణాన్ని ఆశ్రయించగా, పగతో రగిలిపోయిన రెడ్డి మాతంగిని, మాతంగి చెల్లిని చెరచి, వృద్ధులైన ఆమె తల్లిదండ్రులను చంపించిన ఘటనను కనకయ్య గారు ఎంతో హృదయ విదారకంగా వర్ణించడంలో పాఠకుల అశ్రువులకు కారణ మయ్యారు.

బయోగ్రాఫ్‌లు చివరిలేఖ :

ఇంత వరకు స్త్రీల యొక్క అభ్యున్నతి సాధికారితా వికాసాలు, కష్టాలు వెతలు తెలియజేసిన కనకయ్య గారు నాణేంలోని మరోవైపును కూడా పరిచయం చేసారు. ఈ కథ ద్వారా అగ్రవర్ణపు అమ్మాయి ఒక యువకుని ప్రేమించి, కవ్వించి, చొరవ చూపించి, శారీరక సంబంధం కూడా ఏర్పరచుకున్న తరువాత పెళ్ళి విషయానికి వచ్చేసరికి కులం తక్కువవాడని డబ్బు అసలే లేదని, ఆ యువకున్ని వదిలి మరొక అతన్ని వివాహం చేసుకున్న ఘటనను, మహిళల్లోని మరోచీకటి కోణాన్ని ఆవిష్క రించారు. ఈ విధమైన సంఘటన కూడా ఆయనకు ఎప్పుడో... ఎక్కడో తారసపడిందేమో...!

కనకపు గుడి :

ఈ కథలో కూడా "దొరలు, పెత్తందార్లు యొక్క లైంగిక వాంఛలకు బలైపోతున్న దళిత స్త్రీల యొక్క అనాథ చావులను తెలియజేసారు. అటువంటి బ్రతుకులీడుస్తున్న వారి జీవితాన్ని చూసి గుండె తరుక్కు పోయిన కనకం అనే మాదిగ వ్యక్తి దొరను ఎదిరించి గ్రామం నుండి వెడలిపోయి పెత్తందార్లు చేతుల్లో మానం కోల్పోయిన గంగమ్మను ఆత్మహత్య నుండి కాపాడి ఆమెకు ధైర్యం చెప్పి, ఆమెతో సహా గ్రామ పొలిమేరల్లో ఆశ్రమం ఏర్పాటు చేసుకుని, ప్రకృతితో స్నేహం చేస్తూ, వైద్యం చేస్తూ గొప్ప మునిగా పేరుగాంచడం వంటి అంశాలు ఇందులో కలవు.

కనకయ్య గారి కథల్లో అభూత కల్పనలు, ఊహా నిర్మితాలు కనిపించవు. ఎందుకనగా తాను చిన్ననాటి నుంచి చూసిన సంఘటనలు, తన ముందు జరిగిన సంఘటనలు, తాను స్వయంగా అనుభవించిన సంఘటనలు కలవు. ప్రతీ పాత్రలోనూ ఎన్నో అనుభవాలు, జీవిత విశేషాలు, దు:ఖాలు, వెతలను చూపిస్తున్నారు. అదే విధంగా కథన స్థలాలు కూడా ఊహా జనితాలు కావు. తన జన్మస్థలం వీణవంకను రెండు కథల్లో కథన

స్థలంగా పేర్కొన్నారు. అందువల్ల ఆ గ్రామంలో జరిగిన విశేషాలు, సంఘటనలు, కులాల కుమ్ములాటలు, అస్పృశ్యత వంటి అంశాలను నిశిత పరిశీలనతో, సహజత్వం చెడకుండా కథా నిర్మాణం కావించారు కనకయ్యగారు.

రాకాసి మూకల వెకిలి చేష్టల మధ్య నలిగిపోయి అసువులు బాస్తున్న కరుణావతి, మాతంగి వంటి విధివంచితలను పాత్రలుగా తీసుకుని సమాజంలోని లోపాలను ఎత్తిచూపతున్నారు కనకయ్యగారు. దొరలు పెత్తందార్ల కామవాంచలకు దళిత, నిమ్న వర్గ స్త్రీల బ్రతుకులు ఏ విధంగా దగ్ధమవుతున్నాయో, కామంధుల పాశవిక దాడులకు బలైపోయిన పేద స్త్రీల మనోరోధనను హృదయ విదారకంగా వర్ణించారు.

పెత్తందార్ల అఘాయిత్యాలను, అకృత్యాలను తన కథల ద్వారా బట్టబయలు చేస్తూ, బ్రతుకు భారమై ఆత్మహత్యలు చేసుకుంటున్న ఎంతమంది అభాగ్యులను తన కథలలో చూపిస్తూ, వారిలో చైతన్యం వెల్లివిరిసి, వారు తిరిగి మనోధైర్యం కూడగట్టుకుని, సంఘంలో గౌరవంగా ఎలా బ్రతకాలో కనకపు గుడి కథలో తెలియ జేసారు. దొరలు చేతుల్లో అఘాయిత్యానికి గురై హత్యకు గురైన స్త్రీల దు:ఖపూరిత సంఘటన కూడా అదే కథలో గమనించవచ్చు.

స్త్రీ యొక్క మాతృత్వ మమకారాలు, ఔన్నత్యం అభ్యుదయ వికాసాలను తన కథల్లో అడుగడుగునా కోరుకుంటూ, స్త్రీలపై జరుగుతున్న దాడులపై అసహనతను ప్రకటిస్తూ, స్త్రీ యొక్క సంపూర్ణ స్వేచ్ఛా సాధికారతే అభిమతంగా కథా నిర్మాణం కావించారు ఆచార్య గుండెడప్ప కనకయ్యగారు.

ఆధార గ్రంథాలు :

1) మేమిట్లుండం - గుండెడప్ప కనకయ్య
2) ఎదురు చూపులు - సంకలనం - గుండెడప్ప కనకయ్య
3) మాదిగవారి చరిత్ర - తుళ్ళూరి లాబన్‌బాబు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగులో బ్లాగులు – వాటి ప్రాముఖ్యత

– సుధామల్ల ప్రవంతి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం.

భారతదేశంలో సమాచార వ్యవస్థ గత రెండు మూడు దశాబ్దాలుగా చాలా వేగంగా విస్తరించిందని చెప్పవచ్చు. ఈ సమాచార వ్యవస్థలో మొబైలు ఫోన్లు, ఇంటర్నెట్ కూడా అంతర్భాగంగా ఉండి తమదైన శైలిలో ఈ అభివృద్ధిలో భాగం పంచుకున్నాయి. నేడు ఇంటర్నెట్ అందుబాటులో లేని ప్రాంతం దేశంలో లేదు అని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఇంటర్ నెట్ మన ఇంట్లో వుంటే సమస్త విజ్ఞాన భాండాగారం మన ఇంట్లో ఉన్నట్టే ఒక అడుగు ప్రయాణంలో ఉండే ఈ విజ్ఞాన భాండాగారం (కంప్యూటర్ పెట్టె)లో మనం ప్రపంచంలో ఏ వింత కాంచాలన్నా కాంచవచ్చు. భూగోళం చివరన ఉన్న వ్యక్తికయినా సమాచారాన్ని ఇవ్వవచ్చు. అందుకోవచ్చు. ఫలితంగా దేశాల మధ్య రాష్ట్రాల మధ్య సరిహద్దులు చెల్లాచెదురయ్యాయి. దూరప్రాంతాలు దగ్గరయ్యాయి. ప్రపంచమే ఓ చిన్న గ్రామంలా మారి భూతలస్వర్గంగా భాసిస్తోంది.

ఇంటర్ నెట్ అనేది ప్రపంచ వ్యాప్తంగా కలుపబడిన ప్రసార అల్లిక వ్యవస్థ. ఈ వ్యవస్థ వివిధ రకాలైన కంప్యూటర్ల మధ్య కలుపబడిన కొన్ని లక్షల వ్యక్తులకు సేవలందిస్తుంది. ఈ ఇంటర్ నెట్ అనేది వివిధ రకాల కప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్ ల మధ్య కూడా సమస్వయం కుదిర్చి సమాచారాన్ని బట్వాడా చేస్తుంది.

విశ్వవ్యాప్తమైన ఈ ఇంటర్‌నెట్‌లో మీ ప్రోగ్రామ్ లోని సమాచారాన్ని ప్రపంచంలోని ఏ మారుమూల ప్రదేశానికైనా ఇంటర్ నెట్ కనెక్షన్ ఉన్న మరొక కంప్యూటర్ కు సమాచారాన్ని పంపిణి చేయవచ్చు. ఈ ఇంటర్ నెట్ కనెక్షన్ ద్వారా ఒక్కటేమిటి దేశాల సరిహద్దులు, ఆటలు, వార్తా పత్రికలు, క్లాస్ రూం పాఠాలు, జోకులు, పాటలు, సినిమా, వీడియో ఇలా చెప్పుకుంటూపోతే అసలు ఇంటర్ నెట్ లేనివి ఏమిటా అని వెదకాలి. ఇంటర్ నెట్ గురించి సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే ఇంటర్ నెట్ ను విశ్వంతో పోలిస్తే అందులో ఉన్న చిన్న చిన్న నక్షత్ర లలాంటివి మన కంప్యూటర్ లు. అందుకే ఇంటర్ నెట్ ఈజ్ దా నెట్ వర్క్ ఆఫ్ దా నెట్ వర్స్ అంటారు.

ఇంటర్నెట్ చరిత్ర 1950లో ఆరంభమైన నెట్ వర్కింగ్‌లతో పాటే ఆరంభమైంది అని చెప్పవచ్చు. 1950లో ఆరంభమైన ఈ కంప్యూటర్ల అనుసంధానం ఆ కంప్యూటర్ల మధ్య సమాచార వినిమయానికి అవకాశాన్ని కల్పించింది. 1990 నాటికి ఇలా అనుసంధానమైన కంప్యూటర్ల సంఖ్య విస్తృతంగా పెరిగిపోవడంతో సమాచార వినమయం కూడా చాలా పెద్ద ఎత్తున జరిగింది. దీనితో ఎలక్ట్రానిక్ మెయిల్, మెసేజింగ్, ఇంటర్నెట్ ఫోన్ వీడియో కాల్స్, ఫోరంలు, బ్లాగులు, సోషల్ నెట్ వర్కులు, ఆన్ లైన్ షాపింగ్ల వంటి సేవలతో ఇంటర్నెట్ విశ్వవ్యాప్తంగా సంస్కృతి, వ్యాపారాలపైన తనదైన ప్రభావాన్ని చూపే స్థాయికి ఎదిగింది.

ఇంటర్నెట్ ఆసియాఖండంలోకి 1980లలో ప్రవేశించింది. 1990 నాటికి ఇంటర్నెట్ సౌకర్యం ఆసియా ఖండంలోని దాదాపు అన్ని దేశాలలో అందుబాటులోకి వచ్చింది. ఇంటర్నెట్ ను వినియోగించుకోవడం తొలుత కాస్త క్లిష్టం అనిపించినా, తర్వాతి కాలంలో కంప్యూటర్ రంగంలో వచ్చిన మార్పులు ఈ సేవలను వినియోగించుకోవడాన్ని సులభతరం చేశాయి.

బ్లాగ్ అంటే ఆన్ లైన్ డైరీ అని నిర్వచించుకోవచ్చు. Web - log అనే రెండు ఆంగ్ల పదాల కలయిక నుండి పుట్టిన పదమే బ్లాగ్. డిసెంబర్17,1997న జాన్ బర్గర్ అనే ఆయన మొదటిసారిగా ఈ పదాన్ని ఉపయోగించాడు. 1999లో పీటర్ మెర్హోల్జ్ అనే వ్యక్తి Web

logని సరదాగా విడగొట్టి We blog అని తన బ్లాగ్‌లో పొందు పరిచారు, బ్లాగ్ అనేది Weblogకి పొట్టి పదం గాను, దాని క్రియగాను భావించారు, క్రమేణా Weకి blog అనే పేరు స్థిరపడింది. Web అనే పదానికి నిఘంటు అర్థం సాలెగూడు అయినప్పటికీ ఆఅర్థం మరుగునపడి అంతర్జాలం అనే అర్థం ప్రాచుర్యం లోకి వచ్చింది. log అంటే రోజువారీ వ్యాపారపు లెక్కలు. అయితే ఈ అర్థం కూడా పోయి రోజువారి, తేదిలవారీగా దినచర్యల్ని అంతర్జాలంలోని బ్లాగులు ప్రచురించు కోవడం అనే అర్థమే నేడు కనబడుతుంది. ఆంగ్లంలోని blog అనే ఆంగ్ల పదాన్ని యధాతథంగా తెలుగులోనికి తెచ్చుకుని ఆ పదాన్నే మనమూ వాడుతున్నాం.

బ్లాగుల్లో వ్యాసాలు, సలహాలు, విమర్శలు, వైద్యం, సాంకేతికం, చరిత్ర, హాస్యం, ఛాయాచిత్రాలు, సమీక్షలు, సాహిత్యం ఇలా అన్ని అంశాలను చేర్చుకుంటూ ముందుకు పోవటం మనం గమనించవచ్చు. మనం ఒకసారి రాసిన విషయాన్ని ప్రచురిస్తే దాన్ని టపా అని పిలుస్తా. అంటే బ్లాగు రచయిత ఈ టపా ద్వారా పాఠకుల్ని పలకరిస్తాడు.

ఇంకా చెప్పాలంటే ఇది అంతర్జాల దినచర్య పుస్తకం అని చెప్పుకోవచ్చు. డైరీలో రాసుకునే విషయాలకి నియమ నిబంధనలు ఉండవు. అంటే మనసులో నుండి వచ్చే ప్రతిమాటని డైరీలో రాసుకుంటాము. డైరీ పూర్తిగ వ్యక్తిగత మైనది. అది అందరికి ప్రదర్శనగా ఉంచలేము. బ్లాగు కూడా డైరీ వంటిదే అయినా అది అంతర్జాలంలో ప్రచురించాక బ్లాగ్ పాఠకులందరికీ దాన్ని చూసే అవకాశం కలుగుతుంది. (అందువల్ల బ్లాగు రచయిత ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని బ్లాగు టపాలను రాయడంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. పూర్తిగా వ్యక్తిగత విషయాలను అశ్లీల, సామాజిక, వ్యతిరేకాంశాలను బ్లాగుల్లో ప్రచురించ కుండా ఉంటే మంచిది.)

ఒక బ్లాగులో ఎన్నో రకాలైన అంశాలను టపాలుగ ప్రచురించవచ్చు. బ్లాగు టపాలను ప్రతిరోజు రాయాలన్న నియమ నిబంధనలేమీ ఉండవు. వ్యక్తిగత బ్లాగులు రాసేవాళ్లకి లేదా తమ బ్లాగుల్ని తాము ఎంచుకున్న పాఠకులకి మాత్రమే కన్పించేలా చేసుకునే సౌలభ్యం కూడా ఈ బ్లాగుల్లో ఉంటుంది.

బ్లాగులలో చర్చలు, వాదోపవాదాలు జరుగుతూ ఉంటాయి. అందువల్ల పాఠకుడు కూడా ఇంకొకరి బ్లాగుల్లో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం కూడా ఉంటుంది. ఒకరకంగా చెప్పాలంటే బ్లాగు కూడా ఒక వెబ్ సైట్ వంటిదే. ఈ బ్లాగులన్నీ ఉచితంగా ఏర్పాటు చేసుకునే వీలుంది. బ్లాగు ఒక మీడియాలాగ పని చేస్తుంది. ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్న టి.వి. రేడియో, న్యూస్ పేపర్ వంటి మాధ్యమాలు ప్రజలకి ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో మనకు తెలిసిందే. వారు ఒక వార్తను ప్రకటించిన తర్వాత ఒక పౌరుడు తన అభిప్రాయాన్ని తెలియ జేయడానికి అవకాశం ఉండదు. వారికి మన అభిప్రాయాన్ని తెలియ జేసినా వారు వెంటనే ప్రచురించే అవకాశం ఉండదు. ఒకవేళ మీడియా వారు పౌరుని అభిప్రాయాన్ని తిరిగి ప్రచురించేలోగ ఆ సమస్య, దేశ రాజకీయాలు వెంట వెంటనే మారిపోతూ ఉంటాయి. టి.వీ ల వంటి వాటిలో వారికి అందుబాటులో ఉన్న ప్రజలతో మాత్రమే చర్చలు నిర్వహించి అభిప్రాయ సేకరణలు చేస్తారు.

అయితే బ్లాగుల్లో మాత్రం ఒక టపా ప్రకటించిన వెంటనే దాన్ని అంతర్జాలం లోకి ప్రసారం చేసే అగ్రిగేటర్లు ఉన్నాయి. ఉదా : మాలిక, కూడలి, జల్లెడ, హారం. అత్యంత వేగవంతమైన ఈ వ్యవస్థ వల్ల బ్లాగు త్వరగా ప్రచురించటం చేత అందరికీ అందుబాటులోకి వస్తుంది. బ్లాగుని చదివిన పాఠకులు ఆ సమస్యలపై గాని లేదా దాని మీద అభిప్రాయం గాని వెంటనే తెలియజేసే అవకాశం బ్లాగులోకే ఉంటుంది. దానివల్ల ఆ అంశం మీద పాఠకులు ఎంతమందైనా స్పందించి తమ విభిన్న మైన అభిప్రాయాలను చెప్పటం వల్ల ఆలోచనాత్మక మైన చర్చలు జరిగే అవకాశం ఉంటుంది. ఈ పరిణామాలను

మనం పరిశీలిస్తే ఇతర మాధ్యమాల కన్నా బ్లాగు సందేశం త్వరగా ప్రజల్లోకి వెళుతుంది. ప్రజల అభిప్రాయాలను కూడా అంత తొందరగా తెలుసు కోగలుగుతారు.

అయితే బ్లాగు పుట్టకముందు అంతర్జాలంలో చర్చావేదికలు ఉండేవి. ఆ చర్చా వేదికలన్నీ ఒక వెబ్ సైట్ లో నిర్వహించేవారు. ఒక చర్చనీయాంశాన్ని చెప్పిన తరువాత పాఠకుల అభిప్రాయాలన్నీ దానికింద వస్తుండేవి. 1983 -84 ప్రాంతంలో ఎతీవఅ జు తీవఽ ఎుఅ అనే వ్యక్తి mod bar పేరుతో ఒక సంగ్రాహకగూడు ప్రారంభించాడు. ఇతని సైట్లలో టపా అయిన అభిప్రాయాల క్లుప్తీకరణలు ఆ సంగ్రహకగూటిలో ప్రదర్శిత మయ్యేవి. ఇతర గూళ్లకి లంకెలు ఉండటం వల్ల మూడ్ బార్ ని మనం ప్రపంచంలోనే తొట్టతొలి బ్లాగుగ పరిగణించవచ్చు. కాని అది ఎనిమిది నెలలకు 8 మించి కొనసాగలేదు. బ్రయన్ గారి సంగ్రహక గూడు మొట్ట మొదటి బ్లాగు అయినప్పటికి దాని సంగతి బ్లాగర్లు ఎవరికీ తెలియదు. మన ఆధునిక బ్లాగులు పరిమాణం చెందినది మాత్రం 1990లలో.

విస్తారంగా ప్రాచుర్యం పొందిన ఆన్ లైన్ డైరీల నుంచి జనం వాటిల్లో తమ వ్యక్తిగత జీవితాల గురించి రాసే వాళ్ళు. Journalists Journalers, Escribi tionists అని అలాంటి వారికి రకరకాల పేర్లుండేవి. బ్లాగు టపాల్ని అప్ డేట్స్ అనేవారు. కొన్ని సాలెగూళ్ళలో Whats now అనే బొత్తాము ఉండేది. ఇందులో సదరు సాలెగూటి నిర్వాహకుల అభిప్రాయాలు తేదీలతో సహా ప్రచురిత మయ్యేవి. వాటిల్లో ఇప్పటి బ్లాగుల్లా వ్యాఖ్యా సౌకర్యం ఉండేది కాదు. కాని సైటు కంతా కలిపి ప్రధానపుట లో అతిథి పంక్తులు అని ఒకటుండేది. అందులో సందర్శకులు తమ అభిప్రాయాలు రాయొచ్చు. ఇవికాక కేవలం వార్తాహరగూలళు కొన్నుండేవి. వాటిల్లో Matt Druge స్థాపించిన Drudge Report, ఇంకా Institute for public Accuracy వారి సాలెగూటిలో ఆ రోజుల్లో టపా అయిన సంక్షిప్త వార్తకథనాలు ప్రముఖమైనవి. అలాగే kibe అనే ఆయన తన సాలెగూటిలో తరచుగా రాసిన వార్తా వ్యాఖ్యాలు కూడా బ్లాగుల నిర్వచనానికి లోబడేవే.

2004లో బ్లాగులు అంతర్జాలంలో ప్రముఖ పాత్రను వహించాయి. వార్తా సంస్థలు, రాజకీయ వార్తల కోసం ఇతర విషయాలను సర్వే చేయటం కోసం జనాభిప్రాయాన్ని తెలుసుకోవటం కోసం బ్లాగుల్ని ఉపయోగించ సాగారు. బ్లాగుల్ని నిర్వహించుకోవడానికి, సృష్టించు కోవడానికి అనేక సంస్థలు బ్లాగర్లకి అవకాశాలు కల్పించాయి. ''బ్లాగులకు సామాన్యంగా ఉండే రెండంశాలు బ్లాగ్చక్రాలు, వ్యాఖ్యాలు. బ్లాగ్ రోల్స్ అంటే ఒక బ్లాగ్ నుండి లింకులు ఇచ్చిన బ్లాగుల జాబితా తన బ్లాగుకు దగ్గర సంబంధం కలిగిఉన్న బ్లాగులకు లింక్‌లు ఇవ్వడం ద్వారా బ్లాగరు తన బ్లాగ్ ఒక సందర్భాన్ని సృష్టిస్తారు. ఈ లింకుల ద్వారా ఒక బ్లాగు ఎన్నిసార్లు ఉదహరించ బడిందో లెక్కవేస్తారు. బ్లాగర్లు వ్యాఖ్యలను చాలా కీలక మైనదిగా భావిస్తారు. దీనివల్ల బ్లాగుల సత్తాను తెలుసుకునే అవకాశం ఉంటుంది.

బ్లాగులు వర్గీకరణ :

వ్యక్తిగతం : బ్లాగు అంటే ఆన్ లైన్ డైరీ లేదా జర్నల్ అని వ్యవహారంలో ఉంది. సరళమైన భాషలో రచనానుభవం లేనివారు కూడా తమ దైనందిన జీవన సరళిని వారి కవిత్వాన్ని లేదా కథలను లేదా లోకాభిరామాయణాన్ని ముచ్చట్లను ఈ బ్లాగులో రాసుకుంటారు. దీనిలో వ్యాఖ్యల రూపంలో పాఠకులు కూడా తమ అనుభవాలను రాస్తుంటారు. కాలేజి విద్యార్థులు, ఉద్యోగులు వారికున్న మనస్పర్థలను, కోపాలను, తాపాలను ఇతరులపై ప్రదర్శించటానికి ఈ బ్లాగులు బాగా ఉపయోగపడుతున్నాయి.

ఆలోచనాత్మకం : పైన చెప్పుకున్న వ్యక్తిగత బ్లాగులు బ్లాగర్ల జీవితంలోని సంఘటనలకు సంబంధించి నవై ఉంటాయి. అయితే ఇందులో ఏదైనా ఒక సామాజిక అంశంపైన గాని, వార్తలలోని ప్రముఖ విషయం మీద గాని బ్లాగరు తన ఆలోచనలను విమర్శను రాస్తాడు. ఈ

విషయాలపై పాఠకుడికి కూడా ఆలోచన పుట్టిస్తాడు. ఇందులో కేవలం రాజకీయ అంశాలే కానక్కరలేదు. ఆధ్యాత్మిక, సినిమారంగం, సాహిత్య సంగీత పరమైన అంశాలేవైనా కావొచ్చు. బ్లాగులు ప్రత్యేకంగా ఉన్నట్లుగా మనకు గోచరిస్తాయి.

మిత్రబ్లాగు : ఒకే అంశం మీద ఒకే అభిప్రాయం కలిగిన వారు ఒకే బ్లాగును నిర్వహిస్తారు. వీటిని మిత్రబ్లాగులు అంటారు. దీనిలో చిన్న చిన్న టపాలు రాస్తారు. ఒకరి కేంట ఎక్కువ మంది ఈ బ్లాగును రాయటం వల్ల తరచుగా టపాలు కన్పిస్తుంటాయి. ఈ బ్లాగు రచయిత తన బ్లాగును తన స్నేహితుల బ్లాగులతో అనుసంధానించ గలిగే వీలు కల్పిస్తారు.

విషయాత్మకం : ఒక ప్రత్యేకమైన విషయంపైన రాసే బ్లాగులను విషయాత్మక బ్లాగులు అంటారు. ఉదా: గూగుల్ బ్లాగులను చెప్పుకోవచ్చు. గూగుల్ కు సంబంధించిన వార్తలు మాత్రమే ఇందులో ఉంటాయి. సాంకేతిక పరమైన అంశాలను మాత్రమే రాసే బ్లాగులు కూడా విషయాత్మక బ్లాగులు అవుతాయి.

వార్తలు : కొన్ని బ్లాగులు వార్తలను అందిస్తూ ఉంటాయి. వాటిలో రాజకీయమైన, దేశానికి సంబంధించిన, క్రీడలకు సంబంధించిన సంగీతానికి సంబంధించిన వార్తలను ఈ బ్లాగుల్లో మనమూ చూడవచ్చు.

సంయుక్తం : ఒక విషయం గురించి ఒకే బ్లాగులో ఒకరికంటే ఎక్కువ మంది కాని లేదా ఎవరైనా రాసే బ్లాగులన సంయుక్త బ్లాగులు అని అంటారు.

రాజకీయ బ్లాగులు : రాజకీయ బ్లాగులు బ్లాగుల్లో ఎక్కువగా కనిపిస్తాయి. రచయితకు ఆసక్తిగా ఉన్న ఏ అంశానైనా ఈ బ్లాగుల్లో రాస్తారు. వార్తల వెబ్ సైట్ లోని వార్తలకు లింకులిచ్చి వాటిమీద తమ అభిప్రాయాలను వార్తల పక్షపాతధోరణిని విమర్శిస్తూ రాస్తారు.

చట్టపరమైనవి : న్యాయ, చట్టపరమైన విషయాలను చర్చించే బ్లాగులను చట్టపరమైన బ్లాగులు అంటారు.

డైరక్టరీ బ్లాగులు : రకరకాల వెబ్ సైట్ల వివరాలను వర్గీకరించి క్రమపద్ధతితో అమర్చిన బ్లాగులు, వార్తలకు సంబంధించిన బ్లాగులు కూడా ఈ బ్లాగుల కిందికి వస్తాయి.

ప్రసారమాధ్యమాల బ్లాగులు : ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలలో వార్తల్ని ప్రసారం చేసేటప్పుడు ఏమైనా పొరపాటుగ చెప్పినా, చూపినా ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అప్పుడు కొన్ని బ్లాగులు ఈ మీడియాకి అండగా ఉండే బ్లాగుల్లో సహకారమైన రచనల్ని అందిస్తుంటారు. లేదా వారు ఆ వార్తలను ఎందుకు అలా చూపించవలిసి వచ్చిందో వాటి వెనుక ఉన్న పరిస్థితులను వివరిస్తూ ఉంటారు. కొంతమంది బ్లాగర్లు ప్రసారమాధ్యమాలు చేసే తప్పులను ఎత్తి చూపిస్తూ టపాలు రాస్తుంటారు.

వ్యాపార సంస్థల బ్లాగులు : వ్యాపార సంస్థలు తమ అధికారిక బ్లాగులు ప్రచురిస్తూ వారి వ్యాపారాభివృద్ధి కి బాటలు వేసుకుంటారు. అనేక విశ్వవిద్యాలయాలు, సంస్థలు తమ సమాచారాన్ని తెలియజేయుట కొరకు ఈ బ్లాగులను ఉపయోగిస్తున్నారు.

సలహా : చాలా బ్లాగులు రకరకాల సమస్యలపై సలహాలు సూచనల్ని అందిస్తుంటారు.

మతపరమైనవి : ఈ బ్లాగుల్లో మతపరమైన ఆధ్యాత్మిక సలహాలు, శ్లోకాలు మంత్రాలు, మత గ్రంథాలు, మత పరమైన విశ్లేషణలు చర్చిస్తూ ఉంటారు.

ఫార్మేట్లు : ఇవి ప్రత్యేకమైన ఫార్మెట్లను కలిగి ఉంటాయి. అంటే బొమ్మల బ్లాగులు, వీడియో బ్లాగులు, కార్టన్ బ్లాగులు మొదలైనవి.

ఆడియో బ్లాగులు : ఇవి 2000 సంవత్సరాల నుండి బాగా అభివృద్ధి చెందాయి. సినిమా పాటలు, సంగీతం లేదా వ్యక్తిగతంగా పడుకున్న పాటలు ఉంటాయి.

ఫోటోగ్రఫి : డిజిటల్ కెమెరాలు, మొబైల్ కెమెరాల ద్వారా తీసిన ఫోటోలను ఈ బ్లాగుల్లో ప్రదర్శిస్తారు. వీటిల్లో రకరకాల అంశాలకు చెందిన అంశాలుంటాయి.

వీడియో : జనవరి 2005 న మొదటి వీడియో బ్లాగు స ృష్టించబడింది. దీనితో వీడియో బ్లాగింగ్ బాగా వ్యాప్తిలోకి వచ్చింది.

పిల్లల బ్లాగులు : చిన్న పిల్లలకోసం కథలు, పాటలు, హస్తకళలు, వైజ్ఞానిక విషయాలు మొదలైనవి ఉంటాయి.

సైన్స్ బ్లాగులు : విశ్వ రహస్యాలు, భౌగోళిక, శాస్త్రీయ విజ్ఞానం ఈ బ్లాగుల్లో కనిపిస్తాయి.

వంటల బ్లాగులు : తెలుగు వంటలతో పాటు ఇతర ప్రాంతాల వారి వంటలను కూడా పరిచయం చేసే బ్లాగులు.

హస్త కళలు : పెయింటింగ్, కుట్లు, అల్లికలు, వంటి హస్త కళలకి సంబంధించినవన్నీ ఇందులో ఉంటాయి.

ప్రాంతీయవాదపు బ్లాగులు : ప్రస్తుత దేశ, రాష్ట్ర, రాజకీయ పరిణామాలకు, ప్రాంతీయవాదుల మనోభావాలకు అద్దంపుడుతూ రాస్తున్న బ్లాగులివి.

సాహిత్య బ్లాగులు : కథలు, కవితలు, సాహిత్య వ్యాసాలు, పద్యాల రచయితల జీవిత విశేషాలను పొందుపరిచే బ్లాగులివి.

తెలుగు పాటల సాహిత్యం : తెలుగు సినిమా, జనపదం, ఆధాత్మిక పాటల సాహిత్యం ఇందులో ఉంటాయి.

ముగింపు :

ఇలా తెలుగు సాహిత్యాన్ని బ్లాగులు చాలా వ్యాప్తి చేస్తున్నాయి అని చెప్పడానికి పై విషయాలే స్పష్టంగా తెలుస్తున్నాయి. ఇప్పుడున్న కాలపరిస్థితుల దృష్ట్యా సాహిత్యం బ్లాగుల ద్వారా వ్యాప్తి చెందుతూ ప్రపంచం ముందు తేటతెల్లం చేస్తున్నాయి.

ఇతర మాధ్యమాల కన్నా బ్లాగు సందేశం త్వరగా ప్రజల్లోకి వెళుతుంది. దాని పైన విమర్శ సద్విమర్శలు కూడా అందుబాటులో ఉంటున్నాయి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీవేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రచురిత 'హితోపదేశ' గ్రంథ విశిష్టత

- వడ్లమూడి యోగీశ్వరరెడ్డి, పరిశోధక విద్యార్థి, ప్రాచ్యపరిశోధనసంస్థ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఆంధ్రసాహిత్యంలో అధునాతన యుగంలో ఎన్నో గ్రంథాలు ముద్రణ భాగ్యానికి నోచుకోకుండా ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతంలో ఉన్న వివిధ పుస్తక భాండాగారాలో ఇప్పటికీ మూలుగుతూ అనేక అముద్రిత గ్రంథాలు ఉన్నాయని చెప్పవచ్చు. అయితే అముద్రిత గ్రంథాలు మనకు రెండు రూపాల్లో దర్శనమిస్తాయి.

1. తాళపత్ర ప్రతులు, 2. కాగితపు రాతప్రతులు. తాళపత్ర ప్రతులు తరతరాలుగా ఒక జాతికి వారసత్వంగా సంక్రమించే సంపద వంటివి. కాగితపు రాతప్రతులు ఆ తాళపత్ర ప్రతుల మాతృకలకు పుత్రికలు. అలాగని కాగితపు ప్రతులన్నీ చూసిరాసినవేనని చెప్పలేము. కొన్ని మూలగ్రంథాలు మౌళికంగా కాగితంపైనే రాయబడి ఉంటాయి.

ఒక మూలతాళపత్రప్రతి మరొక తాళపత్రప్రతికి పుత్రిక కావచ్చు. ఈ పద్ధతి కాగితం వాడుకలోనికి రాకముందు వరకు జరుగుతుండేది. ఎప్పుడైతే కాగితం రాతక ప్రధాన ఉపకరణమైనదో ఆనాటి నుండే శిథిలమై, పొట్టులా రాలిపోతున్న తాళపత్రప్రతులను ఉద్ధరించే క్రమంలో మాతృకైనటు వంటి తాళపత్రాలను చూసి కాగితంపైకి ఎత్తిరాయడం ప్రారంభమైంది. దీనినే Transcription of Manuscripts అంటారు.

ఇలా అనేకానేక తాళపత్రప్రతులు సి.పి.బ్రౌన్ గారి కాలంలో కాగితాలపై ఎత్తిరాయబడ్డవి. ఈ బృహత్కార్యానికి ప్రధానకారుడు, ప్రేరకుడైన బ్రౌన్‌దొర. తెలుగు భాషపై అభిమానం పెంచుకొని, ఆ భాషోద్ధరణకై తన జీవిత సర్వస్వాన్ని త్యాగం చేసిన ఒక పాశ్చాత్య పండితుడు కావడం ఆశ్చర్యకరమైన అంశమేకాదు; తెలుగు జాతి సర్వదా కృతజ్ఞత చూపవలసిన విషయం.

ఈ విషయాలన్నీ ఎందుకు చెప్పుకుంటున్నామంటే 13వ శతాబ్దికి ముందువాడైన నారాయణ పండితుడు సంస్కృతంలో నీతికథాకావ్యంగా రాసిన 'హితోపదేశం' అనే మహాగ్రంథాన్ని సి.పి.బ్రౌన్ తన పర్యవేక్షణలో బెల్లంకొండ రాఘవాచార్యులచే తెలుగుటీకా తాత్పర్యంతో కాగితంలోకి తెనిగింపజేసి పుణ్యం కట్టుకున్నాడు. ఇండో యూరోపియన్ భాషా సంప్రదాయాలను తెలుగులో చొప్పించి పాశ్చాత్య పద్ధతిలో గ్రంథ నిర్మాణానికి సి.పి.బ్రౌన్ చేసిన కృషికి హితోపదేశం ఒక ఉదాహరణ. దీన్ని క్రీ.శ॥ 1852లో మద్రాసులో తన పర్యవేక్షణలో బెల్లంకొండ రాఘవాచార్యులచే ప్రతిపదార్థ, తాత్పర్యాలను ఆనాటి తెలుగు వ్యావహారికభాషలో రాయించడం విశేషం. అందులోను బ్రౌన్ స్వహస్తలిపితో ఈ పుస్తకం ముద్రణకు యోగ్యమని ఆయన స్వయంగా రాయడం జరిగింది.

"The Hitopadesa in Sanskrit with a commontary explaining every word in Telugu (హితోపదేశము సటీకా) Written under the directions of C.P. Brown, Madras 1852. The text is that of Proffessor Johnson printed in 1847. But in some places it has been amended and the interpretation also has been Corrected."

"This Telugu Commentary deserves publication. This volume is the sole existing one. It is the original volume in the learned authar's own handwriting."

- C.P. Brown, April. 1855.

ఈ టీక 1852, డిసెంబర్ 11 తేది నుండి 1853, జూలై 2 తేది మధ్యకాలంలో రాసినట్లు తెలుస్తుంది. ఈ రాతప్రతి టీకాకారుని స్వహస్తలిఖితమని, బ్రౌన్ ఆదేశాను

సారం రచించినట్లు పేర్కొనబడింది. ఈ గ్రంథానికి ఈ రాతప్రతి ఒక్కటే ఉన్నట్లు ముఖపత్రంలో ఆంగ్లభాషలో రాయబడి ఉండటం విశేషం. ఈ గ్రంథం చివర టీకాకర్త స్వయంగా ''ఇది మహారాజశ్రీ శ్రీ సి.పి.బ్రౌన్ వారి శెలవు ప్రకారం బెల్లంకొండ రాఘవాచార్యులు హితోపదేశమునకు 1852 సంవత్సరంలో డిసెంబరు నెల తారీఖు 11 ఆరభించి 1853 జూలై 2వ తారీఖు వరకు సంపూర్ణం చెసెను''. అని రాసి ఉండటం గమనింపదగింది.

ఈ హితోపదేశ గ్రంథ ముందుమాటలో ''ఈ ఆంధ్రటీక క్రీ.శ॥ 1847 లో జాన్సన్ పరిష్కరించిన ప్రతిని ఆధారం చేసుకొని రాయడం జరిగింది, అక్కడక్కడ వ్యాఖ్యానకారుడు కొన్ని మార్పులు చేశాడు'' అని ఆచార్య వేమూరి వేంకటరమణారెడ్డి గారు తెలిపారు.

శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనసంస్థ మ్యానుస్క్రిప్ట్ గ్రంథాలయంలో కొశిఎన చీశి. 7976 సంఖ్యతో ఉన్న ఈ కాగితపు రాతప్రతికి ఒక వైశిష్ట్యం ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న కాలంలో ముందుజాగ్రత్త చర్యగా మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలోని తాళపత్ర, కాగితపు రాతప్రతులన్నీ తిరుపతి ఓరియంటల్ కాలేజీ లైబ్రరీలో భద్రపరచడం జరిగింది. అప్పుడే శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనసంస్థ ఏర్పడింది (జూలై, 1939). యుద్ధానంతరం తిరిగి రాతప్రతులన్నీ మద్రాస్‌కు తరలించడం జరిగింది. ఆ తరలింపులో పొరపాటున సి.పి.బ్రౌన్ 'హితోపదేశ' కాగితపు రాతప్రతి ఓ.ఆర్.ఐ. గ్రంథాలయంలోని ముద్రిత పుస్తకాలలో కలిసిపోయి ఇక్కడే ఉండిపోయింది. ఇది కాలక్రమేణ గ్రంథాలయం స్వీకరింపబడి 7976 అనే స్టాక్ నెంబర్‌తో దేవస్థానం సేకరణ (T.T.D.Collection)లోకి వచ్చింది. చాలాకాలం సి.పి.బ్రౌన్ రాయించిన హితోపదేశం తెలుగుటీక సంస్కృత గ్రంథాలలో ఉండిపోయింది.

ఈ సంస్థ కాగితపు రాతప్రతులు వివరణాత్మక సూచిక (Descriptive Catalogue) తయారు చేయడానికి 1985లో డా॥ కె.జె.కృష్ణమూర్తి, డా॥ ముదివేడు ప్రభాకర రావు రాతప్రతుల్ని సమీకరణ చేస్తున్న సందర్భంలో వారికి సహాయంగా తోడ్పడుతున్న శ్రీ టి. అనంత నారాయణ గారి చేతికి హఠాత్తగా ఈ ప్రతి రావడం, గుర్తించడం జరిగింది. అప్పుడే ఈ రాతప్రతి వైశిష్ట్యం తెలుసుకోవడం జరిగింది.

హితోపదేశం ముద్రిత గ్రంథ పీఠికలో ఈ ప్రతి గురించి ముదివేడు ప్రభాకరరావు గారు ''ఈ ప్రతి దాదాపు 55 సంవత్సరాలు (1930-1985) పరిశోధకుల కన్నుగప్పి అజ్ఞాతంగా ఉండిపోవడంవల్ల శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయ తెలుగు అధ్యాయనశాఖలో సి.పి.బ్రౌన్ రీసర్చ్ ప్రాజెక్టును నిర్వహించిన ఆచార్య జి.ఎన్.రెడ్డి, రీసర్చ్ ఆఫీసర్‌గా పనిచేసిన బంగోరె ప్రభుతులకు దీని ఆచూకి తెలుసుకునే అవకాశం లేకపోయింది. పైగా బ్రౌన్ కాలేజిలో దాదాపు 30మంది పండితులు పనిచేసినట్లు పరిశోధనాపరమేశ్వర శ్రీ నిడుదవోలు వేంకటరావు గారు ' బ్రౌన్ పండిత మండలి ' అనే వ్యాసంలో పేర్కొన్నారు. కానీ, బెల్లంకొండ రాఘవాచార్యుల పేరు ఆ పట్టికలో లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందని అందుచేత ఈ గ్రంథం యొక్క ఉనికిగాని, ఈ వ్యాఖ్యాత ఆచూకి గాని తెలుసుకొనే అవకాశం 1985 వరకు ఎవరికి కలుగలేదు. ఈ గ్రంథంలో తప్ప బెల్లంకొండ రాఘవాచార్యుల ప్రస్తావన బ్రౌన్ సాగిత్యంలో గాని, యితరత్ర ఎక్కడా కనబడడం లేదు. ఈయన సర్కారు ప్రాంతానికి చెందిన వైష్ణవ సంస్కృత పండితుడని మాత్రం చెప్పవచ్చు.'' అని తెలిపారు.

హితోపదేశం - గొప్ప నీతికథాకావ్యం :

మానవుని మస్తిష్కంలో 'కథ' ఉద్భవం ఎప్పుడు జరిగిందో చెప్పడం కష్టం. మానవుని భాష ఎంత ప్రాచీనమో, కథ కూడా అంత ప్రాచీనమైనదని చెప్పవచ్చు. ప్రాచీన భారతదేశం కళలకే కాదు, కథలకు కూడా పుట్టినిల్లు. పరాక్రమ, సాహస, అద్భుత అనుభవాలతో కూడిన కథలు, సముద్ర యాత్రలతో కథలు, విజ్ఞాన నీతి ధర్మబోధక కథలు, శృంగార కథలు ఇంకా ఎన్నో

కథలు ఇక్కడే మొలకెత్తాయి. ఈ కథలు అతి ప్రాచీన కాలంలోనే దేశాంతరాలు వరకు వ్యాపించి ఆయా దేశాల రంగు, వాసలను పూసుకొని అక్కడే స్థిరపడ్డవి. ఒక విధంగా ప్రపంచ కథలన్నిటికి భారతీయ కథలే మూలమంటే అతిశయోక్తి కాదు.

కథాసాహిత్యాన్నంతటిని ప్రధానంగా నాలగు విభాలుగా చేసుకుంటే 1. అలంకారిక శైలిలో వచ్చిన గద్య కథాకావ్యాలు - కాదంబరి, దశకుమార చరిత్ర మొ॥, 2. సాహస కథలు (కాల్పనిక కథలు) - బృహత్కథ, శుకసప్తతి, విక్రమార్కుని కథలు మొ॥, 3. రాజనీతి, వ్యవహార జ్ఞానాన్ని బోధంచే కథలు - పంచతంత్రాది కథలు, 4. ధర్మబోధనకై మత సంబంధమైన నేపథ్యంలో పుట్టిన కథల - బౌద్ధ, జైన కథలు.

ప్రస్తుత హితోపదేశ గ్రంథం పై వర్గంలో మూడవ విభాగానికి చెందింది. సంస్కృత కథాసాహిత్యంలోని గొప్పతనమేమిటంటే సమాజంలో వ్యక్తులు చేసే కుట్రలను, కుతంత్రాలను, కల్పిత నాయధేయాలతో కథలను అల్లి చెప్పడమే కాకుండా, ఆయా వ్యక్తుల స్వభావాలను, రూపురేఖలను భావించి వారికనుగుణమైన జంతువులపై, పశువులపై, పక్షులపై ఆరోపించి అవి మానవునివలె ప్రవర్తిస్తూ మాట్లాడే పద్ధతిలో కథ నడపడం, దోషులను బహిరంగంగా విమర్శించక సున్నితంగా వారి ప్రవర్తనలో పరివర్తన, మార్పు వచ్చే విధంగా చెప్పడం కథానిర్మాణంలోనే గొప్ప ప్రయోగం!. అందుకే సంస్కృత కథాసాహిత్యం వట్టి కథలు కావు అవి నైతిక విలువల్ని నిర్దేశిస్తూ సామాజిక దుర్నీతిని విమర్శించే కథలు.

సంస్కృతంలో ఉన్న నీతి కథాసంపుటాలను చూస్తే 1. విష్ణుశర్మ రాసిన పంచతంత్రం, 2. నారాయణ పండితుడు రాసిన హితోపదేశం, 3. వసుభాగుడు రాసిన తంత్రోపాఖ్యానమ్ - తమిళ భాషానవాదం, 4. దుర్గ సింహుడు రాసిన పంచతంత్రమ్ - కన్నడ భాషానువాదం

విష్ణుశర్మ పంచతంత్రం (దాక్షిణాత్య పాఠం) మూలం చేసుకొని ద్రావిడ భాషల్లోకి అనువదించబడింది. తెలుగులో దూబగుంటి నారాయణకవి, భానుకవి, వెంకటనాథకవి మొదలైనవారు పద్య, వచన రూపంలో అనువదించారు.

హితోపదేశం :

హితోపదేశం పంచతంత్రం యొక్క రూపాంతరాలలో ఒకటి. పంచతంత్రంలోని కథలన్నీ దీనిలో చోటు చేసుకున్నవి. విష్ణుశర్మ పంచతంత్రాన్ని అనుసరిస్తూ చాలాకాలం తరువాత పుట్టిన గ్రంథం నారాయణ పండితుని హితోపదేశం. ఇదే విషయాన్ని ''పంచతంత్రా త్తథాన్యస్మాద్ గ్రంథాదాకృష్య లిఖితే'' అని రచయిత పంచతంత్రాన్ని అనుసరించి రచించినట్లుగా చెప్పుకున్న అనేక విధాలుగా, అనేక చోట్ల రచయిత స్వతంత్రించే హితోపదేశాన్ని రాశాడని చెప్పవచ్చు. ముదిగంటి సుజాతరెడ్డి సంస్కృత సాహిత్య చరిత్ర గ్రంథంలో ''పంచతంత్రంలో కన్న కవి ఎక్కువ కథలను కూర్చాడు. ఎక్కువ కథలే కాక ఎక్కువ ఉపదేశాత్మకత కూడా ఈ కథల్లో కన్పిస్తుంది. దీన్ని బట్టి హితోపదేశం అన్న పేరు ఈ పుస్తకానికి తగిట్లుగా వున్నది. ఒకొకసారి రచయిత దృష్టి కథాకథన నిర్వహణం కన్న ఉపదేశ బోధన మీదే ఎక్కువ. అయినా కథాకథనంలో ఎక్కడా లోపం జరగలేదు.'' అని చెప్పారు. హితోపదేశం పుట్టిన తరువాత పంచతంత్రాన్నే పక్కనపెట్టి సంస్కృత సాహిత్య విద్యార్థులకు పఠనీయ గ్రంథంగా బహుళ ప్రాచుర్యాన్ని సంపాదించిందని విమర్శకుల అభిప్రాయం.

విదేశ పండితులు చేసిన హితోపదేశ ప్రచురణలను పరిశీలిస్తే

1. డా॥ చార్లెస్ విల్కిన్స్ - 1804
2. సర్ విలియమ్ జోన్స్ - 1810
3. విల్‌హెల్మ్ వాన్ ష్లెగెల్ - 1829
4. సి. లాసెన్ - 1835
5. ఫ్రాన్సిస్ జాన్సన్ - 1848 (1), 1864 (2)
6. పీటర్ పీటర్‌సన్ - 1887

సి.పి.బ్రౌన్ హితోపదేశ రాతప్రతి 1848 లో వచ్చిన ఫ్రాన్సిస్ జాన్సన్ ముద్రణదే అది. ఈ ముద్రణ పూర్వ

పరిష్కరణల కంటే నిర్దుష్టంగా, నిర్దిష్టంగా ఉందని ముద్రిత హితోపదేశ గ్రంథ పీఠిక ద్వారా తెలుస్తుంది.

పై పాశ్చాత్య పండితులు హితోపదేశం విశిష్టత గురించి అభినందనీయ వ్యాఖ్యలు చేస్తూ అతిప్రాచీనమైన దాక్షిణాత్య పంచతంత్రాన్ని అనుసరిస్తూ బయలుదేరిన అనేక నీతిబోధక కథా సంగ్రహ కావ్యాలలో హితోపదేశం చాలా ప్రధానమైనది. దీన్ని రచించిన నారాయణ పండితుడు వంగ (బెంగాల్) దేశీయుడు. ఈ రచన క్రీ.శ॥ 1000 - 1300 సంవత్సరాల మధ్య జరిగి ఉండవచ్చునని పరిశోధకులు భావించారు. నారాయణ పండితుడు కాలం గురించి సరిగ్గా ఆధారాలు లభించలేదు. సంస్కృత సాహితి చరిత్ర గ్రంథంలో "నారాయణ పండితుడు బెంగాల్ పాలించిన ధవళ చంద్రుని ఆస్థానకవి... హితోపదేశ హస్తలిఖిత ప్రతి క్రీ.శ॥ 14వ శతాబ్దం నాటిది దొరకడం చేత దీని రచన అంతకు పూర్వమే జరిగిందని చెప్ప వచ్చును" అని ముదిగంటి సుజాతరెడ్డి తెలిపారు.

హితోపదేశం పంచతంత్రం వలె లోకప్రసిద్ధమైన నీతి కావ్యమని, ఇది పంచతంత్రం అనుసరిస్తూ పుట్టిందని చెప్తూ మల్లాది సూర్యనారాయణ "దీని ననుసరించి ధవళ చంద్రరాజు నాదరముగాంచిన నారాయణ పండితుడు హితోపదేశము రచించినట్లు తెలియుచున్నది. రచన భేదించును గాని విషయ భేదములేదు" అని సంస్కృత వాఙ్మయ చరిత్ర - ద్వితీయ సంపుటంలో సంక్షిప్తంగా తెలియజేశారు.

గ్రంథ పరిష్కరణ :

హితోపదేశంలోని నాలుగు భాగాలను శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనసంస్థ పరిశోధక బృందం ఈ విధంగా విభజించుకొని శుద్ధ ప్రతిని తయారుచేశారు.

1. మిత్రలాభం - టి. అనంత నారాయణ
   టి.యస్.ఆర్. నారాయణన్
2. సుహృద్భేదము - వి. వేంకటరమణారెడ్డి
   ఇ. చంద్రమౌళి
3. విగ్రహము - సి. గోవిందరాజు
   సి.వి.యస్. సురబహ్మణ్య శర్మ
4. సంధి - ఎం. ప్రభాకర రావు
   ఎం. మునిరత్నం

ఈ అష్ట పరిష్కర్తల కృషిఫలితంగా శుద్ధప్రతి తయారైంది. దీనిని ప్రాచ్యపరిశోధనసంస్థే 2006 లో ముద్రించి, ప్రచురించింది.

హితోపదేశ గ్రంథంలోని కథాక్రమం ఇలా ఉంది.

I. మిత్రలాభం :

1. వృద్ధవ్యాఘ్రపథిక కథ
2. మృగజంబుక కథ
3. వృద్ధమార్జాల కథ
4. చూడాకర్ణ కథ
5. లీలావతీ చందానదాస కథ
6. జంబుకవ్యాధ కథ
7. లావణ్యవతీ వణిక్పుత్ర కథ
8. హస్తిసృగాల కథ

II. సుహృద్భేదము :

1. వానరకీల కథ
2. రజకగర్దభ కథ
3. మహావిక్రముడనే సింహము కథ
4. కుట్టినీమర్కట కథ
5. నా పితపరివ్రాజక కథ
6. బంధకీదండనాయక కథ
7. కాక కనకసూత్ర కథ
8. సింహ శశక కథ
9. సింహ సంజీవక కథ
10. టిట్టిభసముద్ర కథ

III. విగ్రహము :

1. ఖగవానర కథ
2. రజకగర్దభ కథ
3. శశకగజయూథ కథ

4. హంసకాక కథ
5. కాకవర్తక కథ
6. రథకారబంధకీ కథ
7. సృగాల, శుక, కాక కథ
8. శూద్రక వీరవర కథ
9. గృధ్రనాపిత కథ

IV. సంధి :

1. హంసకూర్మ కథ
2. మత్స్యత్రయ కథ
3. వణిక్పుత్రకీ కథ
4. బకనకుల కథ
5. మునిమూషిక కథ
6. బకకర్కటక కథ
7. భగ్నభాణ్డద్విజ కథ
8. సున్దోపసున్ద కథ
9. బ్రాహ్మణధూర్తరతయ కథ
10. కాక, వ్యాఘ్రు, జంబుక కథ
11. సర్పమణ్డూక కథ
12. మాధక నకుల కథ

శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనసంస్థ మ్యానుస్క్రిప్ట్ గ్రంథాలయంలో Stock No. 7976 సంఖ్యతో ఉన్న సి.పి.బ్రౌన్ కాగితపు రాతప్రతి పరిష్కరణ చేశాక. గ్రంథ పీటికలో "డా॥ జార్జ్ అర్తోలా ప్రకారం దక్షిణ భారతదేశంలో నారాయణ పండితుని హితోపదేశ తాళపత్ర ప్రతులు 17 వరకు లభ్యమౌతున్నాయి. వాటిలో శ్రీవేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనసంస్థ గ్రంథాలయంలో 2649 సంఖ్య గల కాగితపు ప్రతి సమగ్రంగా దేవనాగరి లిపిలో లభిస్తూ ఉందని" ముదివేడు ప్రభాకర రావు తెలియజేశారు.

పంచతంత్రం - హితోపదేశం - సరూప్య భేదాలు:

పంచతంత్రం	-	హితోపదేశం
1. మిత్రభేదం	-	1. మిత్రలాభం
2. మిత్రప్రాప్తికం (మిత్రలాభం)	-	2. సహృద్భేదం
3. కాకోలూకీయం	-	3. విగ్రహం
4. లబ్ధప్రణాశం	-	4. సంధి
5. అపరీక్షిత కారకం		

పంచతంత్రంలోని భాగాల పేర్లు, క్రమం కూడా మారింది. పంచతంత్రంలోని కొన్ని కథలను విడిచివేసి కొన్ని కొత్త కథలు హితోపదేశంలో చేర్చడం జరిగింది. శ్లోకాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. కామందక నీతిశాస్త్రం నుండి చాలా శ్లోకాలు చేర్చబడ్డాయి. పంచతంత్రం లాగా హితోపదేశం కూడా అతి సులభమైనశైలిలో రాయబడింది.

పంచతంత్రం - హితోపదేశం - మార్పులు :

1. పంచతంత్రంలోని మూడవ భాగమైన కాకోలూకీం యొక్క రేఖామాత్ర ప్రభావం, హితోపదేశంలోని మూడవ భాగమైన విగ్రహం కథానిర్మాణాన్ని ప్రభావితం చేసింది.
2. పంచతంత్రంలోని కాకోలూకీయం అనుబంధంగా హితోపదేశంలో నాలుగో భాగం సంధి సంపూర్ణంగా కొత్తకల్పన.
3. లబ్ధప్రణాశం పూర్తిగా హరింపబడింది.
4. అపరీక్షిత కారకానికి బదులుగా విగ్రహం, సంధి భాగాల నిర్మాణం జరిగింది.
5. పంచతంత్రంలో మొదటి భాగమైన మిత్రభేదంలోని కథలు కొన్ని హితోపదేశం నాలుగో భాగమైన సంధికి మార్చబడింది.
6. పంచతంత్రంలోని మూడవ భాగమైన కాకోలూకీయంలోని కథలు కొన్ని హితోపదేశం మూడు, నాలుగు భాగాలైన విగ్రహ, సంధులలో సమానంగా పంచబడినాయి.
7. పంచతంత్రంలోని మిత్రభేదం, మిత్రలాభం, కాకోలూకీయంలోని ఎన్నో కథలు తొలగించ బడ్డాయి. తొలగించబడిన కథల స్థానంలో కొత్త కథలు చేర్చబడ్డాయి.

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Translating Metaphors from Literature to Film

- Aswin Kumar DBVN
PhD Scholar, CALTS, University of Hyderabad, Hyderabad.

- Naresh Annem
Assistant Professor, CALTS, University of Hyderabad, Hyderabad.

Abstract :

Metaphor has typically demanded attention not only from the creators of literary work but also from varying areas like linguistics, philosophy, and psychology. Research on verbal metaphors remains unparalleled vis-à-vis the research on non-verbal metaphors. With the cognitive turn in understanding of the metaphor, language is considered as only one of the modalities where metaphor is exhibited, thereby necessitating further research on non-verbal metaphors. This research paper analyzes the translation of metaphors from two of Ruskin Bond's short stories "The Blue Umbrella" and "The Black Cat", to their film adaptations. Furthermore, the usage of visual metaphors in these adaptations is analyzed. The research paper concludes that translating textual metaphors into non-metaphorical images is the most used technique and the film makers have used various visual metaphors to bring lucidity to the conceptual images formed in the minds of the viewers.

Keywords : *Literary Adaptation, Metaphor Translation, Ruskin Bond, Visual Metaphor*

Introduction :

Metaphor as a literary trope has been researched over centuries, and has demanded the attention of not only linguists but also philosophers and psychologists. The traditional view of metaphor, as an embellishment to language, changed with Lakoff and Johnson's proposal in their influential work *Metaphors We Live By* (1980) that metaphor is ubiquitous in everyday language and is fundamental to human thought process (Lakoff and Johnson 6). Language is only one of the modalities in which metaphor is demonstrated, and non-verbal metaphors like visual metaphors have not been investigated at the same magnitude as metaphors in language (Steen 1). When a literary text is adapted into a film, it is important to understand the role of metaphor in the text and "translate" the metaphor onto the screen. Christian Metz opines that metaphor is a difficult aspect of adaption in comparison with other literary figures like synecdoche and metonymy (qtd. in McFarlane 130).

Ruskin Bond is a Sahitya Academy award winner and is a well-known and revered name in Indian households for his short stories for children. Experiences of children and themes surrounding childhood are recurrent in Bond's work. In his own words, "I had a pretty lonely childhood and it helps me to understand a child better" ("My Writings"). Bond's best known works include *Our Trees Still Grow in the Dehra*, *The Room on the Roof, A Flight of Pigeons,* and *Dust on the Mountains,* among others. *A Flight of Pigeons*, *The Blue Umbrella*, *Susanna's Seven Husbands* have been adapted into films. The short story *The Black Cat* was adapted into a short fantasy film.

The Blue Umbrella is a 1980 novella by Bond. Like most of Bond's work, the story is

set in the hills. The plot revolves around a small girl, her blue umbrella that she acquires perchance, and a shopkeeper who is captivated by the girl's blue umbrella and tries to own the umbrella by any means. This novella was adapted into a film of the same name by the Vishal Bharadwaj in 2005 and won the National Film Award for Best Children's Film in 2017. *The Black Cat* is a short story taken from Bond's collection of poems and short stories *Tigers Forever* that is set in the hills of Mussoorie in the charming cottage of Ruskin Bond. This is the story of a black cat that comes in to Bond's life, Miss. Bellows, who is a witch and her attempt to get an old broomstick that Bond buys from an antique shop. This work was adapted into a fantasy short film of the same name by the Assamese film maker Bhargav Saikia in 2017 and has won multiple awards for cinematography.

The current paper attempts to determine the strategies used in "translating" metaphors from text to the film adaptions of *The Blue Umbrella* and *The Black Cat*. Furthermore, an attempt is made to identify the visual metaphors that are used in the adaptations and the purpose of these visual metaphors. Section 1 of this research paper gives a short introduction to the study and defines the research goals. Literature review is documented in Section 2. Methodology is described in Section 3, data analysis and research outcome are documented in section 4 before the ensuing concluding comments in section 5.

Literature Review :

It is important to define the term adaptation as it has been defined in many ways. In the context of this research paper, adaptations are "translations in the form of inter-semiotic transpositions from one sign system (for example, words) to another (for example, images)" (Hutcheon 16).

From the perspective of the film maker, literary works are adapted into films for reasons that oscillate between the commercial value the film holds and the high regard for the literary works. From the audiences' perspective, adaptations provide a chance to compare the individual version of the conceptual images elicited by the text with that of the screen (McFarlane 7). As we consider the topic of translation of metaphor from text to film, we are immediately confronted with the questions of translatability of metaphors and fidelity to the source text.

Firstly, forming a mental image by reading about something is different from seeing the same thing in the form of a picture (Miller 214). Reinforcing this view, Wagner says "The written image, the metaphor on the printed page, is altogether distinct from the physical existence conferred by throwing a picture on a screen" (11). A sense of "loss" is apparent as connections between images can be proposed by linking varying images, but the "exact precision of the verbal image can rarely be transferred" (Giddings 17). According to Bluestone, the mode of evocation does not matter and typically the resulting conceptual images are the same, whether induced verbally or non-verbally (47). This can be extended to suggest that the same conceptual metaphors can be prompted by verbal, textual, and visual media. Different cinematic approaches can be used to translate the metaphor from text to screen without losing the context of the textual metaphor.

Secondly, owing to the differences between the text and visual modes, fidelity to the source is one of the difficult goals to achieve. While fidelity cannot be a reasonable criteria to infer the success of an adaptation, it is a major criteria in reviews of adaptations (Hodgdon v). However, "changes are *inevitable* the moment one abandons the linguistic for the visual medium" (Bluestone 6), which immediately raises the question "is there an indubitable meaning of the text that needs to be faithfully translated into film?". As adapters first interpret the text and then create the adaptation (Hutcheon 18) and these individual interpretations can be different, it is possible that the reader's conceptual images are different from that of the film maker's and for the recipient, the "actual film is now somebody else's phantasy" (Metz 112).

Enumerating the possible strategies of dramatization, Geoffrey Wagner proposed three methods – transposition (adaptation of the novel with minimum changes), commentary (adaption of the novel with alterations which can be either deliberately or unintentionally made by the film maker), and analogy (adaptation of the novel with major departure from the original) (Wagner 222-226). Similar methods have been proposed by Dudley Andrew, and Michael Klein and Gillian Parker (McFarlane 11). From the perspective of metaphor, literal translation, translation with sense, and replacing metaphor with another metaphor or non-metaphorical image can be considered parallel appropriations to Wagner's methods.

Methodology :

This is a qualitative study. Close reading of the text, and Comparative analysis are the methods used for this research. A close reading of *The Blue Umbrella* and *The Black Cat* (source) was performed to identify the metaphors in the text. Furthermore, a comparative study of the respective adaptations (target) of these works was done to identify how metaphors are translated from text to screen, considering the three methods proposed by Wager (described in section 2).

Data Analysis :

Figurative language is one of the most difficult to translate, especially when the mode of expression changes, for example from text to film. For instance, "it was a strong broom, full of character" (Bond, "The Black" 24) was incorporated in the film without change when the shopkeeper tries to sell the broomstick to Mr. Bond ("The Black" 02:32). However, to emphasize the importance of the broomstick in the story, this phrase is repeated in the film when Mr. Bond says "it has a certain character to it" ("The Black" 03:19). A similar strategy is used in "more correct to say that the cat has me" (Bond, "The Black" 27) in the dialogue between Mr. Bond and Miss Bellows ("The Black" 08:59). Another metaphor is "*With the darkness round me growing*" (Bond, "The Black" 29) which was used as-is ("The Black" 17:11) as this is a snatch of a song and cannot be changed.

Metaphors like "icy grip" (Bond, "The Black" 29) pose a challenge to the film maker as it is difficult, if not impossible to portray the same metaphor in images. The film maker has used other markers like the flickering of lights ("The Black" 14:19-14:25) to highlight that something is amiss as this metaphor cannot be translated as-is from text to film. On similar lines, the rain falling on the umbrella is described as

"a curtain of shivered glass" (Bond, "The Blue" 8). This was converted as Binya literally standing near a waterfall (*The Blue* 00:31:04-00:32:04)

Metaphors like "pulsating sun", "the trees…came to life" and "wind was in a wicked, playful mood" (Bond, "The Blue" 3-5) were removed from the adaptation as it is difficult to generate the same conceptual images as the text. On the contrary, adding new metaphors to the film that are not in the text contribute to the lucidity of the image generated. For example, the usage of the lullaby "sleep little one" ("The Blue" 12:43-13:00) which refers to Coco the shape-shifting creature, contributes to the eeriness around Miss Bellows' personality. In similar lines, the metaphor of comparing the blue umbrella to a bird is prevalent in the film *The Blue Umbrella* (00:34:28, 00:34:32, 01:01:52). This is also emphasized by the usage of the Hindi word "udaake" which carries a connotative meaning of stealing, and has a literal meaning of "by flying" when referring to the umbrella (00:39:07).

As Noel Carroll asserts, visual metaphors use "visual devices that suggest identity in order to encourage metaphorical insight in viewers" (190). A multitude of visual metaphors have been used in the film *The Blue Umbrella* which vivify the conceptual images elevated by these metaphors. Binya's life revolving around the blue umbrella is a recurrent theme in *The Blue Umbrella*. This is emphasized with the frequent usage of the visual metaphor of twirling of the umbrella in the film (*The Blue* 00:34:38, 00:53:57, 00:54:20, 00:54:09). The film also uses visual metaphors to generate images of Japan in the viewer's mind. While the text has Indian tourists visiting the hills (Bond, "The Blue" 2), the film has Japanese tourists (*The Blue* 00:17:39-00:17:41), a typical Japanese umbrella (00:16:21), and Binya portrayed as a Samurai (00:33:00-00:33:18).

An aptly used visual metaphor in a film can not only enhance the aesthetics of the film, but also is a "device for encouraging insights, a tool to think with" (Carroll 212) A powerful visual metaphor of fast paced attractions in a fair (*The Blue* 00:45:12, 00:45:42, 00:45:57, 00:46:23, 00:48:13-00:48:33) is used in the film to depict Binya's racing and restless mind when she loses her umbrella. She is pre-occupied with finding the umbrella thief and her suspicion on Nand Kishore is apparent when he is portrayed with the visual metaphor of Ravan (*The Blue* 00:47:48-00:47:58). This is probably done to highlight that like Ravan, Nand Kishore has stolen what is not his, by treachery. Another crucial visual metaphor is used when the villagers come to know about the theft of the umbrella. As soon as his robbery is obvious, he says "I have seen all colors in life" (*The Blue* 01:09:27) and the frame changes to black and white, except for the umbrella, which is shown in color (*The Blue* 01:09:47), emphasizing the fact that Nand Kishore loses all the colors in his life because of the umbrella.

The Black Cat uses the visual metaphor of a cemetery to introduce Miss Bellows as a witch. The other markers like the broomstick, the figure of crow on the handle of Miss Bellows' stick ("The Black" 10:09), and the black cat itself leave little doubt about Miss Bellows, while the cemetery adds to the coherence of the image of a witch.

Conclusion :

In conclusion, using the text from the novel as-is in the adaptation (as part of a dialogue) and translating metaphorical text from the novel to non-metaphorical images in the adaptation are the dominant techniques that are used by the film makers of *The Blue Umbrella* and *The Black Cat*. This ascertains the difficulty in translating metaphors from text to film. Nevertheless, adding new metaphors to the film that correspond to non-metaphorical text in the novel has also been observed, and this technique results in making the conceptual image formed by these additions lucid in the audiences' mind. Extended studies with a bigger corpus will help in determining the most used strategy of translating metaphor in the context of literary adaptation to film.

Works Cited :

1. Bluestone, George. *Novels into Film: The Metamorphosis of Fiction into Cinema*. John Hopkins, University Press, 1957.
2. Bond, Ruskin. *The Blue Umbrella*. Ninestars Information Technologies Ltd, Digital edition, 2012.
3. "The Black Cat." *Tigers Forever*. Ratna Sagar P. Ltd, 1996.
4. Carroll, Noel. "Visual Metaphor" *Aspects of Metaphor*, edited by Hintikka, Jaakko, Springer, 1994,
5. pp. 189-218.
6. Giddings, Robert, et al. *Screening the Novel: The Theory and Practice of Literary Dramatization*.
7. Palgrave Macmillan UK, 1990.
8. Hodgdon, Barbara. "From the Editor." *Shakespeare Quarterly*, vol. 53, no. 2, 2002, pp. iii–x. *JSTOR*,
9. http://www.jstor.org/stable/3844071.
10. Hutcheon, Linda, and Siobhan O'Flynn. *A Theory of Adaptation*. 2nd ed, Routledge, 2013.
11. Lakoff, George, and Mark Johnson. *Metaphors We Live By*. University of Chicago Press, 1980.
12. McFarlane, Brian. *Novel to Film: An Introduction to the Theory of Adaptation*. Clarendon Press,
13. Oxford University Press, 1996.
14. Metz, Christian, and Celia Britton. *Psychoanalysis and Cinema: The Imaginary Signifier*. 1977th ed.
15. Basingstoke, England: Palgrave Macmillan UK, 1982.

16. Miller, Jonathan. *Subsequent Performances*. London, England: Faber & Faber, 1986.
17. "My Writings Reflect My Lonely Childhood: Ruskin Bond-Living News , Firstpost." *Firstpost*, PTI, 9 Apr. 2014, https://www.firstpost.com/living/my-writings-reflect-my-lonely-childhood-ruskin-bond-1473243.html.
18. Steen, Gerard, editor. *Visual Metaphor: Structure and Process*. John Benjamins Publishing Company, 2018.
19. "The Black Cat | Fantasy Short Film | Ruskin Bond | Bhargav Saikia | Tom Alter, Shernaz Patel." *YouTube*, uploaded by Lorien Motion Pictures, 14 Nov. 2017,
20. www.youtube.com/watch?v=B5RAKpdahQU.
21. *The Blue Umbrella*. Directed by Vishal Bharadwaj, UTV motion pictures, 2005.
22. Wagner, Geoffrey Atheling. *The Novel and the Cinema*. Fairleigh Dickinson University Press, 1975.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (2), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

The Adoption of Yakshagana to Modern Times

- Mr. Pawanraj
Master of Arts in Media and Communication, Manipal Institute of Communication, Manipal Academy of Higher Education, Manipal.

- Dr. Chandana Kumar Vemana
Associate Professor, Manipal Institute of Communication, Manipal Academy of Higher Education, Manipal.

Abstract :

Yakshagana is a traditional theatre folk art from Karnataka. It is a powerful folk communication medium that incorporates a variety of autonomous creative aspects such as gestures, face expression, body movements, costume, make-up, music, dance, and dialogue. Until the previous century, Yakshagana was limited to religious and mythical topics, but in recent decades, it has shown a lot of versatility in adopting modern themes. As a result, it has demonstrated its utility in terms of development communication. Now a days Yakshagana has been widely used to convey messages on health, the environment, literacy, family planning, women's empowerment, social peace, and agricultural growth, among other topics.

The study focuses on the form of folk art namely Yakshagana and its style of dance, Make-up, Costumes, performance of play and its's means of communication. The information was gathered by watching Yakshagana performances, from observing dance, drumming, make-up, and costuming, from transcriptions and translations of stories and poems and from interviews with many performers, artists, scholars, musicians, and Yakshagana enthusiasts.

Introduction :

